ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




శనివారం 20-12 -2025 | సంపుటి: 27 సంచిక: 237 | Saturday 20- 12- 2025 | Vol.No 27 Issue No .237 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.4.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA | www.visionandhra.in




## ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

- 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం
- రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి



హైదరాబాద్,డిసెంబర్19 : ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య

మిగతా2లో..

## ఉద్యోగ నియామకాల్లో
# పారదర్శకతకు పెద్దపీట

- సమస్యలపై వేగంగా స్పందించి..చర్యలు తీసుకోవాలి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము



హైదరాబాద్,డిసెంబర్19 : ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన

మిగతా2లో..




## ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

- ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి
- షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,డిసెంబర్19 : దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కోమటిరెడ్డి వెంకట్

మిగతా2లో..

## ప్రతి నియోజకవర్గానికి సాగునీరు

- వచ్చే జూన్ నాటికి సీతారామతో నీరు అందిస్తాం
- పాలేరుకు గోదావరి జలాలను రప్పించడమే లక్ష్యం
- జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసే సంకల్పంతో పనులు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



ఖమ్మం,డిసెంబర్19 : ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో రాబోయే జూన్ నాటికి 25 వేల ఎకరాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. టన్నెల్స్ అన్నింటినీ శరవేగంగా పూర్తి చేసి అన్నదాతలకు సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పుకొచ్చారు. పాలేరుకు గోదావరి

మిగతా2లో..

## పంచాయితీలకు సెలవ్.. పెట్టండి



- ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి
- గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు
- ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి
- గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్

రాజన్నసిరిసిల్ల,డిసెంబర్19 : పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు

మిగతా2లో..

## సుధామూర్తి పేర డీప్‌ఫేక్ వీడియో
### ఇలాంటి వాటిని చూసి మోసపోవద్దన్న సుధామూర్తి



మిగతా2లో..

## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

- డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్
- లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి
- కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు



హైదరాబాద్,డిసెంబర్19 : నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా

మిగతా2లో..

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

- 9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ
- సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా



అమరావతి,డిసెంబరు19 : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి

మిగతా2లో..

## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

- పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
- ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి 200 కోట్లు విడుదల చేయండి
- కేంద్రాన్ని కోరిక కవిత

మిగతా2లో..



## కొత్త కొత్త ఎత్తులతో
# సైబర్ మోసాలు

- న్యూ ఇయర్ గిఫ్ట్, క్రిస్మస్ గిఫ్ట్ లింక్‌లను క్లిక్ చేయవద్దు
- అప్రమత్తంగా ఉండకుంటే అంతే సంగతులు
- హెచ్చరించిన సైబర్ పోలీసులు

మిగతా2లో..



## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం చంద్రబాబు

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- పోలవరం నిధుల విడుదలకు పాటిల్‌కు వినతి
- ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని విన్నపం
- వివిధ పథకాలతో చేయూత ఇవ్వాలని నిర్మలమ్మకు వినతి
- దుగరాజపట్నంపై అనుమతులపై సోనోవాల్‌తో చర్చలు





న్యూఢిల్లీ, డిసెంబర్19 : ఏపీ సీఎం చంద్రబాబుదిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. తొలుత కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమై పోలవరం సహా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై ఆయన చర్చించారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. రాష్ట్రానికి నీటి

మిగతా2లో..

# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

# ప్రతి నియోజకవర్గానికి సాగునీరు

జలాలు వస్తేనే సీతారామ లక్ష్యం పూర్తవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు తుమ్మల. మరోవైపు స్వామి నారాయణ స్కూల్ నిర్మాణం జరుగుతోందని.. వెలుగుమట్ల అర్బన్ పార్క్ నిర్మాణం పూర్తి చేసి మంచి మ్యూజియం, పార్క్ ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జిల్లాను అన్ని విధాలా నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఖమ్మం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి.. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న పనులను వివరించారు. పర్యాటక ప్రాంతంగా ఖమ్మంను అభివృద్ధి చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు మంత్రి. ప్రపంచస్థాయి డిజైన్‌తో నగరంలో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేస్తున్నామని మంత్రి తుమ్మల వెల్లడించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ పూర్తి కావొచ్చిందని వెల్లడించారు. ఖిల్లాకు రోప్ వే పనులు ప్రారంభమయ్యాయని.. జూన్ నాటికి మున్నేటిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం పూర్తి కావొచ్చిందని.. అలాగే శిల్పారామం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మెడికల్ కళాశాల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఖమ్మంలో హరిత హోటల్ నిర్మాణం చేయబోతున్నామని చెప్పారు. 20ఎకరాలను టీటీడీకి అందజేస్తున్నామని.. వారి ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ మిగిలిన అన్ని చెరువులకూ కృష్ణా జలాలు అందజేస్తున్నామని అన్నారు.

# ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## కొత్త కొత్త ఎత్తులతో సైబర్ మోసాలు

హైదరాబాద్,డిసెంబర్19 : క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని పోలీసులు హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని ప్రజలను హెచ్చరించారు. పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్ ఫారమ్‌లలో విపరీతమైన విక్రయాలు ప్రారంభమవుతాయని కొంత మందికి క్రిస్మస్ గిఫ్ట్ అంటూ, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో సందేశాలతో లింక్ లు వస్తుంటాయని, ఆ లింక్ లను క్లిక్ చేసి మోసపోవద్దని, చిన్నగా 500 డాలర్లు గిఫ్ట్ కార్డ్‌ను గెలుచుకోండి అని మెసేజ్‌లు వస్తుంటాయని, ఆ లింక్ లపై క్లిక్ చేసిన తర్వాత దానితో ఓ లింక్ కూడా ఉంటుందని, దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్ములను ఆ లింక్ క్లిక్ చేసే విధంగా పురిగొల్పుతుందన్నారు. కాబట్టి ఎలాంటి పరిస్థితిలలోను అపరిచితుల నుంచి వచ్చిన లింక్ లపై క్లిక్ చేయవద్దని, మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు నంబర్, పాన్‌కార్డ్ ఫోటోలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దు అని సూచించారు. ఒకవేళ ఆ లింక్‌లో వివరాలు ఇస్తే మీ వ్యక్తిగత వివరాలు మీ ఫోన్ నంబర్ ఆధారంగా మీ బ్యాంక్ ఎకౌంట్ నుంచి డబ్బులు ఖాళీ అవుతాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సంబంధిత మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు, మీ దగ్గర లోని పోలీసు స్టేషన్ నంబర్ కు గాని కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్ 19 : పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## సుధామూర్తి పేర డీప్‌ఫేక్ వీడియో

న్యూఢిల్లీ,డిసెంబర్19 : రాజ్యసభ ఎంపీ సుధామూర్తి చెప్పినట్లుగా డీప్‌ఫేక్ వీడియో వైరల్‌గా మారింది. ఫలానా దాంట్లో పెట్టుబడులు పెట్టాలంటూ చేసిన వీడియో ప్రచారం ఆమె దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు. పలు సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని తాను సూచిస్తున్నట్లుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోన్న వీడియో ఫేక్ అని రాజ్యసభ ఎంపీ సుధామూర్తి పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టాలని తాను ఎప్పుడూ చెప్పనని.. ఇటువంటి డీప్‌ఫేక్ వీడియోల మాయలో పడొద్దని ప్రజలకు సూచించారు. వైరలైన వీడియోలో అధిక రాబడులు పొందడానికి తాను సూచించిన సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని సుధామూర్తి చెబుతున్నట్లు ఉంది. ఆయా సంస్థల్లో పెట్టుబడులు పెట్టడానికి స్క్రీన్‌పై కనిపిస్తున్న లింక్‌పై క్లిక్ చేయమని వీక్షకులను కోరుతున్నట్లు చూపిస్తోంది. ఇప్పటికే చాలామంది పెట్టుబడిదారులు ఇందులో చేరి, నెలకు రూ.10 లక్షల వరకు సంపాదిస్తున్నారు. ఎక్కువ మంది దీనిలో చేరుతున్నందున రిజిస్ట్రేషన్లను నేటితో ముగిస్తున్నాం. అందుకే ఇందులో చేరాలనుకునేవారు వీడియో కింద కనిపిస్తున్న లింక్ ద్వారా వెంటనే చేరండని సుధామూర్తి చెబుతున్నట్లుగా ఉంది. ఈ వీడియోపై సుధామూర్తి స్పందిస్తూ..డీప్‌ఫేక్ వీడియోలపై ఆందోళన వ్యక్తం చేశారు. తాను ఎటువంటి పెట్టుబడులు పెట్టాలని ఎవరికీ సూచించనని.. ఇటువంటి వీడియోలు చూసి ఎవరూ మోసపోవద్దని కోరారు. వాటి వెనక ఉన్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదిలావుంటే ఇలాంటి వీడియోలు సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు.

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట

పరిష్కారం అవసరం అని రాష్ట్రపతి అన్నారు. నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు.నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

## ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

రెడ్డి తెలిపారు. సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ ఎంతో అనుకూలంగా మారిందన్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు, విశ్లేషకులతో కలిసి హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచింద న్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి.. తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు కోమటిరెడ్డి. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్స్‌తోనే మొదలుపెట్టారని గుర్తు చేశారు మంత్రి. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఒక విషయం స్పష్టంగా చెప్తున్నానని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారాయన. 'మంచి టాలెంట్‌కు అవకాశం రావాలి.. యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి.. వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి.. అదే మా ప్రభుత్వ ఆలోచన.' అని ఉద్ఘాటించారు మంత్రి కోమటిరెడ్డి. తమ లక్ష్యం చాలా సింపుల్ అని.. దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలన్నారు. అనుమతులు ఈజీగా ఉండాలి. సదుపాయాలు బాగుండాలి. అందుకోసం ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోంది. ఈ ఫెస్టివల్‌లో నాకు ప్రత్యేకంగా నచ్చిన విషయం ఒకటి ఉంది. నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం అని అన్నారు. ఎనిమిది రాష్ట్రాల కథలు ఇక్కడ మనం చూస్తున్నాం. హైదరాబాద్ అంటే మినీ ఇండియా. ఇలాంటి కార్యక్రమాలు మన దేశాన్ని ఇంకా దగ్గర చేస్తాయి. ఇక్కడ ఉన్న ప్రతి ఫిల్మ్ మేకర్‌కు నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. అవార్డు వచ్చినా రాకపోయినా.. మీ కథకి విలువ ఉంది. 15-20 నిమిషాల షార్ట్ ఫిల్మ్ కూడా మనసులను తాకగలదు. ధైర్యంగా కొత్త కథలు చెప్పండి.

ముందుకు వెళ్లండి.' అంటూ యువ ఫిల్మ్ మేకర్స్‌లో ఉత్తేజాన్ని నింపారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. హైదరాబాద్‌లో ఇంటర్నేషల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి కోమటిరెడ్డి.. యువ ప్రతిభావంతులను వెలికితీసేందుకు, కొత్త ఆలోచలనకు అంకురార్పణ చేసేందుకు లఘు చిత్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. సినిమాల్లో ప్రజల సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించాలని మంత్రి జూపల్లి.. ఔత్సాహిక దర్శక నిర్మాతలకు సూచించారు.కాగా, ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ ఎండీ సీహెచ్ ప్రియాంక, నిర్వాహకులు ఉమా మహేశ్వరరావు, ఇతర ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.ఎఫ్‌డీసీ, దాదా సాహెబ్ పాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్, తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఐమ్యాక్స్‌లో రేపు, ఎల్లుండి ఇంటర్నేషల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో చిత్రాలను ప్రదర్శించనున్నారు. సుమారు 10 దేశాల నుంచి 700కుపైగా లఘు చిత్రాలు ప్రదర్శనకు రాగా.. వాటిలో ఉత్తమ చిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేసి ప్రదర్శించనున్నారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం చంద్రబాబు

భద్రత అత్యంత కీలక అంశమని.. రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలోఉంచుకుని కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులపై కేంద్ర-రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని.. దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం సమావేశమయ్యారు. పూర్వోదయ, సాస్కీ పథకాల ద్వారా ఏపీకి చేయూత ఇవ్వాలని కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వచ్చే బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని కోరారు. సీఎం వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు. అనంతరం కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్, ఫిషింగ్ హార్బర్లకు కేంద్ర సాయంపై సోనోవాల్‌తో చర్చించారు. దేశంలో నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 'చిప్ టు షిప్' విజన్‌కు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ రంగాన్ని బలోపేతం చేయాలని సీఎం విన్నవించారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఫేజ్-1లో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్లకు అదనపు నిధులు కేటాయించాలన్నారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల కోసం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టామని సీఎం వివరించారు. ఫేజ్-1లో జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లను రూ.1361.49 కోట్లతో చేపట్టామని తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే కేంద్రం నుంచి రూ.138.29 కోట్లు మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసిందని సీఎం వివరించారు. మిగిలిన మూడు హార్బర్లకు కేంద్ర సాయం ఇంకా అందలేదని గుర్తుచేశారు. ఫేజ్-1 పూర్తి కోసం ఇంకా రూ.440.91 కోట్లు అవసరం ఉందన్నారు. ప్రకాశం జిల్లా ఓడరేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాగరమాల పథకం కింద రూ.150 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద రూ.590.91 కోట్లు కేంద్రం నుంచి సహాయంగా అందాల్సి ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. దుగరాజుపట్నంలో నేషనల్ మెగా షిప్ బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సమాశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకువెళ్లారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు కోసం తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు.

## పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లలెప్లలెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40



మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలిన్లట్లైంది.

# శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

**- అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు**

నాగర్‌కర్నూలు,డిసెంబరు19 :భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శ్రీశైలం వెళ్లే క్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వాగతం పలికారు. శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ప్రజా సమస్యలపై పట్టింపు లేని సమావేశాలు !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కూడా మమ అనిపించారు. ఏ సమస్యపైనా సమగ్ర చర్చ జరగ కుండానే సాగాయి. ఈ సమావేశాల్లో కూడా అధికార ఎన్‌డిఎ కూటమిదే పైచేయిగా సాగింది. ఒకప్పుడు విపక్షాలది పైచేయిగా ఉండేది. విపక్షంలో అనుభవ రాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. డిసెంబరు *1*న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలినాటి నుండి గందరగోళంగానే సాగాయి. అందుకే ప్రభుత్వంపై పైచేయి సాధించడంలో, ప్రజల పక్షాన కొట్లాడంలో విఫలం అయ్యారు. పార్లమెంటులో గొడవ పడడం, వాకౌట్ చేయడం, బయట ధర్నాలు చేయడం పరిపాటిగా మారింది. సమస్యలపై కేంద్రాన్ని నిలదీసే సత్తా ఉన్న నేతలు కానరావడం లేదు. అందుకే ప్రభుత్వం తాను కోరుకున్నట్లుగా వందేమాతరంపై చర్చించింది. ఎన్నికల సంస్కరణలపై తూతూమంత్రంగా చర్చ సాగింది. ఉపాధిహామీని రద్దు చేసి జీ రాం జీ బిల్లును ఆమోదించింది. ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమగ్రంగా చర్చించి, పరిష్కారం కనుగొనే ప్రయత్నం చేయడంలో అధికార, విపక్షం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతటి తీవ్ర సమస్యపై పార్లమెంటు సభ్యుల్లో అవగాహన కొరవడడం ప్రజల దురదృష్టం. ఇలాంటి వారు ఏ సమస్య పైనా సీరియస్‌గా చర్చిస్తారని అనుకోవడం బుద్ధి తక్కువే అవుతుంది. ఇక అన్నింటికి మించి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భం లోనూ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉంటున్నారు. చర్చలో పాల్గొనడం, సమాధానం చెప్పడం అన్నది అరుదుగా కనిపిస్తోంది. అలాగే ప్రధాని తరవాత విపక్షనేత కూడా రాహుల్ జర్మనీ చెక్కేశారు. అసలు సమావేశాల సందర్భంగా ఇలాంటి పర్యటనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఇక కార్మిక చట్టాలపై సర్వత్రా వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల సంస్కరణ పేరుతో చర్చించినా విపక్షాలు సఫలం కాలేదు. అనేక అంశాలను చర్చించాల్సి ఉన్నా కేవలం సర్‌పై మాత్రమే దృష్టి సారించింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు *11* కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన చేయడమే తప్ప సూటిగా జరిగే తప్పులను లేవనెత్తలేక పోయారు. ఎవరి ఓటు గల్లంతు అవుతుందో చెప్పడం లేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుందనడం ద్వారా ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలతో నిలదీయడంలో విపక్షం పూర్తిగా విఫం అయ్యింది. ఇకపోతే ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా మార్పులు చేశారు. *29* కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు.

కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం పేరు మారింది. పనితీరు మారింది. నిధులు విడుదలా మారింది. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. *71* పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను విపక్షంతో పాటు కేంద్రం కూడా విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల *15* సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటన్నదాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమి చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. డాలర్‌లో రూపాయి మారకం విలువ సుమారు ***91*** రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకుకూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి *5* వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్*1* బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. ఇవన్నీ చర్చించేలా ఎజెండాను సెట్ చేయాల్సిన విపక్షనేతలు మరచి పోయారు. ఇవన్నీ కూడా చర్చించి, తద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంది. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ అనుభవ రాహిత్యం, ఆయన అనుచరుల వ్యూహాత్మక తప్పిదం కారణంగా అనేక సమస్యలు ఎప్పటిలానే వెనకబడి పోయాయి. ఇందుకు ప్రభుత్వాన్ని నిందించడం కన్నా చర్చను లేవనెత్తే విషయంలో విఫలం అయినందుకు విపక్షాన్ని దునుమాడాల్సిందే. అలాగే ***1962*** నాటి అణుశక్తి, ***2010*** నాటి పౌర అణు నష్టబాధ్యత చట్టాలను సవరిస్తూ ఈ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించారు. అణుశక్తి వంటి వ్యూహాత్మక, కీలక రంగంలోకి తమకిష్టమైన కార్పొరేట్ కంపెనీలకు అనుమతులు ఇచ్చి అణురక్షణ, దేశ భద్రతను ప్రమాదంలో వేశారు. కొత్త బిల్లు ప్రకారం అణు రియాక్టర్ల వల్ల ప్రమాదం జరిగినప్పుడు పౌరులకు చెల్లించాల్సిన నష్టపరిహారం యజమానుల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఉన్న చట్టాలే అమలు చేయని ఈ కంపెనీలు రానున్న రోజుల్లో ప్రజలకు ఏరకంగా బాధ్యత వహిస్తాయో పాలకులే చెప్పాలి.

## జిల్లా బంగారుపాలెం మండల కేంద్రంలో ప్రజా దర్బార్ నిర్వహించిన పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్



బంగారు పాల్యం డిసెంబర్ 19 విజన్ ఆంధ్ర ప్రతినిధి : చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండల కేంద్రంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ ఈరోజు ఉదయం 10:30 గంటలకు ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి అత్యధిక అర్జీదారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పేదలకు ఇండ్లు స్థలాలు పైన ఎక్కువ మొత్తంలో ఆర్జీల రావడం జరిగింది అలాగే వికలాంగ పెన్షన్లు పెన్షన్లు భూ సమస్యల పైన అర్జున్ రావడం జరిగింది ఈ ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చాడు వెంటనే ఒక వారంలోపు అర్జీలు పరిష్కరించి నాకు నివేదికలు పంపాలని అధికారులను ఆదేశించడం జరిగింది అలాగే ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఉంటే గుర్తించి పేదలకు ఇంటి నివాస పత్రాలు ఇవ్వాలని బంగారు పాల్యం తాసిల్దార్ షబ్బీర్ భాషకు ఆదేశాలు ఇచ్చాడు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మండల కేంద్రంలో బీసీ భవన్ కు భూమి కేటాయించాలని బొమ్మ పల్లి గ్రామానికి చెందిన కొందరు బీసీలు మండల లోని కొందరు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో యూనియన్ వైద్య ఆరోగ్య శాఖ గృహ నిర్మాణ శాఖ ఆర్ అండ్ బి ఇరిగేషన్ శాఖ ఫారెస్ట్ అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ధరను ప్రకాష్ జనార్ధన్ ఏం చంద్ర నాయుడు అలాగే తాసిల్దార్ షబ్బీర్ భాష పాల్గొన్నారు.

# డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





ములుగు డిసెంబర్ 19, విజన్ ఆంధ్ర ప్రతినిధి : డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అధారిటీ ఆధ్వర్యంలో ఎన్డిఎంఎ అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృషా? రావు వీడియో సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ లు, అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో కలెక్టరేట్ వీడియో కానారేన్స్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందరరేగా సిఎస్., ఎన్డిఎంఎ అధికారులు జిల్లాలలో వరదలు, పరిశ్రమల ప్రమాదాలు జరిగి నప్పుడు స్పందించాల్సిన తీరుపై ముందస్తుగా జిల్లాలలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు. వీడియో కానారేన్స్ లో పాల్గొన్న సీఎస్ కె. రామ కృషా? రావు మాట్లాడుతూ తరచూ వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ఆకస్మికంగా తక్కువ సమయం లో కురిసే భారీ వర్షాలతో వచ్చే వరదల వల్ల అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నా యని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు మెరుగైన పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికా బద్ధంగా సిద్ధం కావాలని అన్నారు. పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో పాటించాల్సిన పద్దతుల ఎస్.ఓ.పి. తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి పరిశ్రమ నందు డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అధారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, వ్యవసాయ, పశు వైద్య, ఫైర్, పరిశ్రమలు, విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

**- విద్యుత్ స్తంభాల స్దాన భ్రంశం పనులలో వేగం పెంచాలని విద్యుత్ అధికారులకు ఆదేశం**

**- ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**





శేరిలింగంపల్లి.డిసెంబర్ 19: ( విజన్ ఆంధ్ర) : ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి పిఎసి చైర్మన్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, విద్యుత్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈగోవర్ధన్, డి ఈ రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి , విద్యుత్ విభాగం అధికారులు ఏడిఈ శ్యామ్ మరియు నాయకులు ,కార్యకర్తలు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం తరపున ఎన్ బీ ఎఫ్ సీ స్కీమ్ లో 20,000/- రూపాయల ఆర్థిక సాయం అందచేయాలి: పిట్టల నాగరాజు



మల్కాజిగిరి, డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర): వినాయక్ నగర్ డివిజన్ వాజ్ పేయి నగర్ లో నేషనల్ బెనిఫిట్స్ ఫ్యామిలీ స్కీమ్(ఎన్ బీ ఎఫ్ సీ) ప్రకారం భర్త చనిపోయిన వారికి 20,000/– రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వం తరపున అందచేయాలని మైనంపల్లి హనుమంతన్న వీరాభిమాని పిట్టల నాగరాజు కోరారు. శుక్రవారం ఆయన మల్కాజ్గిరి ఎమ్మార్వో ను కలిసి అప్లికేషన్లు అందచేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... వీరందరికీ సాధ్యమైనంత తొందరగా సాయం అందే విధంగా చూడాలని కోరారు. అందుకు ఎమ్మార్వో సుముకత చూపారని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎన్ ఆర్ సభ్యులు పాల్గొన్నారు

# కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క...






ములుగు డిసెంబర్ 19, విజన్ ఆంధ్ర ప్రతినిధి. : రాష్ట్ర నీటిపారుదల ఆయకట్టు శాఖ ద్వారా సుమారు కోటి 95 లక్షల రూపాయలతో బుటారం జంపన్నవాగు కరకట్ట నిర్మాణానికి రాష్ట్ర మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడు జంపన్నవాగు ఉదృతంగా ప్రవహించి బుటారం గ్రామం ముంపుకు గురి అయ్యేది అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కరకట్ట నిర్మిస్తారని హామీ ఇచ్చి ఈ రోజున కరకట్ట నిర్మాణానికి కోటి 95 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగిందని తొందరలోనే కరకట్ట నిర్మాణం పూర్తి చేసి గ్రామానికి వరద నుండి ఎలాంటి ప్రమాదం రాకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు తెలిపారు .ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ,మండల నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తాడ్వాయిలోని మేడారం జంక్షన్ లోని విగ్రహాలను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి సీతక్క గారు..





ములుగు డిసెంబర్ 19, విజన్ ఆంధ్ర ప్రతినిధి : తాడ్వాయి మండల కేంద్రంలోని మేడారం జంక్షన్ లో అభివృద్ధి సుందరీకరణలో భాగంగా ఆదివాసీ మహిళల నృత్యాల విగ్రహాలు,ఆదివాసీలు ఉపయోగించిన బాణం విగ్రహాలను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ వారి ఆధ్వర్యంలో సుమారు 38 లక్షలతో నిర్మించిన విగ్రహాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి నుండి మేడారం వెళ్ళే జంక్షన్ లో ఆదివాసీల నృత్యాలకు సంబంధించిన విగ్రహాలు, బాణాల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో కూడా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , జిల్లా అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**- ఎం సి పి ఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ**

**- మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంను ఎత్తి వేసేందుకు గాను కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం నిన్న పార్లమెంటు లో ' వీబీ జీ రాం జీ' 2025 పేరుతో బిల్లు తీసుకురావడాన్ని పూర్తిగా వ్యతిరేకించండి**

**- ఎక్కడిక్కడ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు జరుపండి**

**- పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు**




శేరిలింగంపల్లి డిసెంబర్ 19: ( విజన్ ఆంధ్ర) : భారత పార్లమెంటు లో డిసెంబర్ 18 వ తేదీన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతల నుంచి వైదొలగి నిరంకుశంగా వ్యవహరిస్తూ బిల్లు ను ఆమోదించిన తీరు ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఎక్కడిక్కడ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు నిలుస్తుంది. మహాత్మా గాంధీ పేరు తో ఉన్న గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరు ను మార్చి " వీ బీ జీ రాం జీ" పేరు తో ఉపాధి బిల్లు ను పార్లమెంటు లో ప్రవేశ పెట్టింది.గతంలో 90'/, నిధులు కేంద్ర ప్రభుత్వం మే బడ్జెట్ కెటాయించేది. కానీ కొత్త బిల్లు ప్రకారం 60'/, నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే 40'/, నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, వ్యవసాయ రంగానికి సంబంధించిన ఏ పనులు చేయవద్దని పేరుకు 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచుతున్నట్లు బిల్లు లో పెట్టడం పోరాడి సాధించిన ఉపాధి హామీ పథకం ను దురుద్దేశం రద్దు చేసె కుట్రతో కేంద్ర ప్రభుత్వం అనేక కొరవీలు పెట్టి పార్లమెంటు లో బిల్లు తీసుకుని వచ్చినపుడు అన్ని పార్టీలు ఈ బిల్లు ను జాయింట్ పార్లమెంటరీ కమిటీ కి గానీ, స్టాండింగ్ కమిటీ కి గానీ పరిశీలనకు పంపాలని కోరినప్పటికీ ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్న పట్టించుకోకుండా బిల్లు ను ఆమోదించిన తీరు కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ఎలా నిర్వీర్యం చేయాలనే దృక్పథం తప్ప న్యాయం ధర్మం చట్టం ఏది పట్టించుకోవడం లేదు.ఈ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరు మార్చి జీ రాం జీ అని పెట్టడం స్వాతంత్ర్య సమరయోధుల ను , ప్రజాస్వామిక సెక్యులరిజం ను రాజ్యాంగ వ్యవస్థలకు తూట్లు పొడవటమే తప్ప మరోటి కాదు. కేంద్ర ప్రభుత్వం దేశం లో పేదరికం తగ్గింది అని చాటుకోవడానికి ప్రజా సంక్షేమ పథకాలను అన్నింటినీ ఎత్తి వేసే కుట్రలు, పోరాడి సాధించిన హక్కుల ను చట్టాలను రద్దు చేస్తున్న తీరు దేవుడి పేరుతో పేద ప్రజలపై కావిస్తున్న భారాన్ని ప్రజలంతా సమిష్టిగా ప్రతిఘటన చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు నిలుస్తున్నది. ఒక వైపు జి యస్ టి పేరుతో రాష్ట్రాల నిధులను కేంద్ర ప్రభుత్వం మే కాజేస్తూ, రాష్ట్రాల హక్కులను బుట్టదాఖలు చేస్తూ కనీసం ఉద్యోగుల కార్మికుల నెలసరి వేతనాలు ఇవ్వలేని స్థితిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం లు 40'/, ఉపాధి నిధులు సమకూర్చాలని బిల్లు చేయడం రాష్ట్ర ప్రభుత్వం ల హక్కుల హణనం లో బాగంగా ప్రజలు గుర్తించి ప్రజా ఉద్యమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను నిర?యం లకు వ్యతిరేకంగా పోరాడాలి అని పిలుపు నిచ్చారు.

## డెంటల్ , సెలూన్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి.డిసెంబర్ 19: ( విజన్ ఆంధ్ర) : మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ ఎక్స్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన డెర్మ డెంటల్ అండ్ క్లినిక్స్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, కాశినాథ్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబికా 61వ జన్మదిన వేడుకలు



అనంతపురం డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర): అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ 61వ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా ముందుగా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు బంధువులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంబిక అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల తాకడితో ఎంపీ నివాసం ప్రాంతమంతా రద్దీతో నెలకొంది. ఈ సందరరేగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వచ్చిన అతిథులకు అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమును అంబికా లక్ష్మీనారాయణ కుమారుడు విక్కీ ప్రత్యేక చొరవ తీసుకొని క్షుణ?ంగా పర్యవేక్షించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయడం జరిగింది.

## న్యూఢిల్లీకి చేరుకున్న ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు

**- ఘన స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



చిత్తూరు (న్యూ ఢిల్లీ), డిశంబర్ 19 ( విజన్ ఆంధ్ర ) : రెండు రోజుల పర్యటన నిమిత్తం దేశ రాజధాని న్యూఢిల్లీకి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఏపీ కూటమి ఎంపీలతో కలిసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు, టిడిపి పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గౌరవనీయులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు సాదర స్వాగతం పలికారు.

## ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

చిత్తూరు, డిశంబర్ 19 ( విజన్ ఆంధ్ర ) : ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజాదర్బార్ లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీ ఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పలు సమస్యలపై అర్జీదారులు మళ్లీమళ్లీ వస్తున్నారని.. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆర్థికేతర అంశాలను, ఇంటి స్థలాలు, భూ సమస్యల వంటి వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు. ఈ సందరరేగా ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందించిన వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, నగర పాలక ఏసీపీ నాగేంద్ర, డీఈ రమణ, హౌసింగ్ డీఈ శ్రీధర్, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమిషనరేట్ డ్యూటీ మీట్‌లో జీడిమెట్ల ఎస్సై ప్రేమ్ సాగర్ ప్రతిభ - సాధించిన 5 మెడల్స్

**- డీజీపీ చేతుల మీదుగా మెడల్స్ అందుకున్న ఎస్సై ప్రేమ్ సాగర్‌కు సీపీ, డీసీపీ, ఏసీపీ అభినందనలు**



జీడిమెట్ల, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)బీ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన డ్యూటీ మీట్‌లో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై ప్రేమ్ సాగర్ అసాధారణ ప్రతిభను చాటుకున్నారు. ఈ డ్యూటీ మీట్‌లో మొత్తం ఐదు మెడల్స్ సాధించి జీడిమెట్ల పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చారు. ప్రేమ్ సాగర్ సాధించిన మెడల్స్ వివరాలు ఇలా ఉన్నాయి:/గోల్డ్ మెడల్స్ (2): లా, ఫోరెన్సిక్ సైన్స్, సిల్వర్ మెడల్స్ (2): ఫోటోగ్రఫీ, మెడికో లీగల్, బ్రాంజ్ మెడల్ (1): హ్యాండ్లింగ్, లిఫ్టింగ్, ప్యాకింగ్. ఈ సందరరేగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ స్వయంగా ఎస్సై ప్రేమ్ సాగర్‌కు మెడల్స్ అందజేశారు. ఆయన ప్రతిభను గుర్తించిన సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ), బాలానగర్ డీసీపీ, బాలానగర్ ఏసీపీలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గతంలో కూడా ప్రేమ్ సాగర్ జాతీయ స్థాయిలో నిర్వహించిన డ్యూటీ మీట్‌లో ఎంపికై తన సత్తా చాటిన విషయం గమనార్హం. భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించి, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పేరును జాతీయ స్థాయిలో మరింత ఉన్నతంగా నిలబెట్టాలని గడ్డం మల్లేష్ ఇన్స్పెక్టర్ ఎస్సై ప్రేమ్ సాగర్‌ను అభినందిస్తూ ఆకాంక్షించారు. ప్రేమ్ సాగర్ సాధించిన ఈ ఘనత పోలీస్ శాఖలోని యువ అధికారులకు ఆదర్శంగా నిలుస్తోందని అధికారులు పేర్కొన్నారు.

## వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ షేక్ షరీఫ్‌ఉద్దీన్( సన్నీ) కి ఘన సన్మానం



వెంకటాపురం (నూగూరు) డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : ములుగు జిల్లా,వెంకటాపురం మండలంలో గత బుధవారం జరిగినటువంటి సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన 3వ వార్డు నుండి షరీఫ్‌ఉద్దీన్ (సన్నీ )ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మెజారిటీ సభ్యులు గెలుపొందారు. మెజారిటీ వార్డు సభ్యుల ఆమోదం తో ఉప సర్పంచ్ గా ఎన్నికైనారు. శుక్రవారం మండల కేంద్రంలో ముస్లిం పెద్దలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ మాట్లాడుతూ వెంకటాపురం సమాజానికి మంచి పేరు తేవాలని, గ్రామపంచాయతీనీ అన్ని రంగాల్లో అభివృద్ధికి బాటలు వేయాలని, గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ముందుండి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహమ్మద్ ఉలిహెదర్. షేక్ అమీర్ ,సయ్యద్ బాబు, షేక్ అఫీజుద్దీన్ ,సయ్యద్ భాష. ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# క్రీడలతో నూతనోత్సాహం : డిజిపి బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్

**-ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ డిజిపి**
**-ఘనంగా ముగిసిన 8th యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2025**









శేరిలింగంపల్లి.డిసెంబర్ 19: (విజన్ ఆంధ్ర) యస్.విజయకుమార్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సైబరాబాద్ 8వ వార్షిక స్పోర్ట్స్, డ్యూటీ మీట్–2025 ముగింపు కార్యక్రమంలో స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్, హాజరయ్యారు. వివిధ జోన్లు, విభాగాల నుంచి పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా డీజీపీ శివధర్ రెడ్డి రెనవేటెడ్/ పునర్నిర్మించిన పోలీస్ ఫుడ్ క్యాంటీన్ "ద కాప్ కేఫ్"ను ప్రారంభించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌కు చేరుకున్న డీజీపీకి పోలీసు జాగిలం మౌని పూలబుట్ట అందించడం అందరినీ ఆకట్టుకుంది. పురుషులు, మహిళల 100 మీటర్ల పరుగు పందెం డీజీపీ చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. పురుషుల విభాగంలో మొదటి స్థానం రమేష్ (పీసీ, సీఎస్‌డబ్ల్యూ), రెండో స్థానం వెంకటేష్ (పీసీ, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్), మూడో స్థానం విష? (డబ్ల్యూపీసీ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్) సాధించారు. మహిళల విభాగంలో మొదటి స్థానం గాయత్రి (డబ్ల్యూపీసీ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్), రెండో స్థానం యమున (డబ్ల్యూ పీసీ, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్), మూడో స్థానం రేణుక (డబ్ల్యూ పీసీ, సీఎస్‌డబ్ల్యూ) దక్కించుకున్నారు. పరేడ్ కమాండర్ నాగరాజు రెడ్డి నేతృత్వంలో సలామీ శస్త్ర స్వీకరించిన డీజీపీ. నిత్యం శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసుల బాధ్యతలు ఒత్తిడితో కూడినవైనప్పటికీ క్రీడల్లో పాల్గొనడం నూతన ఉత్సాహాన్ని అందిస్తుందన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయన్నారు. క్రీడలు మానసిక స్థైర్యం, టీం స్పిరిట్, ఓర్పు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఐక్యత వంటి గుణాలను తట్టి లేపుతాయన్నారు. పోలీసు సిబ్బంది శారీరక, మానసిక ఆరోగ్యం కోసం కృషి చేస్తున్న సైబరాబాద్ సీపీ, జాయింట్ సీపీ, అధికారులు, సిబ్బందిని డీజీపీ అభినందించారు. క్రీడల్లో గెలుపు–ఓటములనేవి సహజమని, స్పోర్టివ్ గా తీసుకోవాలన్నారు. మెడల్స్ గెలిచినా గెలవకున్నా ప్రజల మనసులు గెలుచుకున్న పోలీసులే నిజమైన విజేతలని డీజీపీ అన్నారు. 2014 నుంచి తెలంగాణ పోలీసులు సాధిస్తున్న విజయాలను ఉదాహరిస్తూ, ఆ స్ఫూర్తిని విధి నిర్వహణలోనూ కొనసాగించాలని సూచించారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు 1,022 మంది పోలీస్ సిబ్బంది ఈ క్రీడల్లో పాల్గొన్నారన్నారు. రన్నింగ్, కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, లాంగ్ జంప్, షాట్‌పుట్, క్యారమ్స్, చదరంగం వంటి పోటీల్లో లా అండ్ ఆర్డర్ జోన్లు, ట్రాఫిక్, క్రైమ్ విభాగాలు, సీఎస్‌డబ్ల్యూ సిబ్బంది పాల్గున్నారన్నారు. పోలీసుల ఆరోగ్యం కోసం బ్యాడ్మింటన్, టెన్నిస్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్ కోర్టులు ఏర్పాటు చేశామని చెప్పారు. స్పోర్ట్స్ మీట్ ను విజయవంతానికి కృషి చేసిన జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇతర సిబ్బందికి సీపీ కృతజ్ఞతలు తెలిపారు. బాడ్మింటన్ డబుల్స్ మ్యాచ్‌లో రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, మాదాపూర్ డీసీపీ రితిరాజ్ జట్టు పై సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఎస్‌ఓటీ డీసీపీ శోభన్ కుమార్ జట్టు విజయం సాధించింది. విజేతలకు డీజీపీ బహుమతులు అందజేశారు. మాదాపూర్, శంషాబాద్, బాలానగర్, రాజేంద్రనగర్, మేడ్చల్ జోన్లు, ట్రాఫిక్, క్రైమ్స్ విభాగాలు, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్, సీఎస్‌డబ్ల్యూ, మంత్రివర్గ సిబ్బంది ప్రాతినిధ్యం వహించిన ఈ మీట్‌లో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్, క్యారమ్స్, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, 5 కె, 800 మీటర్లు, 400 మీటర్లు, 100 మీటర్లు పరుగు, చదరంగం, తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లను డీజీపీ అందజేశారు. మౌంటెన్ పోలీసింగ్ యూనిట్ టెంట్ పెగ్గింగ్ ప్రదర్శన, మహిళల స్పెషల్ పార్టీ వింగ్ సైలెంట్ డ్రిల్ (రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ వీరారెడ్డి నేతృత్వంలో) ఆకట్టుకున్నాయి. కార్యక్రమం చివరిలో బాణాసంచా ప్రదర్శనతో స్పోర్ట్స్ మీట్ ముగిసింది. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, మాదాపూర్ డీసీపీ రితిరాజ్, మేడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, బాలానగర్ డీసీపీ కె. సురేష్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, శంషాబాద్ డీసీపీ బి. రాజేష్, క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డిసిపి సృజన కర?ం, మాదాపూర్ ఎస్‌ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు కాలనీలలో.. కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన




అల్వాల్, డిసెంబర్ 19,(విజన్ ఆంధ్ర): అల్వాల్ డి విజన్ పరిధిలోని వివిధ కాలనీలలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. తొలుత ఆమె, ఆనంద్‌రావునగర్ కాలనీలో ఏఈలు వరుణ్, రామారావు, లింగారెడ్డి, సాజిద్ తదితరులతో కలిసి పర్యటించారు. ఇక్కడ ఓపెన్ డ్రైన్ బ్లాక్ అయి నీరు నిలిచిపోవడం, వీధి దీపాలు, కొత్త స్తంభాల ఆవశ్యకత, దోమల బెడద తదితర సమస్యలను ఆమె గుర్తించారు. ఈ సందరరేగా కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారులు తగు చర్యలు తీసుకుని ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

### చిత్తారి కాలనీలో....

అనంతరం కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సంపత్ చిత్తారి కాలనీలో జలమండలి శేఖర్, షేర్నగిరి, లింగారెడ్డి, సాజిద్, అరుణ్, సాయిలత, అర్చనతో కలిసి పర్యటించారు. స్థానికంగా నెలకున్న సమస్యలను ఆమె తెలుసుకున్నారు. ఈ సందరరేగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మురుగునీటి పారుదలకు లైన్ మంజూరు చేయబడిందని, పారిశుద్ధ్య, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవా లని ఆమె అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని, త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా, కొత్త వాటర్ పైప్‌లైన్ వేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. స్థానిక ప్రజల ప్రయోజనం కోసం సకాలంలో సమస్యలు పరిష్కారమయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.

# నేత్రపర్వంగా సాగిన 'లాస్య వాహిని'




హైదరాబాద్ డిసెంబర్ 2025 విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాధ్) : తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సహకారంతో సాంస్కృతిక సంస్థ "శ్రీ నటేశ్వరి ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కల్చర్" ఆధ్వర్యంలో ప్రముఖ నాట్య గురువు నివేదిత వంగాల శిష్యులు ఎం.మనస్విని, ఎస్.విష?ప్రియ, కె.అలేఖ్య, సిహెచ్. రిషిత లతో అదుతేంగా నిర్వహించిన "లాస్య వాహిని" (ది ఫ్లో ఆఫ్ రిథమ్ అండ్ గ్రేస్) ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది. గురువారంనాడు రవీంద్రభారతి మెయిన్ హాల్ లో నేత్రపర్వంగా సాగిన ఈ నృత్యోత్సవం కార్యక్రమంలో గురువు నివేదిత వంగాల శిష్యులు ఎం. మనస్విని, ఎస్. విష్ణుప్రియ, కె. అలేఖ్య, సి.హెచ్. రిషిత లు నటువాంగానికి, గాత్రానికి,పక్క వాయిద్యాలకి అనుగుణంగా ఎంతో శృతి పక్కుంగా, లయబద్ధంగా చక్కటి అభినయంతో నృత్యాంశాలను కన్నుల పండుగగా ప్రదర్శించి అందరి ప్రశంసలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కూచిపూడి నాట్య గురువు,కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్. భాగవతుల సేతురామ్, గౌరవ అతిథిగా సీనియర్ లైఫ్‌స్టైల్ జర్నలిస్ట్ మంజు లత కళానిధి ఇతర ప్రముఖులు హాజరై నాయనానందకరంగా నృత్యాంశాలను ప్రదర్శించి అలరించిన శిషులను ప్రశంశించి, అభినందనలను, శుభాకాంక్షలను అందజేశారు. గురు వందనం కార్యక్రమంలో భాగంగా శిష్యురాళ్ళు గురువు నివేదిత వంగాల ను ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## అత్తాపూర్ లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నూతన షోరూమ్ ప్రారంభం



హైదరాబాద్, డిసెంబర్ 2025 విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాధ్ ) : ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల వర్తక సంస్థలలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కు అతి ముఖ్యమైన మార్కెట్లలో ఒకటైన హైదరాబాద్ లో బ్రాండ్ విస్తరణను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ లో తమ కార్యకలాపాల విస్తరణలో భాఫంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అత్తాపూర్లోని పిల్లర్ నంబర్ 139 సమీపంలో తమ నూతన 17వ షోరూమ్ ను ఘనంగా ప్రారంభించింది. ఈ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ ను బుధవారనాడు దక్షిణ భారత చలనచిత్ర నటి శ్రీనిధి శెట్టి అలాగే స్థానిక శాసనసభ సభ్యులు (ఎమ్మెల్యే) టి. ప్రకాష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అత్తాపూర్ కార్పొరేటర్ ఎం. సంగీత, ఇతర నాయకులు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిర్వహణ బృందం సీనియర్ సభ్యులు రెస్ట్ ఆఫ్ ఇండియా రిటైల్ హెడ్ సిరాజ్ పి. కె., హైదరాబాద్ జోన్ జోనల్ హెడ్ షరీజ్ కె., తెలంగాణ జోన్ జోనల్ హెడ్ షానిబ్, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిర్వహణ బృందంలోని ఇతర సభ్యులు, విశిష్ట అతిథులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ సంధరరేగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం. పి. అహ్మద్ మాట్లాడుతూ, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బలమైన ప్రాంతీయ మార్కెట్లలో ఒకటిగా హైదరాబాద్ కొనసాగుతోందని అన్నారు. అత్తాపూర్ షోరూమ్ లో దాదాపు 5000 చదరపు అడుగుల విస్తీర?ంలో విస్తరించి ఉన్న ఈ షోరూమ్ ను మెరుగైన, సౌకర్యవంతమైన ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని అందించడానికి నమ్మకం, నాణ్యత బ్రాండ్స్ తో విస్తృత స్థాయి వాణిజ్య అవకాశాలకు మద్దతుగా ఆలోచనాత్మకంగా రూపొందించారన్నారు. ఈ షోరూమ్ లో విస్తృత శ్రేణిలో బంగారం, వజ్రం, ప్లాటినం, రత్నాభరణాలతో పాటు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిగ్నేచర్ కలెక్షన్లను ప్రదర్శిస్తుందని తెలుపుతూ, పెళ్లికుమార్తెల అవసరాలు, పండుగలు, రోజువారీ ధరించే ఆభరణాలు, సమకాలీన శైలి ప్రాధాన్యతలకు అనుగుణంగా డిజైన్లు రూపొందించ బడ్డాయని తెలిపారు.

## మండలంలోనే వెల్టూరు గ్రామం అత్యధిక మెజార్టీ.. సుజాతప్రతాప్ రెడ్డి ఘన విజయం



చిన్నంబావి డిసెంబర్ 19: (విజన్ఆంధ్ర) : వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని వెల్లటూర్ గ్రామ పంచాయతీ మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి బెక్కెం సుజాత ప్రతాప్‌రెడ్డి 919 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.తనపై నమ్మకం ఉంచి సర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు బెక్కెం సుజాతమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ తాను కీ"శే మాజీ ఎమ్మెల్యే బెక్కెం నరసింహా రెడ్డి తమ్ముడు కృషా?రెడ్డి కోడలు అని వారి విధంగా అభివృద్ధి కోసం వెల్లటూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.శుక్రవారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తనపై విశ్వాసం ఉంచిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.స్థానిక మంత్రి జూపల్లి కృషా?రావు సహకారంతో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తానని పేర్కొన్నారు.తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్,సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని,ఏ సమస్య వచ్చినా పార్టీలకతీతంగా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.తన విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు,యువత,మహిళలు సహా అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.వెల్లటూర్ ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండాగ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా శక్తివంచన లేకుండా కృషి చేసి, ప్రజల రుణం తీర్చుకుంటానని సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ తెలిపారు.

## 100 వీకెండ్ వండర్స్ అఫ్ తెలంగాణ కాంటెస్ట్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ను విడుదల చేసిన...జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర) పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటెస్ట్ పోస్టర్ ను శుక్రవారం కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ఈ కాంటెస్ట్ లో ప్రతిభావంతులు అధిక సంఖ్యలో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరారు. బాహ్య ప్రపంచానికి తెలియని గమ్యస్థానాలను కనుగొనడము, ప్రకృతి వన్యప్రాణి, ఆర్ట్, కల్చర్, హెరిటేజ్, వాటర్ బదాస్, రూరల్ ఏరియాలోబస, ఆధ్యాత్మికత. సాహసం (అడ్వంచర్) వంటి అంశాలపై 3 ఫోటోలతో సమర్పించాలని అన్నారు. కనెక్టివిటీ, దూరము, రవాణా, గూగుల్ లొకేషన్, 100 పదాలతో ప్రదేశం, సందర్శించిన సమయం, బస, బడ్జెట్, సేఫ్టీ గురించి వివరణ ను 60 సెకన్ల వీడియోలో పొంద పరచాలని అన్నారు. ఆసక్తిగల వారు వచ్చే జనవరి 5, 2026 (చివరి తేదీ)లోగా సమర్పించాలని, గెలుపొందిన వారి వివరాలు సంక్రాంతి పండుగ రోజున తెలియజేయడం జరుగుతుందన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.50,000/–, రెండవ బహుమతి రూ.30,000/–, మూడవ బహుమతి రూ.20,000/ – 10 కన్సొలేషన్ బహుమతులు అందజేయడం తో పాటు 2 రోజులు ఉచితంగా హరిత హెూటల్స్ లో బస సదుపాయము కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా పర్యాటక శాఖ అధికారి రవికుమార్, డిఆర్డీఓ, డిఎంఎచ్చ్వో, రవాణా, విద్యుత్, డివైఎస్ఓ, అగ్నిమాపక, ట్రాన్స్ పోర్ట్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. క్రింద తెలియజేయబడిన (చిరునామా) లింక్ లకు పంపించవలేను. HTTPS://FORMS. IFORMS. GLE/VVJB7NZWBUZ7NWJY6
INSTAGRAM OR X (Post your photos + videos.
TAG X/ TravelTelangana tstdc.official

# పంచాయితీ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు

**- పసుపు బియ్యంపై ప్రమాణాలు**
**- ఒకటి రెండు ఓట్లతో ఓటమి..గెలుపు**
**- టాస్ విజేతల్లో ఆనందోత్సాహాలు**

హైదరాబాద్, : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనేక చిత్ర విచిత్రాలు జరిగాయి. ఒకే కుటుంబంలో కొందరు పరస్పరం పోటీ పడ్డారు. డబ్బులు ఇచ్చిన ఓటేయలేదని కొందరు ఆక్రోశించారు. పసుపు బియ్యం పట్టుకుని ప్రమాణం చేయించారు. దేవుడి ఫోటోమీద ప్రమాణాలు జరిగాయి. ఏతావాత ఓటింగ్ మాత్రం అద్భుతంగా సాగింది. ఒకటి, రెండు, మూడు ఇలా స్వల్ప ఓట్ల తేడాతో పలువురు అభ్యర్థులు గెలుపొందగా, మరికొందరు ఓటమి పాలయ్యారు. కొందరికి సమాన ఓట్లు రాగా టాస్ వేసి విజేతలను ప్రకటించారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామంలో ఒక్క ఓటుతో నక్క మల్లేశ్‌ను సర్పంచ్ పదవి వరించింది. మొదట ఒక్క ఓటు అధిక్యం రాగా, రీ కౌం టింగ్‌లోనూ మల్లేశ్‌ను గెలుపు వరించింది. భైంసా మండలం లింగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సుష్మారాణి ఒక్క ఓటుతో గెలుపొందారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గుర్రాలగండిరాజపల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి బూస నర్సయ్య ఒక్క ఓటుతో గెలిచారు. నెక్కొండ మండలం అమీన్‌పేటలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి డెక్క చంద్రయ్య తొలుత ఒక్క ఓటుతో గెలువగా, ప్రత్యర్థులు రీ కౌంటింగ్‌కు డిమాండ్ చేశారు. చివరకు కలెక్టర్ జోక్యంతో ఇక్కడ ఫలితాన్ని ప్రకటించినట్టు సమాచారం. కాంగ్రెస్ బలపరిచిన డెక్క ఎల్లయ్యకు 256 ఓట్లు రాగా, బీఆర్ఎస్ బలపరిచిన డెక్క చంద్రయ్యకు 255 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో ఎల్లయ్య గెలిచినట్టు అధికారులు ప్రకటించారు. నెక్కొండ మండలం సీతారాంపురంలో బీఆర్ఎస్ మద్దతునిచ్చిన అభ్యర్థి కట్కూరి విజయలక్ష్మి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. నెక్కొండ మండలం రెడ్యానాయక్‌తండాలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి అంగోత్ ఉమ రెండు ఓట్ల తేడాతో గెలిచింది. నెక్కొండ మండలం మడిపెల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అంగోత్ అనూష మూడు ఓట్ల తేడాతో గెలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండ లం భూక్యాతండా సర్పంచ్ స్థానానికి తొలు త ఎనిమిది మంది నామినేషన్ వేశారు. కాంగ్రెస్ బలపరిచిన మదన్‌కు మద్దతు ఇవ్వాలని తండావాసుల నిర్ణయంతో ఆరుగురు విత్ డ్రా చేసుకున్నారు.

# సిరిసిల్ల గడ్డ కేటీఆర్ అడ్డ. కార్యకర్తలకు కేటీఆర్ భరోసా

**పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టిన ప్రజలు.**
**సిరిసిల్లలో 80 పంచాయతీల్లో గులాబీ జెండా ప్రభంజనం.**
**రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్.. దమ్ముంటే ఆ 10 మందితో రాజీనామా చేయించు**
**ఫిరాయింపు ఎమ్మెల్యేలు గబ్బిలాల్లా వేలాడుతున్నారు.**
**అమ్ముడుపోయిన ఎమ్మెల్యేల బతుకులు ఆగమైపోయాయి.. కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వెంట ఉన్నరని చెప్పుకుంటున్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే, నైతికత ఉంటే బీఆర్ఎస్ నుంచి అక్రమంగా చేర్చుకున్న 10 మంది ఎమ్మెల్యేలతో తక్షణమే రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. అప్పుడు ప్రజలు ఏవైపుఉన్నారో నిర?యిస్తారని, దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని కేటీఆర్ అన్నారు. శుక్రవారం సిరిసిల్లలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌ల ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను, ఫిరాయింపు ఎమ్మెల్యేల ద్వంద్వ వైఖరిని కేటీఆర్ తనదైన శైలిలో కడిగిపారేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మార్చడంలో సిద్ధహస్తుడని కేటీఆర్ విమర్శించారు. "నిన్న హైదరాబాద్




ప్రెస్ మీట్‌లో రేవంత్ రెడ్డి మొదట కాంగ్రెస్ 66 శాతం గెలిచిందని, ఇది ప్రభుత్వంపై ప్రజల ఆశీర్వాదమని గొప్పలు చెప్పారు. కానీ, సరిగ్గా ఐదు నిమిషాలకే మాట మార్చి.. ఇవి స్థానిక అంశాలపై జరిగిన ఎన్నికలని, ప్రభుత్వానికి సంబంధం లేదని తప్పించుకున్నారు. ముఖ్యమంత్రి .. మీకు నిజంగానే 66 శాతం ప్రజాధరణ ఉంటే, నా సవాల్ స్వీకరించండి. మా పార్టీ నుంచి మీరు సంతలో పశువుల్లా ఎత్తుకెళ్లిన ఆ పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి. అప్పుడు ప్రజలే చెప్తారు ఎవరి శాతం ఎంతో.. ఎవరి బతుకెంతో.. ఎవరి సత్తా ఎంతో ప్రజా క్షేత్రంలోనే తేలిపోతుంది" అని కేటీఆర్ వెల్లడించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపై కేటీఆర్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మంత్రులుగా, స్పీకర్‌లుగా పనిచేసిన కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి వంటి వారు కేవలం 'గడ్డిపోచ' లాంటి పదవుల కోసం ఇంతలా దిగజారి వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. "బయట కాంగ్రెస్‌లో చేరామని మైకుల్లో ప్రగలాటు పలికి, రాహుల్ గాంధీ కండువా కప్పారని చెప్పుకున్న ఈ పెద్ద మనుషులు.. ఇప్పుడు స్పీకర్ విచారణలో మాత్రం తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. పదవుల కోసం సూరు పట్టుకొని గబ్బిలాల్లా వేలాడుతున్న వీరి బతుకులు పూర్తిగా ఆగమైపోయాయి" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఒత్తిడితో స్పీకర్ కూడా ఆధారాలను పక్కన పెట్టి అబద్ధాలు చెప్పాల్సిన దుస్థితికి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట కాంగ్రెస్‌లో చేరామని చెప్పి, స్పీకర్ ముంగట పోయి తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నామని పచ్చి అబద్ధాలు చెప్తున్నారన్నారు. అటలో అంపైర్ గా ఉండాల్సిన స్పీకర్ కూడా తాము ఇచ్చిన ఆధారాలు పక్కన పెట్టి ముఖ్యమంత్రి చెప్పినట్టు అబద్ధాలు ఆడక తప్పని పరిస్థితుల్లోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి సంతలో పశువుల్లా ఎత్తుకెళ్లారని, ఇక ఆ 10 మంది ఎమ్మెల్యేల బతుకు పూర్తిగా ఆగమైపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతులను, మహిళలను, బీసీలను మోసం చేసినందుకే ఈ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికార యంత్రాంగాన్ని, పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మాత్రం గులాబీ జెండా వైపే నిలిచారని స్పష్టం చేశారు. "సిరిసిల్లలో 117 పంచాయతీలకు గాను 80 చోట్ల బీఆర్ఎస్ గెలవడమే దీనికి నిదర్శనం. ముఖ్యమంత్రి, మంత్రులు జిల్లాలు తిరిగినా, బెదిరించినా ప్రజలు మాత్రం కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు. పల్లెలు బాగుపడాలన్నా, అభివృద్ధి జరగాలన్నా కేసీఆర్ నాయకత్వమే శరణ్యమని ప్రజలు మరోసారి తేల్చి చెప్పారు" అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బెదిరింపులకు, ఫోన్ కాల్స్‌కు కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "గెలిచిన వారు, ఓడిపోయిన వారు కలిసి పనిచేయాలి. వచ్చే సంవత్సరంలో కొత్తగా సభ్యత్వ నమోదు, గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేసుకుంటాం. పాత తరం అనుభవం, కొత్త రక్తం కలిసేలా చాకుల్లాంటి పిల్లలతో కమిటీలు వేసి పార్టీని మరింత బలోపేతం చేస్తాం" అని ప్రకటించారు. రాబోయే జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో కూడా ఇదే ప్రభంజనం కొనసాగిస్తామని ఆయన పిలుపునిచ్చారు.

# ఈనెల 27,28 న హైదరాబాద్ లో జీటీఏ మెగా కన్వెన్షన్

## గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ ను విజయవంతం చేయాలి

**ఓబీసీ చైర్మన్,మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్**

హన్మకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( విజన్ ఆంధ్ర )హనుమకొండ రాంనగర్ లోని బీసీ భవన్ లో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ పోస్టర్ ను ఓబిసి చైర్మన్, మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్ ఆవిష్కరించారు..ఈనెల 27, 28వ తేదీలలో హైదరాబాద్ లో అక్షయ కన్వెన్షన్ వేదికగా గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ జరగబోతుందన్నారు.. ప్రపంచంలో తెలంగాణ వాళ్లు ఎక్కడున్నా అందరిని అనుబంధం చేసి రాబోయే రోజులలో తెలంగాణ అభివృద్ధికి జీటిఏ దోహదపడుతుందని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు.... తెలంగాణలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు....హైదరాబాద్ లో జరిగే మెగా కన్వెన్షన్ కు హనుమకొండ జిల్లా నుండి భారీ సంఖ్యలో హాజరవుతామన్నారు...



వీలైన ప్రతి ఒక్కరూ తెలంగాణ గ్లోబల్ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ కు హాజరవ్వాలని సుందర్ రాజ్ యాదవ్ కోరారు...... తెలంగాణ గ్లోబల్ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ పోస్టర్ ఆవిష్కరణలో జి టి ఏ ఇంచార్జ్ రాము,ఓబీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం భాస్కర్,గడ్డం కేశవమూర్తి, కెంచ కుమారస్వామి, ఉడుత తిరుపతి, తాళ్లపల్లి వేణు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసమే షీ టీమ్ వెంకటేశ్వర షాపింగ్ మాల్ లో వర్కర్లకు షిటీమ్ పై అవగాహన





మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 19,(విజన్ ఆంధ్ర)మహిళలపట్ల ఎవరైన అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని, మహిళల భద్రత కోసమే షీ టీమ్ పనిచేస్తుందని షీ టీమ్ సభ్యులు జ్యోతి, శ్రవణ్ పేర్కొన్నారు. ఈ సందరరేగా శుక్రవారం పట్టణంలోని వెంకటేశ్వర షాపింగ్ మాల్ గోడౌన్ లో పనిచేసే మహిళా వర్కర్లకు షీ టీమ్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందరరేగా షీ టీమ్ సభ్యులు జ్యోతి, శ్రవణ్ మాట్లాడుతూ మహిళల పట్ల ఎంతటి వారైన అసభ్యకరంగా వేధింపుకకు పాల్పడిన,అంతే కాకుంగా బస్సులో వెళ్ళేటప్పుడు గాని, దిగే టప్పుడు గాని మహిళల పట్ల గౌరవంగా మేధలాలని, ప్రేమ పేరూ తో వేధించిన, సైగలు చేసిన, వ్యక్తి మొబైల్ ఫోన్ కు అసభ్యకర మెస్సేజ్ లు పంపిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళలకు షీ టీమ్ అండగా ఉండగా భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఎక్కడైన పోకిరిలు వేధించిన వెంటనే 6303923700 నంబర్ కు ఒక్క ఫోన్ కాల్ చేయాలనీ పేర్కొన్నారు.

# బస్తి దవాఖానాల్లో డాక్టర్ కుర్చీకి దుమ్ము పట్టింది

**6నెలలుగా బస్తి దవాఖానాల్లో డాక్టర్ లు లేరు**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల–బస్తి దవాఖానలకే సుస్తి తెచ్చిన ప్రభుత్వం..– బస్తి దావఖానాల్లో మందులు లేవు.. డాక్టర్ లు లేరు.– మెడికల్ ఆఫీసర్ రూమ్ లో పెచ్చులు ఊడిన పట్టించుకొనే నాథుడు లేడు..– డాక్టర్ రాక కుర్చీ దుమ్ము పట్టి తీర బస్తీ దవాఖానలది.సిద్దిపేట లో ఉన్న 4బస్తీదవాఖాన లో 3 బస్తి దవాఖానాల్లో డాక్టర్ లు లేరు.– అటెండర్స్ జీతాలు లేక మూడునెలలఅవుతుంది.. స్టాఫ్ నర్స్ కు నవంబర్ నెల జీతం రాలేదు... ప్రజా వైద్యాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంసిద్దిపేట బస్తి దవఖాన ను ఆకస్మికంగా సందర్శించిన మాజీ మంత్రిఎమ్మెల్యేహరీష్‌రావు సిద్దిపేట పట్టణం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గల బస్తీ దవాఖానను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు ఆకస్మికంగా సందర్శించారు.. ఈ సందర్బంగా బస్తీ దవాఖాన లో ఉన్న స్టాఫ్ నర్స్ తో మాట్లాడారు.. గత ప్రభుత్వం లో సిద్దిపేట లో 4 చోట్ల బస్తి దవాఖానలు ఏర్పాటు చేసుకున్నామని ఒక్క కెసిఆర్ నగర్ లోని బస్తి దవాఖాన లో మినహాయించి మిగతా మూడు బస్తి దవాఖానలు కాళ్లకుంట కాలనీ, లింగారెడ్డి పల్లి, ఆర్ అండ్ బి కార్యాలయం సమీపంలో లోన్న వాటిల్లో గత 6 నెలల నుండి డాక్టర్ లు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు.. డాక్టర్ లేక మెడికల్ ఆఫీసర్ రూమ్ పెచ్చులు ఊడిపోయి, డాక్టర్ కూర్చునే కుర్చీలో దుమ్ము పట్టి ఉండటం పట్ల ఇదేనా బస్తి దవాఖాన తీరని, డాక్టర్ లు లేకుండా ప్రజలకు వైద్యం ఎలా అందిస్తారన్నారు.. పేద ప్రజల కోసం బస్తి దవాఖాన లను ఏర్పాటు చేస్తే వాటిని సుస్తి దవాఖాన లుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు.. ఒకవైపు 6నెలలు గా డాక్టర్ రావడం లేదని.మరో వైపు ఉన్న అటెండర్ కు మూడు నెలలు గా జీతాలు రావడం లేదు.. ఉన్న స్టాఫ్ నర్స్ కు నవంబర్ నెల జీతం ఇప్పటికి రాలేదని సీరియస్ అయ్యారు.. దవాఖాన మందుల గురించి అడిగి తెల్సుకున్నారు.. మల్టి విటమిన్, లోప్రై మెడ్ ( మోషన్స్ ట్యాబ్లెట్ ), లివో సిట్రిజన్ జలుబు ట్యాబ్లెట్, షుగర్ ట్యాబ్లెట్ మెటఫిన్ తో పాటు ఉండాల్సిన గ్లిమి ఫ్రైడ్ 2 ఎంజిలేవని , అదేవిదంగా చిన్న పిల్లలకు సంబందించిన జింక్ సల్ఫేట్ లేవన్నారు.డాక్టర్ వస్తా లేదు.. మందులు లేవు.. అలాంటప్పుడు ప్రజలకు వైద్య సేవలు ఎలా అందుతాయని.. పేద ప్రజలకు అందించే ప్రజా వైద్యం పట్ల నిర్లక్ష్యం విడాలని వేంటనే బస్తి దవాఖాన లో వైద్యులను ఏర్పాటు చేయాలనీ సకాలంలో మందుల అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు..

# బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయుటకు సిద్ధం



జగిత్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : అర్బన్ మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయుటకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సిద్ధంగా ఉన్నది అర్హులైన ఎస్ హెచ్ జి లకు సంబందించిన లోన్ ప్రాసెస్ ఈ నెల 24 తేదీలోపు పంపాలని కోరారు. పీఎం వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ పథకము క్రింద వీధి వ్యాపారులకు రుణాలు మంజూరికి సమర్పించిన దరఖాస్తులు పరిశీలించి వెంటనే మంజూరు చేయుటకు కృషి చేస్తామని డిప్యూటీ రిజనల్ హెడ్ శ్రీలత తెలిపారు. ఎస్ హెచ్ జి లకు గ్రూప్ రుణాలు లక్ష్యానికి అనుగుణముగా మంజూరి చేసిన రిసోర్స్ పర్సన్ లను అభినందించారు. మెప్మా ఏ ఓ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్ హెచ్ జి రుణాలు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని, వీధి వ్యాపారులు రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి రుణాలు మంజూరి చేయాలనీ యూ బి ఐ బ్యాంకర్లను కోరారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంకుమార్ మాట్లాడుతూపట్టణములోని యూ బి ఐ బ్యాంకుల లో ఎస్ హెచ్ జి రుణాల లక్ష్యానికి అనుగుణంగా కృషి చేసిన మెప్మా టీఎంసీ రజిత, మరియు ఆర్ పి లను అభినందించారు. ఈ బ్యాంకర్ల సమావేశానికి పట్టణములోని యూ బి ఐ బ్యాంకు మేనేజర్లు భైరవ్ నాథ్, విశాల్, ప్రీతం, ప్రశాంత్, మెప్మా టీఎంసీ రజిత, మెప్మా ఆర్ పి లు, డి ఈ ఓ, మమత, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఓట్ల ఏరివేత లక్ష్యం


## బద్దం మహిపాల్ రెడ్డి ధ్వజం

ఖమ్మం, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)ఓటర్ల జాబితాలో పేరుకుపోయిన అక్రమ ఓట్లను తొలగించి, పారదర్శకమైన ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని బిజెపి జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పదాధికారుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందరరేగా ప్రతిపక్షాలు ఎన్నికల సంస్కరణలపై చేస్తున్న అసత్య ప్రచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఓటర్ల జాబితా సవరణ అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని, దీనిపై ప్రజల్లో అపోహలు సృష్టించడం విపక్షాల దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అనేకసార్లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించారని మహిపాల్ రెడ్డి గుర్తు చేశారు. నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు అందరూ ప్రధానులుగా ఉన్న సమయంలో ఈ ప్రక్రియ జరిగిందని, అప్పుడు లేని అభ్యంతరాలు ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడితే ఎందుకు వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా 2010లో కాంగ్రెస్ హయాంలోనే రిటర్నింగ్ అధికారుల నుంచి ఓట్ల తొలగింపు అధికారాన్ని తొలగించడం వల్ల జాబితా కలుషితమైందని ఆరోపించారు. చనిపోయిన వారు, ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన వారి పేర్లు అలాగే ఉండటం వల్ల దొంగ ఓట్లకు ఆస్కారం ఏర్పడిందని, దీనిని సరిదిద్దేందుకే 2025లో మళ్ళీ ఈ భారీ ప్రక్షాళన చేపడుతున్నట్లు



వివరించారు. ఓటర్ల జాబితాలో విదేశీ చొరబాటుదారులు చోటు సంపాదించడం దేశ భద్రతకే ముప్పు అని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు. మన దేశ ప్రధానిని, ముఖ్యమంత్రులను నిర?యించే శక్తి చొరబాటుదారుల చేతుల్లోకి వెళ్లడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఫెన్సింగ్ వేయనివ్వకుండా విపక్షాలు దేశ ప్రయోజనాలను పణంగా పెడుతున్నాయని దుయ్యబట్టారు. హర్యానా ఓట్లపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని, ఓటమి భయంతోనే వారు ఇలాంటి "అణు బాంబు" కథనాలు సృష్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈవీఎంలపై ద్వంద్వ ప్రమాణాలుఎన్నికల్లో ఓడిపోతే ఈవీఎంలను, ఓటర్ల జాబితాలను నిందించడం ప్రతిపక్షాలకు పరిపాటిగా మారిందని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. 1989లో కాంగ్రెస్ హయాంలోనే ప్రవేశపెట్టిన ఈవీఎంల ద్వారా వారు గెలిచినప్పుడు మౌనంగా ఉండి, బిజెపి గెలిచినప్పుడు మాత్రం ఏడుపులు మొదలుపెట్టడం వారి ద్వంద్వ వైఖరికి సాక్ష్యమన్నారు. ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థ అని, దాని స్వయంప్రతిపత్తిని దెబ్బతీసేలా ప్రవర్తించడం తగదని హితవు పలికారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో క్రిస్మస్ సెలబ్రేషన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి(మర్కల్) సెమి క్రిస్టమస్ సెలబ్రేషన్స్ ను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు క్రీస్తు ను గురించిన ఆట పాటలు, వాక్యం నృత్యాలతో ఆకట్టుకున్నారు. క్రీస్తు జననం ను గురించిన నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. మీనా, అకాడమిక్ కో ఆర్డినేటర్ కే. వనజ, కల్చరల్ కమిటీ మెంబెర్స్ నేహా, నవనీత, షారోన్ లతో పాటు అధ్యాపక బృందం, విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

# నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాల్సి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( విజన్ ఆంధ్ర ) : జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులు నాణ్యవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్, జెడ్పి సీఈవో సుధీర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా జెడ్పి సమావేశ మందిరం, చైర్మన్, సీఈఓ ఛాంబర్ లతోపాటు వివిధ సదుపాయాల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. జెడ్పి ఆవరణలో ఆహ్లాదంగా ఉండేవిధంగా పచ్చదనం కలిగి ఉ ండేలా చెట్లను నాటాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ తో



పాటు పంచాయత్ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్ ఉన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on SCRailwayindia
S.C. రైల్వే టెండర్ నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

**టెండర్ నోటీసు నం. : C/SG/36/580 & 581, తేదీ: 17-12-2025** PUB/1617

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, సికింద్రాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ టెండర్ల ఎప్రొక్యూర్మెంట్ ద్వారా కింది పనుల కోసం ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తోంది.

క్ర. సం. 1. టెండర్ నం. & తేదీ : C_SG_36_580, తేదీ : 15-12-2025, ముగింపు తేదీ : 07-01-2026. పని పేరు : 1) సికింద్రాబాద్ డివిజన్‌లో కొత్తగా ప్రారంభించబడిన 08MMTS స్టేషన్లలో (AMGU, BDNH, FZGH, NDMH, SACH, TLPR, BHEL, RCPT) CCTV కెమెరా ఏర్పాటు. 2) SCKZJ-BPQ, MAGH-GDCR, PDPL-NZB, KZJ-BZA, DKJ-MUGR విభాగం: ఇప్పటికే ఉన్న 20 గూడ్స్ షెడ్లలో సౌకర్యాలకు మెరుగుదలలు: సరఫరాతో స్థాయి మరియు సాంకేతిక పరిజ్ఞానం&STQC సర్టిఫైడ్ - కృత్రిమ మేధస్సు ఆధారిత వీడియో విశ్లేషణ సాఫ్ట్‌వేర్ / సామర్థ్యం (ముగింపు నుండి చివరి వరకు) IP-ఆధారిత CCTV కెమెరాలు (AI-ప్రారంభించబడినIP-ఆధారిత CCTV వివస్థలు)సికింద్రాబాద్ డివిజన్‌లోని 20 గూడ్స్ షెడ్లలో అంబ్రెల్లా కింద. పనులు (PRPI, LPJL, JPTN, GDRA, PDPL, MNSM, MCI, MUGR, MLY, PNDP, CLE, STBD, KZJ, TPY, SNF, SNAG, KHNP, ZB, UDGR, PRLI). సుమారు విలువ (రూ.) : రూ.5,26,59,749.76. బిడ్ సెక్యూరిటీ / ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.) : రూ.4,13,300/-.

క్ర. సం. 2. టెండర్ నెం. & తేదీ : C_SG_36_581, తేదీ: 17-12-2025, ముగింపు తేదీ: 08-01-2026. పని పేరు:
1. సికింద్రాబాద్ డివిజన్ - INK KDM సెక్షన్ - TAA - KDM స్టేషన్ల మధ్య కి.మీ 430/10-12 వద్ద UP&DN లైన్ భాగంలో ప్రీకాస్ట్ RCC బాక్స్‌గా ప్రతిపాదిత కొత్త వంతెన నెం. 569A (అదనపు వెంట్‌వే) నిర్మాణం కోసం ఎయిర్ పుషింగ్ పద్ధతి ద్వారా సిగ్నల్ కేబుల్ మార్పు.
2. సికింద్రాబాద్ డివిజన్ - INK KDM సెక్షన్ - TAA - KDM స్టేషన్ల మధ్య కి.మీ 430/18-20 వద్ద UP & DN లైన్ భాగంలో ప్రీకాస్ట్ RCC బాక్స్‌గా ప్రతిపాదిత కొత్త వంతెన నెం. 569B (అదనపు వెంట్‌వే) నిర్మాణం కోసం ఎయిర్ పుషింగ్ పద్ధతి ద్వారా సిగ్నల్ కేబుల్ మార్పు.
3. సికింద్రాబాద్ డివిజన్ - INK KDM సెక్షన్ - TAA - MABD స్టేషన్ల మధ్య కి.మీ 433/2-4 వద్ద UP & DN లైన్ భాగంలో ప్రీకాస్ట్ RCC బాక్స్‌గా ప్రతిపాదిత కొత్త వంతెన నెం. 574A (అదనపు వెంట్‌వే) నిర్మాణం కోసం ఎయిర్ పుషింగ్ పద్ధతి ద్వారా సిగ్నల్ కేబుల్ మార్పు.
4. సికింద్రాబాద్ డివిజన్ - INK KDM సెక్షన్ - TAA - MABD స్టేషన్ల మధ్య కి.మీ 433/6-8 వద్ద UP & DN లైన్ భాగంలో ప్రీకాస్ట్ RCC బాక్స్‌గా ప్రతిపాదిత కొత్త వంతెన నెం. 574B (అదనపు వెంట్‌వే) నిర్మాణం కోసం ఎయిర్ పుషింగ్ పద్ధతి ద్వారా సిగ్నల్ కేబుల్ మార్పు.
5. సికింద్రాబాద్ డివిజన్ - INK KDM సెక్షన్ - INK - KDM స్టేషన్ల మధ్య కి.మీ 418/6-4 వద్ద UP & DN లైన్ భాగంలో ప్రీకాస్ట్ RCC బాక్స్‌గా ప్రతిపాదిత కొత్త వంతెన నెం. 550A (అదనపు వెంట్‌వే) నిర్మాణం కోసం ఎయిర్ పుషింగ్ పద్ధతి ద్వారా సిగ్నల్ కేబుల్ మార్పు.
6. సికింద్రాబాద్ డివిజన్ - INK KDM సెక్షన్ - కి.మీ. 418/2-4 వద్ద UP & DN లైన్ భాగంలో, INK - KDM స్టేషన్ల మధ్య ఎయిర్ పుషింగ్ పద్ధతిలో ప్రీకాస్ట్ RCC బాక్స్‌గా ప్రతిపాదిత కొత్త వంతెన నం. 548 (అదనపు వెంట్‌వే) నిర్మాణానికి సిగ్నల్ కేబుల్స్ మార్పు.
7. KDM స్టేషన్ యార్డ్‌లో మూసివేసిన లెవెల్ క్రాసింగ్‌కు బదులుగా, కి.మీ. నెం. 421/33-35 వద్ద ఎడమ వైపున ప్రతిపాదిత కొత్త వంతెన నెం. 559Aను ఎయిర్ పుషింగ్ పద్ధతిలో ప్రీకాస్ట్ RCC బాక్స్‌గా నిర్మించే దృష్ట్యా సిగ్నలింగ్ కేబుల్స్ మార్పు.

సుమారు విలువ (రూ.): రూ. 81,62,388.50. బిడ్ సెక్యూరిటీ / ముందస్తు ధరావత్తు (రూ.): రూ.1,63,300/-

మరిన్ని వివరాల కోసం www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి. బిడ్ సెక్యూరిటీ /ముందస్తు ధరావత్తును GCC 2022 ప్రకారం చెల్లించాలి.
సీనియర్ DSTE / కో-ఆర్డ్, సికింద్రాబాద్.

**టెండర్ నోటీసు నం.: CEE/P/SC-2x25KV-EPC-PSI-BPQ-RDM-06, తేదీ: 18-12-2025** PUB/1618

భారత యూనియన్ రాష్ట్రపతి తరపున, సికింద్రాబాద్‌లోని చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ప్రాజెక్టులు) ఈ క్రింది పనుల కోసం (ఆన్‌లైన్‌లో) ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు:

క్ర. సం. : 1. టెండర్ నెం. : 2x25kVEPC-PSI-BPQ-RDM-06, తేదీ : 17-12-2025. పని వివరణ :"సికింద్రాబాద్ డివిజన్‌లోని బల్లార్షా (BPQ) రామగుండం (RDM) సెక్షన్‌లో SCOTT- కనెక్టెడ్ ట్రాన్స్‌ఫార్మర్లతో కూడిన 2x25kV AT సిస్టమ్‌లో ట్రాక్షన్ సబ్-స్టేషన్లు (TSSలు), సెక్షనింగ్ పోస్టులు (SPలు) మరియు సబ్-సెక్షనింగ్ మరియు ప్యారలలింగ్ పోస్టుల (SSPలు)రూపకల్పన, సరఫరా, నిర్మాణం, పరీక్ష మరియు కమిషనింగ్". సుమారు విలువ : రూ.165,49,00,000.00 ముందస్తు ధరావత్తును ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి : రూ.84,24,500.00. టెండర్ ఫారం ధర (రూపాయలలో) : ఏమీ లేదు. పని పూర్తి చేయు కాలపరిమితి : 24 నెలలు. టెండర్ తెరిచే ప్రదేశం : సికింద్రాబాద్.

క్ర. సం. : 1. వివరణ : ఇ-టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్ ముగింపు. సమయం : 15:00 గంటలు. తేదీ : 20-02-2026.
క్ర. సం. : 2. వివరణ : ఇ-టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్ ముగింపు. సమయం : 15:30 గంటలు. తేదీ : 25-02-2026.

టెండర్లను సమర్పించడానికి, ఏవైనా మార్పులు, సవరణలు, చేర్పుల కోసం దయచేసి మా వెబ్‌సైట్ www.ireps.gov.in ను సందర్శించండి.
చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / ప్రాజెక్టులు / సికింద్రాబాద్.

**ఓపెన్ టెండర్ నోటీసు నెం.B-E29-TRD-TNDR-30-2025-26 తేదీ: 16-12-2025.** PUB/1619

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి ఆదేశానుసారం,దిగువ పేర్కొన్న పని కోసం అధోక్షరి ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నెం. : B-E29-TRD-TNDR-30-2025-26. పని పేరు : విజయవాడ డివిజన్ - విజయవాడ డివిజన్‌లోని GDR - BZA సెక్షన్‌లోని చీరాల మరియు స్టువర్ట్‌పురం స్టేషన్ల మధ్య Loc 342/25-29 వద్ద ప్రతిపాదిత 4 లేన్ల ROB నిర్మాణానికి సంబంధించి OHE లో అదనపు పనులు మరియు మార్పులు. సుమారు విలువ (రూ.) : 40,65,318.14. పూర్తి చేయు కాలం : 12 నెలలు. బిడ్ సెక్యూరిటీ (EMD) (రూ.) : 81,300/-. ముగింపు తేదీ : 08-01-2026. టెండర్ ఫారం ధర : ఏమీ లేదు.

పూర్తి వివరాలు మరియు షరతుల కోసం మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" ను సందర్శించండి.
గమనిక: టెండర్లు వచ్చే తేదీన సెలవుదినం అయినట్లయితే, టెండర్లు తదుపరి పనిదినాన తెరవబడతాయి.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టిఆర్‌డి, విజయవాడ.
A2051

మరిన్ని టెండర్ షరతులు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి కింది వెబ్‌సైట్‌ను సందర్శించండి: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

# పేదలపై క్రూర దాడి



పని పొందడాన్ని హక్కుగా మార్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పక్కన పెట్టాలని నిర?యించడం పేదలపై కేంద్ర ప్రభుత్వం చేసిన క్రూర దాడి. దాని స్థానంలో పరిమిత నిధులతో అరకొరగా ఉపాధి కల్పించడానికి అవకాశం కల్పించే వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) (విబిజి–ఆర్‌ఎంజి) అనే కొత్త పథకాన్ని అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య దీనికి సంబంధించిన బిల్లును కూడా లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కేంద్రం ప్రతిపాదించిన ఈ కొత్తబిల్లు ఉపాధి పొందడం హక్కు అనే భావనను పూర్తిగా తుడిచి పెట్టేస్తుంది. చట్టాన్ని పథకంగా పరిమితం చేయడం ద్వారా ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై పేదలను ఆధారపడేలా చేస్తుంది. ఇప్పటి వరకు కూలీల డిమాండ్‌బట్టి ఉపాధిని కల్పించే విధానాన్ని మార్చివేసి స్థానికంగా అవసరం ఉంటేనే పనులు కేటాయించే పద్ధతిని అమలు చేయనున్నారు. చట్టానికి ఇప్పటిదాకా ఉన్న మహాత్మాగాంధీ పేరును కూడా నూతన బిల్లు తొలగిస్తుంది. నిధుల కోసం రాష్ట్రాలను మరింతగా కేంద్రంపై ఆధారపడేలా చేస్తుంది. తద్వారా, పేదలకు పెనుభారంగా మారుతున్న ఉదారవాద ఆర్థిక సంస్కరణల ఎజెండాను మరింతగా ముందుకు తీసుకుపోవడానికి కేంద్ర ప్రభుత్వానికి అవకాశం దొరుకుతుంది. వామపక్షాల మద్దతుతో దేశాన్ని పాలించిన తొలి యుపిఎ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించింది. సార్వత్రిక ఉపాధి హక్కును సాధించాలనే లక్ష్యంతో ఈ చట్టాన్ని అప్పటి ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. ఈ చట్టం అమలు గ్రామాల ఆర్థిక, సామాజిక స్థాయిల్లో ఆశ్చర్యకరమైన మార్పును తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే గ్రామీణాభివృద్ధికి ఇది గొప్పగా దోహదపడింది. గ్రామీణ నిరుద్యోగానికి కొంతవరకు పరిష్కారంగా నిలిచింది. దీని ద్వారా లభించిన పనుల్లో దేశ వ్యాప్తంగా 50 నుండి 60 శాతం వరకు మహిళలే పాల్గొన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఇది వారి సాధికారతకు మార్గం వేసింది. ఉపాధి కోసం నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నుంచి గ్రామీణులను కొంత మేరకు కాపాడింది. కరువు కాటకాలు విరుచుకుపడినప్పుడు అండగా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో, వ్యవసాయ పనుల్లో కూలీ రేట్లకు స్థిరత్వాన్ని తీసుకువచ్చింది. అనేక రాష్ట్రాల్లో 'ఉపాధి' పనుల ద్వారా నీటి పారుదల సౌకర్యాలు కల్పించారని, చెరువులు, బావులు, రోడ్లు నిర్మించారని నివేదికలు చెబుతున్నాయి. ఇంత విస్తృతంగా, బహుముఖంగా క్షేత్ర స్థాయిలో పేద ప్రజలకు ఉపయోగపడిన చట్టం మరొకటి లేదని చెప్పవచ్చు. బిజెపి అనుసరించే భూస్వామ్య, పెట్టుబడిదారీ, మతవాద రాజకీయ ఎజెండాకు ఇది భిన్నం! మహాత్మా గాంధీ పేరు కూడా వారికి తీవ్ర అసహనాన్ని కలిగించింది. అందుకే, అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ చట్టాన్ని నీరుగార్చే కుట్రలు ఎన్నో చేశారు. నిధులు కోత పెట్టడంతోపాటు, చేసిన పనికి కూలీ ఇవ్వకపోవడం, అనేక ఆంక్షలు విధించడం వంటి చర్యలకు దిగారు. చివరకు ఉపాధి హామీ చట్టం లక్ష్యాన్నే ధ్వంసం చేస్తూ, దానితో ఏ మాత్రం పోలిక లేని 'విబిజి–ఆర్‌ఎంజి'ని రూపొందించారు. దీని ద్వారా చట్టం అమలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తున్నారు. బిల్లులో పేర్కొన్న అంశాల ప్రకారం ప్రస్తుతం రాష్ట్రాల వాటా ఉన్న 10 శాతం మొత్తాన్ని 40 శాతానికి పెంచనున్నారు. ఈ ఒక్క చర్య వల్లే మన రాష్ట్రంపై నాలుగువేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని అంచనా! ఇది 11 కోట్ల మంది కూలీల ఉపాధికి గండి కొడుతుంది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు ఎంత నిధి ఇవ్వాలన్నది కేంద్ర ప్రభుత్వమే నిర?యిస్తుంది. కేటాయింపును మించి ఖర్చు చేస్తే (పేదలకు పనులు కల్పిస్తే) ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. అదే విధంగా ఉపాధి కల్పించలేకపోతే పరిహారాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలి! దీని అర్థం నిధులు సమకూర్చే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం చట్టపరంగా తప్పుకోవడమే! వ్యవసాయ పనుల కాలంలో 60 రోజుల వరకు ఉపాధి పనులను నిలిపివేయవచ్చని బిల్లులో పేర్కొనడం, కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసే రంగాల్లోనే పథకం అమలవ్వాలనే నిబంధన విధించడం ఎవరికి మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 100 రోజుల ఉపాధిని 125 రోజులకు పెంచుతున్నట్లు పేర్కొనడం కూడా కేవలం ప్రచారానికే తప్ప ఆచరణలోకి రాదు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు అన్ని విధాల హాని చేసే కేంద్ర ప్రభుత్వ చర్యను ప్రతిఘటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ



అదిలాబాద్, : కేంద్రం ఆపరేషన్ కగార్ నిర్వహిస్తున్న క్రమంలో గత కొద్ది రోజులుగా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో పెద్ద మొత్తంలో మావోయిస్టులు లొంగుబాటులకు సిద్ధమవుతున్నారు. పలుచోట్ల ఎన్కౌంటర్లు జరగ్గా, ఇటీవల ఓ పక్కా మావోల లేఖ కలకలం రేపింది. ఈ తరుణంలోనే తాజాగా తెలంగా ణలోని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 16మంది మావోయిస్టుల ను అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. అయితే సోమవారం రాత్రి పూట సమాచారం తెలుసుకొని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో వారిని హైదరాబాద్ డిజిపి కార్యాలయానికి వేకువ జామున తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. వీరంతా ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బస్తర్ ఏరియా నుంచి వచ్చి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ)లో ఓ ఇంట్లో 16 మంది మావోయిస్టులు ఉన్నట్లు తెలుసుకొ ని సోమవారంరాత్రి కూంబింగ్ నిర్వహించిన పోలీసులు 16 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. ఛతీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో మావోలు వారి స్థావరాలను మారుస్తున్నారు. పోలీస్ నిఘా విభాగం సమాచారంతో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, స్పెషల్ పార్టీ పోలీసులు సిర్పూర్ (యు)లో సోమవారం రాత్రి 16మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్లు తెలిసింది. ఇందులో ముఖ్యంగా మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నట్లు సమాచారం. డిస్ట్రిక్ట్ కమాండెంట్ మెంబర్స్ స్థాయి కేడర్స్ వారు నలుగురు ఉన్నట్లు తెలుస్తోంది. పట్టుపడ్డ వారిని సోమవారం రాత్రికి రాత్రే హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయానికి తరలించినట్లు తెలిసింది.

## ఓయాసిస్ జనని యాత్ర వరంగల్

వరంగల్, : భారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగా హన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర వరంగల్ చేరింది. టైర్ ఎ, ఈ, ఎఎ ప్రాంతాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న వేళ ఓయాసిస్ జనని యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సలహాలు, ఉచిత ఎ ఎం హెచ్ పరీక్ష, వీర్య పరీక్ష, హీమోగ్లోబిన్ పరీక్షలు వంటి సేవలను అందిస్తోంది. శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందిస్తున్నారు. ఫోర్ట్ వరంగల్ తర్వాత ఈ జనని యాత్ర, తెలంగాణ రాష్ట్రంలో భూపాలపల్లి, జమ్మికుంట, మహబూబాబాద్ ప్రాంతాలకు వెళ్లి మరింత మంది ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. డా. దుర్గా జి.రావు, మెడికల్ డైరెక్టర్ ఉ కో–ఫౌండర్, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "సైన్స్ ఫెర్టిలిటీ రంగాన్ని మారుస్తున్న ఈ సమయంలో, ఓయాసిస్ జనని యాత్ర ఆధునిక, సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ గురించిన సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళ్తోంది. ఫెర్టిలిటీ యాత్రను ప్రారంభిస్తున్న దంపతులకు తొందరగా వైద్య మార్గదర్శకాన్ని అందించడం ద్వారా భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన మార్గం సృష్టిస్తుంది.'' అని వ్యక్తపరిచారుపుష్కరాజ్ షెనాయ్, సీఈఓ, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "భారతదేశ ఫెర్టిలిటీ రేటు నిరంతరం పడిపోతున్న ఈ సమయంలో, సమయానుకూలమైన, అందుబాటులో ఉన్న ఫెర్టిలిటీ సంరక్షణ మరింత ముఖ్యమైంది. నిపుణుల కన్సల్టేషన్, డయగ్నస్టిక్స్, అవసరమైన మార్గదర్శకంతో 'గుడ్ హ్యాండ్స్ ఆఫ్ సైన్స్'ను గ్రామీణ స్థాయికి విస్తరించుతున్నాం. ప్రతి జంట సరైన నిర్ణయాలు తీసుకునేలా సకాలంలో సహాయం అందించడం మా ధ్యేయం." అని తెలిపారుడా. కావ్య రావు జలగం, రీజినల్ మెడికల్ హెడ్ ఉ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, "మునుపటి జనని యాత్రకు వచ్చిన అపార స్పందన దంపతులు సరైన మార్గదర్శకాన్ని ఎంత విలువగా తీసుకుంటారో చూపించింది. ఇంకా ఫెర్టిలిటీపై అవగాహన తక్కువగా ఉన్న ఈ ప్రాంతాల్లో సరైన సమాచారం, సానుభూతితో కూడిన సహాయాన్ని అందించడం మా ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం." అని అన్నారు. 2009లో స్థాపించిన ఓయాసిస్ ఫెర్టిలిటీ, భారతదేశవ్యాప్తంగా 34 కేంద్రాలతో అగ్రగామి రీప్రొడక్టివ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్. శాస్త్రీయ నైపుణ్యం, నైతిక వైద్యపద్ధతులు, అత్యున్నత ఎంఈ విజయశాతాలతో ప్రసిద్ధి చెందిన ఓయాసిస్, ఇన్నాళ్లుగా అనేక కుటుంబాలకు ఆరోగ్యకరమైన బిడ్డలను అందించిందని చెబుతోంది. పురుషులు, మహిళల కోసం ఐవీఎఫ్, ఐయూఐ , ఎఆూఎ, ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ వంటి విస్తృత సేవలను ఆధునిక ల్యాబ్ టెక్నాలజీ, వ్యక్తిగత సంరక్షణ, సంపూర్ణ వెల్‌నెస్ సహకారంతో అందిస్తోంది.

## ఏపీ సమస్యలపై తెలంగాణలో ఆందోళన...

హైదరాబాద్, : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొందరు చేస్తున్న పనులు పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్నాయి. చాలామంది నేతలు ఏపీలో రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ మాత్రం పక్క రాష్ట్రాల్లో చేస్తున్నారు. అధినేత జగన్మోహన్ రెడ్డి వారంలో మూడు రోజులు పాటు తాడేపల్లి కి వచ్చి పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. మిగతా నాలుగు రోజులు బెంగళూరుకు పరిమితం అవుతున్నారు. అయితే ఆయనను చూసి ఇప్పుడు కొత్తగా యాంకర్ శ్యామల లాంటి వారు సైతం ఏపీని తొంగి చూడడం లేదు. హైదరాబాదులో ఉంటూ ప్రత్యేక వీడియోలు విడుదల చేస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై అధికార ప్రతినిధి హోదాలో ఇలా వీడియోలు తీసి మీడియాకు అందిస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అంతవరకు ఓకే కానీ.. ఏకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను సైతం హైదరాబాదులోనే.. అది కూడా తాను నివాసం ఉంటున్న కూకట్పల్లి ప్రాంతంలోనే నిర్వహిస్తుండడం మాత్రం కాస్త అతిగా మారుతుంది. సోషల్ మీడియావచ్చాక రాజకీయ పార్టీల తీరు మారింది. ఆ పార్టీ కార్యక్రమాల తీరు కూడా మార్చేశారు. ఎక్కడో విదేశాల్లో ఉంటే సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాకు జత చేస్తున్నారు. మెయిన్ మీడియా కూడా అదే వీడియోను ప్రసారం చేసి వారికి ఎనలేని ప్రచారం కల్పిస్తోంది. అయితే పెద్ద నేతలు వరకు ఓకే కానీ అధికార ప్రతినిధి హోదాలో.. పనిచేస్తున్న యాంకర్ శ్యామల లాంటి వారు కూడా ఇలా చేయడం ఏంటి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక ప్రశ్న వినిపిస్తోంది. పైగా ఆమెకు ఆర్థిక ప్రయోజనం ఉందన్న టాక్ ఉంది. జీతాల రూపంలో సేవలు అందిస్తున్నారు అన్న మాట వినిపిస్తోంది. ఇటీవల పిన్నెల్లి బ్రదర్స్ అరెస్టయ్యారు. అయితే ఆమెకు ఆ విషయం తెలియదు అన్నట్టు ఉంది. వారు రెండు రోజుల క్రితం అరెస్టు అయితే.. ఆమె నిన్ననే కారుమూరి వెంకటరెడ్డి అనే నేత కలిసి కూకట్పల్లిలో ఆందోళన చేశారు. అంతకు ముందు కూడా ఆమె ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఒక ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు హైదరాబాదులో. అక్కడే సంతకాల సేకరణ చేపట్టారు. అయితే ఆమె ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుతూ హైదరాబాదులో ఉంటున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం తన బుల్లితెర కెరీర్ ను వదులుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి కొంత మొత్తం జీతం అందుకుంటున్నారన్న టాక్ ఉంది. అందుకే కాబోలు హైదరాబాదు నుంచి తన రాజకీయాలను సాగిస్తున్నారు. అయితే తమకు అలాంటి అవకాశం కల్పించాలని ఇప్పుడు వైసీపీ నేతలు పార్టీ హై కమాండ్ ను కోరుతున్నారు. ఎక్కడో వ్యాపారాలు చేసుకుంటూ రాజకీయం చేస్తాము అంటూ సెటైర్లు వేస్తున్న వారు ఉన్నారు.

## రోగులకు ఆధునిక ల్యాబ్ సేవల సౌకర్యానికి కృషి

**అత్యవసర ఆధునిక బెడ్ల సౌకర్యాన్ని పెంచుతాం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): డిసెంబర్ 19 జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రస్తుత జనాభాకు అనుగుణంగా, అవసరమైన ఆధునిక ల్యాబ్ సేవల సౌకర్యం, రోగులకు మెరుగైన చికిత్సకు ఆధునిక అత్యవసర బెడ్ ల సంఖ్యను పెంచుటకు నిర?యించామని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. శుక్రవారం నాడు బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, పాతలజీ డిపార్ట్మెంట్ విభాగాది పతులతో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగినది, ఈఆసుపత్రి లో వున్న ల్యాబ్ సౌకర్యాలు సేవలు ప్రస్తుత పరిస్థితులను క్షుణ?ంగా పరిశీలించి, వాటి అన్నింటిని ఒకేచోటికి మార్చి అదునీకరించాలని నిర?యించినట్లు తెలిపారు. అదేవిదంగా ఐ. సి. యూ బెడ్స్ కూడ పెంచాలని, వాటిని ఆదునీకరించాలని పై విషయాలపై ఒక సమగ్ర నివేదిక తయారు చేసి త్వరలో స్థానిక ప్రజా ప్రతినిధులను,గౌరవ శాసన సభ్యులను మరియు గౌరవ జిల్లా కలెక్టర్ గారిని కలిసి వివరించాలని నిర?యించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్ ఫైహేదా,డాక్టర్ శిరీష, డాక్టర్ గణేశ్, డాక్టర్ శ్రీకాంత్,సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్ ,ఆర్ఎంఓ డాక్టర్ రోహిత్,వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 38వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి







సమాజంలో మార్పు తీసుకురావడానికి పుస్తక పఠనం ఒక శక్తివంతమైన ఆయుధమని, ప్రతి గ్రామంలోని ప్రతి ఇల్లూ ఒక గ్రంథాలయంగా మారాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు. తెలంగాణ కళాభారతిలో డిసెంబర్ 19 నుంచి డిసెంబర్ 29 వరకు నిర్వహించే 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పుస్తక ప్రదర్శనలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జూపల్లి వెల్లడించారు. ఇందుకోసం సాంస్కృతిక శాఖ ద్వారా రూ. 3 కోట్లు (జిల్లాకు రూ. 10 లక్షల చొప్పున) కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే గ్రామీణ, మండల స్థాయి గ్రంథాలయాలకు మంచి పుస్తకాలను చేరవేయడానికి తక్షణమే రూ. కోటి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో సామాజిక చైతన్యం నింపేందుకు త్వరలోనే 'ప్రభాత భేరి' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ సోషల్ మీడియా ఇచ్చే సంతృప్తి తాత్కాలికమని, పుస్తకం ద్వారా లభించే జ్ఞానం మాత్రమే శాశ్వతమని పేర్కొన్నారు. ఒక పుస్తకాన్ని చదవడం అంటే చరిత్రలోకి ప్రయాణించడమేనని, మనం నేరుగా కలవలేని ఎంతో మంది మహానుభావులతో సంభాషించే అద్భుత అవకాశం దీనివల్ల కలుగుతుందని వివరించారు. ఈ ప్రదర్శన ప్రాంగణానికి ప్రజాకవి అందశ్రీ పేరు పెట్టడం హర్షణీయమన్న ఆయన పశువులు కాసుకునే స్థాయి నుంచి కేవలం పుస్తక పఠనం ద్వారానే ఆయన గొప్ప సాహితీవేత్తగా ఎదిగారని గుర్తు చేశారు. హైదరాబాద్ బుక్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ యాకూబ్ అధ్యక్షత వహించిన హాఈ సభలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మన్ డాక్టర్ రియాజ్, హాతెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలచారి, హాహైదరాబాద్ బుక్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆర్. వాసు, ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డి, బి. శోభన్ బాబు, కార్యదర్శి ఆర్. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు కె. సూరిబాబు, పి. నారాయణ రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు



**తెలుగు వికీపీడియా స్టాల్ ను ప్రారంభించిన ఏనుగు నర్సింహారెడ్డి** 38వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన తెలుగు వికీపీడియా స్టాల్ ను రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. ఏనుగు నర్సింహారెడ్డి ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకంలో లభించే విజ్ఞానాన్నంతా ప్రజలందరికీ ఉచితంగా అందించాలనే సదాశయంతో పని చేస్తున్న తెలుగు వికీపీడియాను అభినందించారు. భాషా సాంస్కృతిక శాఖ నుండి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కృపాల్ కశ్యప్, బత్తిని వినయ్ కుమార్ గౌడ్, భార్గవ్ రామ్, బత్తుల గణేష్ గౌడ్, సన్నీ పల్లె, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అమ్మవారి (పల్లకీ ) కోవెలసేవ



ఖమ్మం, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) పవిత్ర ధనుర్మాస సందరరేగా, ఖమ్మం బ్రాహ్మణ బజార్ లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో, నిత్యం భక్తి శ్రద్ధతో అమ్మవారి కోవెల సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మంగళ వాయిద్యాలతో, వేద ఘోషతో పురోహితులు ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహించటంలో ప్రధాన పాత్ర పోషింకేటమే కాక, కోవెల ప్రదక్షణలో భాగంగా, భక్తుల హారతులను అమ్మవారికి సమర్పిస్తూ, పల్లకీ సేవా కార్యక్రమం కన్నుల విందుగా షాభిస్తుంది. ఈ పల్లకీ సేవా కాయక్రమంలో భక్తి శ్రద్దలతోభక్తులు విశేషంగా పాల్గొంటున్నారు. కోవెల సేవ అనంతరం, బదరీ నారాయణచార్యుల వారిచే, ధనుర్మాస విశేషాలు, పాశుర ప్రవచనాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాంప్రదాయ బద్ధంగా సేవలు అందిస్తున్నారు. విశేషంగా తరలివస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడంతోపాటు, నిత్యం తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించడంలో ఆలయ నిర్వహణ బాధ్యులు శ్రద్ధ తీసుకుంటున్నారు.

# పెన్షనర్లకు ప్రభుత్వ హామీలను నెరవేర్చాలి

## టీ.పీ.సి.ఏ. రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : అసెంబ్లీ ఎన్నికల సందరరేగా మేనిఫెస్టోలో పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం టీ.పి.సి.ఏ. ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల వారోత్సవాలు నిర్వహిస్తున్న సందరరేగా అసోసియేషన్ కార్యాలయంలో పెన్షన్ నిబంధనలు-ప్రయోజనాలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం 2024 ఏప్రిల్ 1 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి ఇంకా అందని ప్రయోజనాలు, పెండింగ్ బకాయిలపై చర్చించారు. ఈ సందరరేగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వెంటనే పెండింగ్ బకాయిలు క్లియర్ చేయాలని, పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని, మెరుగైన ఫీట్మెంట్ తో పీ ఆర్.సీ. మంజూరు చేయాలన్నారు. వ ృద్ధాప్యంలో పెన్షనర్లు పోరుబాట పట్టకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి. హన్మంత రెడ్డి, రిటైర్డ్ జిల్లా అటవీ శాఖాధికారి పి. అశోక్ రావు, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము, ఉపాధ్యక్షులు వేల్మల ప్రకాష్ రావు, కె. సత్యనారాయణ, ఎమ్.డి. యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అరిగెల విజయలక్ష్మి, బొబ్బాటి కరుణ, దిండిగాల విఠల్, జిల్లా, డివిజన్, వివిధ మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ ఎన్నిక కోసం పోటాపోటీ పడ్డ పార్టీలు



నల్గొండ జిల్లా బ్యూరో డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర): యునానిమస్ సర్పంచ్ కోసం కాంగ్రెస్ పార్టీ శతవిధాల ప్రయత్నాలు చేసి విఫలం పోటీలో తలపడి ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ అభ్యర్థి గుర్రం సాంబయ్య గెలుపు గ్రామంలో టోటల్ 8 వార్డ్ లు ఉండగా వార్డ్ మెంబర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నాలుగు వార్డు మెంబర్లు ఏకగ్రీవం అవ్వగా టీఆర్ఎస్%--%బీజేపీ అలయన్స్ అయ్యి నాలుగు వార్డులు ఏకగ్రీవం చేజిక్కించుకున్నాయి. ఉప సర్పంచ్ అయ్యేందుకు కుట్రలేపిన కాంగ్రెస్ పిల్లి రామరాజు ఎంట్రీతో భగ్నమైన కాంగ్రెస్ పార్టీ కుట్ర బీజేపీ నుంచి గెలిచిన వార్డు మెంబర్ ఉప్పు నూకల చంద్రకళను అర్ధరాత్రి కిడ్నాప్ చేశారన్న ఆరోపణలు బలవంతంగా కండువా మార్చి కాంగ్రెస్‌లో చేర్చినట్లు బీజేపీ నేతల ఫిర్యాదు విషయం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి రామరాజు యాదవ్ దృష్టికి ఫిర్యాదు చేసిన స్థానిక బిజెపి నాయకులు యునానిమస్ గా గెలిచిన వార్డు కౌన్సిలర్లతో మాట్లాడిన పిల్లి రామరాజు బలవంతపు కండువా మార్పు జరిగిందని స్పష్టం చేసిన వార్డ్ మెంబర్ ఉప్పునూతల చంద్రకళ బీజేపీ తరఫున గెలిచినందుకు బీజేపీ ఉపసర్పంచ్‌గా కొనసాగుతానని చంద్రకళ ప్రకటనవార్డ్ మెంబర్లతో కలిసి కారులో వెళ్తున్న పిల్లి రామరాజుకు అడ్డంకులు కాంగ్రెస్ నేతలు కారును అడ్డుకొని టైర్ గాలి తీసివేసి దాడి ప్రయత్నం అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకోలేదని ఆరోపణలు అధికార పార్టీకి పోలీసులు కొమ్ముకాస్తున్నారని పిల్లి రామరాజు విమర్శ డీఎస్పీ శివరాం రెడ్డికి సమాచార కనగల్ ఎస్సై ఘటనా స్థలానికి చేరిక పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చిన పోలీసులుఅనంతరం ఉపసర్పంచ్‌గా ఉప్పు నూకల చంద్రకళ ఎన్నికఈ దౌర్జన్యానికి బాధ్యులైన ఉప్పు నూకల వెంకన్నపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# 250 గజాల ఇంటి స్థలం కోసం మంత్రి పొంగులేటి ని కలిసిన తెలంగాణ ఉద్యమకారులు



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని లితెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవిలి గారి ఆధ్వర్యంలో ఉద్యమకారులు కలిశారు. ఈ సందరరేగా పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్లినవారు, జైలుకు వెళ్ళని వారు, ఉద్యమంలో పాల్గొన్న వారి కి అందరికీ 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని అన్నారు. చాలామంది ఉద్యమకారులపై కేసులు కాలేదని అలాంటి వారిని కూడా గుర్తించి 250 గజాల ఇంటి స్థలానికి లబ్ధిదారులుగా చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. 250 గజాల ఇంటి స్థలం కోసం ప్రత్యేకమైన మంత్రివర్గ ఉపసంగ కమిటీ వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులను గత ప్రభుత్వం గుర్తించలేదని తద్వారా ఉద్యమకారులు తీవ్రంగా నష్టపోయారని చాలామంది ఉద్యమకారులకు ఆరోగ్య సమస్యలు వచ్చి ఎలాంటి పనులు చేసుకోలేని స్థితిలో ఉన్నారని అలాంటి ఉద్యమకారులందర్నీ గుర్తించి రెండు వందల యాభై గజాల స్థలంతో పాటు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చాలని కోరారు. త్వరలో అన్ని జిల్లాలలో పర్యటించి ఉద్యమకారులను కలుస్తానని పిడమర్తి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్స్ డాక్టర్ బొమ్మెర స్టాలిన్, BSF రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, ఉద్యమకారులు నక్క మహేష్ జోగు గణేష్ మీసాల మహేష్ , కృష? తదితరులు

# తెలంగాణ నుంచి గల్ఫ్‌కు 50వేల మంది కార్మికులు

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం బ్యూరోడిసెంబర్ 19( విజన్ ఆంధ్ర)విదేశీ ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికుల్లో తెలంగాణ కీలకంగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. 2020 నుంచి 2025 డిసెంబర్ 9 వరకూ తెలంగాణ నుంచి మొత్తం 49,879 ఎమిగ్రేషన్ క్లియరెన్స్‌లు (EC\T) జారీ అయ్యాయని కేంద్రం లోక్‌సభలో తెలిపింది. ఈ అంశాన్ని పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గురువారం లేవనెత్తారు. దీనికి కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో వాయు కాలుష్యం మరణాలకు సంబంధించి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి సమాధానం తెలిపారుతెలంగాణ నుంచి విదేశాల్లో ఉన్న వలస కార్మికుల సంఖ్య ఇలాతెలంగాణ నుంచి అత్యధికంగా యూఏఈ 18,585 మంది కార్మికులు ఉన్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి తెలిపారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలో (11,081), ఒమాన్ (5,910), ఖతార్ (5,304), కువైట్ (4,274) దేశాలు ఉన్నాట్లు పేర్కొన్నారు. ప్రధానంగా నిర్మాణ, సేవారంగాలు, పారిశుధ్య, రవాణా రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణమని కేంద్రం వివరించింది. వలస కార్మికుల్లో పురుషులే అధికంగా ఉన్నారని, మహిళల సంఖ్య పరిమితంగానే ఉందని తెలిపారుకార్మికుల భద్రత, హక్కుల పరిరక్షణకు దౌత్య కార్యాలయాల ద్వారా పరిరక్షణవిదేశీ ఉపాధికి వెళ్లే తెలంగాణ కార్మికుల భద్రత, హక్కుల పరిరక్షణ కోసం ఇ-మైగ్రేట్ పోర్టల్, భారత దౌత్య కార్యాలయాల హెల్ప్‌లైన్లు, ప్రవాసీ భారతీయ సహాయ కేంద్రాలు పనిచేస్తున్నాయని కేంద్రం పేర్కొంది. విదేశాలకు వెళ్లే ముందు అవగాహన శిక్షణ, ఒప్పందాల పరిశీలన, బీమా సదుపాయాలు కల్పిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. లిదేశంలో వాయు కాలుష్య మరణాలకు సంబంధించి..లిప్రజారోగ్యానికి సంబంధించి దేశంలో వాయు కాలుష్య తీవ్రత, మరణాల గురించి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సమాధానం ఇచ్చారు. దేశంలో వాయు కాలుష్యం (%PM%2.5) వల్లే మరణాలు సంభవిస్తున్నాయని నిర్ధారించే స్పష్టమైన, తుది ఆధారాలు లేవని కేంద్ర ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. గాలి కాలుష్యం ఆరోగ్యంపై ప్రభావం చూపే అంశాల్లో ఒకటేనని, అయితే ఆహారపు అలవాట్లు, వ ృత్తి సంబంధిత పరిస్థితులు, సామాజిక%--%ఆర్థిక స్థితి, వైద్య చరిత్ర, రోగనిరోధక శక్తి, వారసత్వ లక్షణాలు వంటి పలు అంశాల సమ్మేళనంతోనే వ్యాధులు, మరణాలు సంభవిస్తాయని వివరించారు.

# డిసెంబర్ 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




జగిత్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : ముందస్తు అప్రమత్తత ద్వారా మాత్రమే విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా?రావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ డ్రిల్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై సిఎస్ రామక ృష? రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా సిఎస్ రామక ృష? రావు మాట్లాడుతూరాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు తగ్గించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని స్పష్టంచేశారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. ప్రక ృతి వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని విధాల సాధనాలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రక ృతి వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాలపై వాస్తవ సమాచారం ప్రజలకు చేరవేయాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు సేవలకు టోల్ ఫ్రీ నంబర్ల ఏర్పాటు ద్వారా సమాచారం ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బ ృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బ ృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు. వీడియో కానారేన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్నివేళలా జిల్లా యంత్రాంగం సిద్ధం గా ఉండాలని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పించాలని తెలిపారు. గత వర్షాకాలం జిల్లాలో కురిసిన వర్షాలకు సంభవించిన వరదలు వల్ల తీసుకున్న ముందస్తు చర్యలు సతాలీతాలను ఇచ్చాయని తెలిపారు. అప్రమత్తత, ముందస్తు ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బ ృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహకారంతో ఎటువంటి నష్టాలు లేకుండా వరదలను ఎదుర్కోవాలని వివరించారు. మునుముందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ వీడియో కానారేన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జెడ్పి సి ఈ వో గౌతమ్ రెడ్డి, డిపివో రఘువరన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిని దెబ్బతీసే జి రామ్ బిల్లు ను రద్దు చేయాలి

## పథకాల పేర్లు మర్చటం కాదు నిధులు పెంచాలి

## సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్


ఖమ్మం, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చి వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (వీ బీ జీ రామ్ జీ) పేరుతో బిల్లు తీసుకురావాలని ఆలోచన కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిఆవుల అశోక్‌లి డిమాండ్ చేశారు శుక్రవారం నాడు ఎన్ఎస్పి క్యాంపులో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ కొత్త చట్టం మాటున ఉపాధి హామీకి ఎసరు పెడుతున్నారని, ఉపాధి హామీ పథకాన్ని మెరుగుపరచాల్సిన కేంద్ర ప్రభుత్వం మెరుగుపరచకపోగా ఉన్న పథకాన్ని అటుకెక్కించేందుకు చర్యలు చేపట్టటం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకానికి నిధులు పెంచాల్సిన కేంద్రము నిధులను తగ్గించడం అంటే దాని బాధ్యత విరమించుకోవడమే అని ఆయన అన్నారు. గాంధీ పేరుని తొలగించి రాముడు పేరు పెట్టి రాముడు పేరిట మాటున పేదల పొట్టలు కొట్టడమే బిజెపి ఎత్తుగాడని ఆయన విమర్శించారు. గాంధీజీ పేరును మార్చటం అన్యాయమైనదని ఆయన సందరరేగా అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా ఉంచి నిధులు పెంచి వ్యవసాయ కార్మికులకు ఆ చట్టం ఉపయోగకరంగా అమలు చేయాలని కోరారు. కరువులు ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూలీలకు ఉపాధికు ఎంతో అండగా నిలిచిన ఈ పథకాన్ని ప్రజల జీవన ప్రమాణాలు పెరగడంలో కీలకపాత్ర పోషించిన పథకాన్ని బిజెపి సర్కార్ అటుకించే కుట్రలు చేయటం సరికాదని ఆయన అన్నారు. ఉపాధి పని దినాలు పెంచమని ఉపాధి కూలీలు కోరుతూ ఉంటే ఉన్న పని దినాలు ఉంచకపోక మొత్తం పథకాన్ని ఎత్తివేసే కుట్రలు చేయటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నిధులను 40 శాతం రాష్ట్రాలపై మోపి రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వనరుల దెబ్బకొట్టారని ఆయన అన్నారు ఈ పథకం రద్దయితే కోట్లాదిమంది పేదలు తమ ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విబిజి రాంజీ 20 25 బిల్లును వెనక్కి తీసుకోవాలని రెండు వందల రోజులు పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ పథకం రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డివిజన కార్యదర్శి ఝాన్సీ నాయకుల శోభ లక్ష్మణ్ రామనాథం దేవల లక్ష్మణ్ కే శ్రీను వెంకటేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): డిసెంబర్ 19 భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మ ృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్న భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్లిష్టమైన ఈఎన్టీ చికిత్సల కోసం కేర్ హాస్పిటల్స్ వైపు ప్రపంచ రోగుల చూపు



హైదరాబాద్, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో కూడా చికిత్సలు ఫలించని అత్యంత క్లిష్టమైన ఈఎన్టీ సమస్యలతో బాధపడుతున్న రోగులు బంజారా హిల్స్ కేర్ హాస్పిటల్స్‌ను ఆశ్రయిస్తున్నారని కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కేర్ హాస్పిటల్స్‌లో ఆస్ట్రేలియా, అమెరికా నుంచి వచ్చిన ఇద్దరు అంతర్జాతీయ రోగులకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన ఈఎన్టీ సమస్యలకు బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్, విభాగాధిపతి, చీఫ్ కన్సల్టెంట్ ఈఎన్టీ, ఫేషియల్ ప్లాస్టిక్ సర్జన్, కోక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ అయిన డాక్టర్ ఎన్. విషు? స్వరూప్ రెడ్డి, ఎంఎస్(ఈఎన్టీ), ఎఫ్ఆర్సిఎస్(ఎడిన్‌బర్గ్), ఎఫ్ఆర్సిఎస్(ఐర్లాండ్), డిఎల్ఓఆర్సీఎస్(ఇంగ్లాండ్) నేతృత్వంలో నిపుణుల వైద్య బ ృందం విజయవంతంగా చికిత్స అందించినట్లు చెప్పారు. ఈ కేసులు వైద్యుల శస్త్రచికిత్స నైపుణ్యాన్ని మాత్రమే కాదు, గతంలో విఫలమైనవి, అత్యంత ప్రమాదకరమైన ఈఎన్టీ సమస్యలను కూడా ఖచ్చితంగా చికిత్స చేసి, దీరకాలిక మంచి ఫలితాలు అందించగల భారతీయ వైద్య వ్యవస్థపై ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న విశ్వాసాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని తెలిపారు.

# దోమకొండ కోటలో జాతీయ ఆర్చరీ కమిటీ బ ృందాన్ని సన్మానించిన తాజా మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రము లోని కొటలో జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి, జాతీయ ఆశ్చర్య అసోసియేషన్ అధ్యక్షుడు అర్జున్ ముండాతో పాటు జాతీయ, రాష్ట్ర అర్చరీ కమిటీ బ ృందాన్ని శుక్రవారం దోమకొండ కోటలో తాజమాజీ జెడ్పిటిసి సభ్యుడు, కామారెడ్డి జిల్లా అర్చరి అసోసియేషన్ అధ్యక్షుడు తీగల తిర్మల్ గౌడ్ సన్మానించారు. హైదరాబాద్లో గురువారం జాతీయ అర్చరీ పోటీలు ముగిసిన అనంతరం దోమకొండ కోటలో సంస్థానాధీశులు వారసులు కామినేట్ అనిల్ కుమార్ ఆహ్వానం మేరకు శుక్రవారం రాత్రి బస చేశారు. శుక్రవారం ఉదయం కోట సందర్శన సమయంలో తిర్మల్ గౌడ్, వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సీఎం అర్జున్ ముండా దంపతులతో పాటు జాతీయ అర్చరీ డైరెక్టర్ ప్రీమిలేయర్ కామినేని అనిల్ కుమార్, జాతీయ అర్చరీ కమిటీ ఉపాధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి, గురుం, కోశాధికారి జోరిస్ పాల్, సుమంత్ మహతి, అరవింద్, ఒలంపిక్ ఛాంపియన్ ప్లేయర్ డోలా బెనర్జీ లతోపాటు పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో దోమకొండ ఆర్చర్ అకాడమీ కోచర్ ప్రతాప్ దాస్, కోట ట్రస్టు సీనియర్ మేనేజర్ బాబ్జి, స్థానిక నాయకులు రాజు, నయీం తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, HASAD SHAHA S/o CHAND SHAHA (Old Name) Aadhar card Number 2290 6045 3409 hereby Changing my Name and henceforth in future I would be known as ASAD SHAHA S/o CHAND SHAHA (NEW NAME) R/O. D.NO. 5-16/1, Ichoda, Adilabad-504307. Telangana.

ASAD SHAHA
S/O CHAND SHAHA

Place : Ichoda Date : 15/12/2025

## జక్కు సుష్మా భూమేష్ భారీ మెజార్టీతో గెలుపొందడం అభినందనీయం

### ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు నలమాసు కాంతయ్య



జన్నారం : పోనకల్ గ్రామ సర్పంచ్ గా జక్కు సుష్మ భూమేష్ భారీ మెజార్టీతో గెలుపొందడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం మహాసభ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నలమాసు కాంతయ్య అన్నారు. శుక్రవారం రోజున ఆర్యవైశ్య సంఘం మహాసభ కమిటీ ఆధ్వర్యంలో జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ నూతన సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ దంపతులను మం డలకేంద్రంలోని వారి నివాసంలో ఘనంగా సన్మా నించారు. ఈ సందరరేగా నలమాసు కాంతయ్య మాట్లాడుతూ జక్కు భూమేష్ గత ఐదు సంవ త్సరాలు పోనకల్ గ్రామ సర్పంచ్ గా ప్రజలకు చేసి న సేవలను ప్రజలు మర్చి పోకుండా మళ్ళీ ఆయ న సతీమణి జక్కు సుష్మను భారీ మెజార్టీతో గెలి పించుకోవడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ కమిటీ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, ప్రధాన కార్య దర్శి చిలువేరు వైకుంఠం, రాష్ట్ర సంయుక్త కార్యద ర్శి ముక్త శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్ల రమేష్, జన్నారం ఆర్యవైశ్య సంఘ పెద్దలు జక్కు సత్తయ్య, మండల వర్తక సంఘ అధ్యక్షులు వొజ్జ ల వామన్, గోలి చందు, వాసు, శీలం శేఖర్, బాశెట్టి మని, జక్కు శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొ న్నారు.

## ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కీం స్కాలర్షిప్ పథకానికి దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి ఎస్. రాజేశ్వరి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ నిర్వహించిన ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం పాల్ సీజన్ 2025 క్రింద, విదేశాలలో ఉన్నత విద్య పోస్ట్ గ్రాడ్యుయేట్/ పీహెచ్డీ చదువుతున్న మైనారిటీ విద్యార్థులు (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన, బౌద్ధ, పార్సి) నుండి ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యుఎస్ఎ, యుకె, ఆస్ట్రేలియా, కెనడా,సింగపూర్,జర్మనీ,దక్షిణ కొరియా,జపాన్,ఫ్రాన్స్, న్యూజిలాండ్ వంటి విదేశీ దేశాల గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలలో (01-07-2025 నుండి 31-12-2025 వరకు) పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్డీ అధ్యయనాలలో ప్రవేశం పొందిన అర్హత గల అభ్యర్థులు, ప్రభుత్వ అర్హత నియమాలు అన్నింటిని నెరవేర్చినవారు తమ దరఖాస్తులను వెబ్ సైట్ లో(%www.telangan aepass.cgg.gov.in%)సమర్పించవచ్చని ఆమె తెలిపారు. అర్హత గల అభ్యర్థులు 19-01-2026 సాయంత్రం 5-00 గం"వరకు ఆన్లైన్లో దరఖాస్తులను సమర్పించవచ్చు.తరువాత దరఖాస్తు హార్డ్ కాపీ, అవసరమైన పత్రాలు/ధ్రువపత్రాలను 20-01-2026 సాయంత్రం 5-00 గంటలలోపు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారికి సమర్పించాలి.ఎంపికైన విద్యార్థులకు ఈ పథకం కింద రూ" 20 లక్షల స్కాలర్షిప్ రూపాయలు 60 వేల వన్- వే విమాన చార్జి ( వాస్తవ చార్జీఏది తక్కువ అయితే అది)అందజేయబడుతుందని ఆమె చెప్పారు.పథకం యొక్క అన్ని వివరాలు వయస్సు,విద్యార్హత,వార్షిక ఆదాయం, ఇతర ముఖ్యమైన వివరాల కోసం వెబ్ సైట్ ను సందర్శించండి.వికారాబాద్ జిల్లా లోని అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ సువర? అవకాశాన్ని పొంది,పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ అధికారి విజ్ఞప్తి చేశారు.మరిన్ని వివరాల కోసం మైనారిటీ సంక్షేమ శాఖ రూమ్ నెంబర్ (%ూ%-16) రెండవ అంతస్తు ఐడిఓసి భవనము, 7993357103 బీ 9912144364 ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు.

## మీ డబ్బు మీ హక్కు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( విజన్ ఆంధ్ర ): డిసెంబర్ 23న 'మీ డబ్బు మీ హక్కు' ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మీ డబ్బు మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ఈనెల 23న కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం కొనసాగనుందని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4న గుజరాత్ గాంధీనగర్ లో ప్రారంభించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంవత్సరాల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్స్, బీమా పాలసీలు తదితర ఆస్తులను వాస్తవ యజమానులు సులువుగా పొందేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సొమ్ము యజమానులకు వెళ్లాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొన్నారు. ఆర్బిఐ, ఐఆర్డీఐఏ, పీఎస్ఆర్డీఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు ఉమ్మడిగా శిభిరాలను నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఆస్తుల స్వాధీనంపై ప్రజలకు మార్గనిర్దేశం చేయడంతో పాటు, అవసరమైన పత్రాల పరిశీలన, ధ్రువీకరణ చేసుకోవచ్చని వివరించారు. జిల్లావ్యాప్తంగా ఎన్నో కుటుంబాలకు తెలియకుండానే ఆర్థికపరమైన ఆస్తులు మిగిలి ఉండే అవకాశం ఉందని, ఈ శిబిరం ద్వారా ప్రజలు తమ ఆస్తుల వివరాలు తెలుసుకుని, చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసుకుని, క్లెయిమ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్లు ఉన్న పౌరులు, ఆర్బిఐ ఉద్గం వెబ్సైట్ ద్వారా సులభంగా వివరాలు సేకరించి, తదుపరి చర్యలు తీసుకోవచ్చని సూచించారు. ఉ ద్గం.ఆర్బీఐ. ఓఆర్డీ.ఇన్ వెబ్ సైట్ లో ఆర్థిక ఆస్తుల వారసత్వం, చిరునామా మార్పులు, వయోధికులు, నిర్జీవమైన బ్యాంకు ఖాతాలు వంటి కారణాల వల్ల అనేక ఆస్తులు క్లెయిమ్ చేయకుండా ఉండిపోయాయని, ఈ కార్యక్రమం ద్వారా వాటిని తిరిగి యజమానులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఆస్తులు తనిఖీ చేసుకుని, తగిన పత్రాలతో కలెక్టరేట్ లో నిర్వహించే శిభిరంలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఖమ్మంలో వివిధ గోశాలలకు దాణా వితరణ



ఖమ్మం ఆర్ సి, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఈరోజున మార్గశిర బహుళ అమావాస్య తిథిని పురస్కరించుకొని నగర పెద్దలు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, స్థానిక దాల్ మిల్ యజమానులు, గ్రేయిన్ మార్కెట్ వ్యాపారులు, మిత్రులు, సేవా సమితి సభ్యులు తదితర గోభక్తుల ద్వారా సేకరించిన సుమారు రూ. 61వేల విరాళములను ఖమ్మం నగరంలో శృంగేరి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 500 గోమాతలతో అలరారుతున్న అత్యదుతేమైన గోశాల ఓం శ్రీ క ృష? గోశాల గొల్లగూడెం వారికి రూ. 38,000/- అలాగే ఆరుట్ల శ్రీనివాసాచార్యులు అయ్యగారు మరియు గోశాల అభివృద్ధి కమిటీ వారిచే నిర్వహించబడుతున్న గోవిందుడు గోపాలుడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నాగదేవత దేవాలయాలు కొలువై 400 గోమాతలతో నిత్య సేవలతో భగవత్ కైంకర్యాలతో విరాజిల్లుతున్న అత్యదుతేమైన క్షేత్రం టేకులపల్లి లోని వెంకటేశ్వర గోశాల వారికి రూ 23,100/- విలువ గల బెల్లంబాక్స్ లు, తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, వరిపేలాలు, పచ్చిగడ్డి తదితరములకు సంభందించిన గో దాణాను ఆయా గోశాలల భాద్యులకు దాతల సహకారంతో వితరణ చేయడమైనది. ఇంత గొప్ప సేవా కార్యక్రమాన్ని ఉద్దేశించి స్తంభాద్రి సేవాసమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ ధనుర్మాసంలో వచ్చిన మార్గశిర అమావాస్య చాలా పవిత్రమైనదని ఈ అమావాస్య రోజున గోమాతలకు గో గ్రాసం దాన సమర్పించినచో వారికి వారి కుటుంబానికే కాకుండా వారి పిత ృదేవతలకు కూడా శాంతి కలుగుతుందని పిత ృదేవతలు తృప్తిపడతారని పిత ృదేవతలు ఆశీర్వదించడం వలన కుటుంబాల్లో శాంతి సౌఖ్యం లభిస్తాయని తెలియజేశారు. వెంకటేశ్వర గోశాల టేకులపల్లి నిర్వాహకులు శ్రీమాన్ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు అయ్యగారు మాట్లాడుతూ అమావాస్య రోజు గోమాతలకు ఆహారం అందజేయడం వల్ల అనేక ఉపయోగాలు ఉ న్నాయి అని అన్నారు అమావాస్య రోజు గోమాతలకు ఆహారం అందజేయడం వల్ల పిత ృదేవతలకు తృప్తి కలుగుతుంది మరియుగోమాతలకు ఆహారం అందజేయడం వల్ల పాపాలు తొలగిపోతాయి అంతేకాకుండా గోమాతలకు ఆహారం అందజేయడం వల్ల ఆరోగ్యం మరియు సంపద కలుగుతుంది గోమాతలకు ఆహారం అందజేయడం వల్ల దేవతల అనుగ్రహం కలుగుతుంది.గోమాతలకు ఆహారం అందజేయడం వల్ల సకల శుభాలు కలుగుతాయి అని తెలియజేశారు. అనంతరం దాతలు అందరికీ గోత్ర నామాలతో గోపూజ నిర్వహించి వారి కుటుంబ సభ్యులందరికీ ముక్కోటి దేవతల నిలయం అయిన గోమాత దివ్యమంగళ ఆశీస్సులు ఎల్లవేళలా ఉ ండాలని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు,మిట్టపల్లి ప్రభాకర్ రావు, వంగవీటి నవీన్, చల్లా రమేష్, కటకం ఉదయభాస్కర్, జంగిలి రమణ,జల్లేపల్లి శ్రీరాంరావు, పెనుగొండ ఉమా శంకర్, మైలవరపు భద్రయ్య, కారంశెట్టి నాగేశ్వర రావు, సుంకర యెల్లారావు, కందిబండ రమేష్, దేవరగట్ల నరసింహారావు, పాటు సభ్యులు మరియు గోభక్తులు, మహిళా భక్తులు తదితరులతో పాటు ఆయా గోశాలల భాద్యులు ఓం నారాయణ , కేశా హనుమంతరావు, రాయల బసవేశ్వరరావు, శ్రీమాన్ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు అయ్యగారు పాల్గొన్నారు.

## ఆర్.యు.పి.పి. జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం నియామకం







జగిత్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 ( విజన్ ఆంధ్ర ) : రికగ్నైజ్డ్ ఉ పాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం (ఆర్.యు.పి.పి.టి.ఎస్) ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శానమోని నర్సిములు, రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి సత్తిరాజు శశికుమార్ యాదవ్ లు తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా అల్లకట్టు సత్యనారాయణ, ఉన్నత పాఠశాల డబ్బా ఇబ్రాహీంపట్నంను, జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల స్వామి యాదవ్, రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ హిందీని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల రాజేంద్రప్రసాద్ ఉన్నత బాలుర పాఠశాల మెంట్ పల్లి లను నియమించినట్లు పేర్కొన్నారు. భాషా పండితులు, స్కూల్ అసిస్టెంట్ (భాషలు) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, భాషల అభివ ృద్ధే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల వరకు పూర్తి బాధ్యతలతో సంఘ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినట్లు, జగిత్యాల జిల్లా శాఖను బలోపేతం చేయడానికి అన్ని భాషల ఉపాధ్యాయులను సంఘ సభ్యులుగా చేర్చుకొని ఆరు నెలలలో సంఘాన్ని విస్తరించాలని సర్వసభ్య సమావేశంలో నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందరరేగా నూతనంగా ఎన్నికైన జిల్లా నాయకులు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## అప్రమత్తతో సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, డిసెంబర్-19:(విజన్ ఆంధ్ర)సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సైబర్ క్రైమ్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ నందు అధికారులు, సిబ్బందికి సైబర్ క్రైమ్ నియంత్రణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి సైబర్ క్రైమ్ జరగకుండా ఉండేందుకు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పెరుగుతున్న సాంకేతికతతో నేరాల ప్రవృత్తి మారుతున్నదని, ప్రతి ఒక్కరికి సాంకేతికత అందుబాటులోకి రావడం వల్ల కొంత మంది వాటిని దుర్వినియోగం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఫోన్ వాడకంలో మనం అప్రమత్తంగా ఉండాలని, బహుమతులు గెలిచారు, రుణం మంజూరైందని, డిస్కౌంట్, వ్యాపారాల రిటర్న్, ప్లాట్ ల విక్రయం మొదలగు వైవిధ్యమైన కారణాలతో పంపే ఎటువంటి లింక్ లను క్లిక్ చేయవద్దని కలెక్టర్ సూచించారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామంటూ కాల్ చేసే మోసగాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో వ్యక్తిగత వివరాలు, ఓటిపి తెలియజేయరాదని అన్నారు. సైబర్ నేరాలలో అధికంగా బాగా చదువు కున్నవారు చిక్కుకుంటున్నారని, ఆన్ లైన్ గేమింగ్ లో చాలా మంది డబ్బులు పెట్టి మోసపోతున్నారని కలెక్టర్ తెలిపారు. షాపింగ్ చేసే సమయంలో మన ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని కలెక్టర్ సూచించారు. మనం ఫోన్ బ్యాంకు లాగా మారి పోయిందని, నేటి సమాజంలో అధికంగా బ్యాంకుకు వెళ్లే అవసరం ఉండటం లేదని, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు ఫోన్ లో ఉన్నప్పుడు మనం అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా ఫోన్ వివరాలు ఇవ్వవద్దని అన్నారు.మనం ఫోన్ లో ముఖ్యమైన పాస్ వర్డ్ లను రెగ్యులర్ గా మారుస్తూ ఉండాలని అన్నారు. ఫోన్ లో సులువైన పాస్ వర్డ్ పెట్టుకోవద్దని అన్నారు. మనం ఇతరులకు ఫోన్ ఇవ్వవద్దని, ఇంట్లో పిల్లలకు ఇచ్చే సమయంలో మన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, చుట్టుపక్కల ప్రజలకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సైబర్ క్రైమ్ నియంత్రణకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు.సమావేశంలో సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ జి. బిక్షం రెడ్డి, డి ఎస్.పి సి.హెచ్. ఆర్.వి. ఫణీందర్, సిఐ కే. నరేష్, డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికలలో క్రాస్ ఓటింగ్ కు పాల్పడ్డ వారి పై ఫిర్యాదు చేస్తా

**వెన్నుపోటు రాజకీయాల వల్లే పార్టీ కి నష్టం**
**నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారు**
**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వనపర్తి డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలు తమ వైపు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కాంగ్రెస్ జండా మోసిన కార్యకర్తలకు నష్టం వాటిల్లిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నంది హిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.వనపర్తి నియోజకవర్గం పరిధిలో ని 140 గ్రామపంచాయతీ స్థానాలకు ఇటీవల జరిగిన గ్రామసర్పంచ్ , వార్డు సభ్యుల ఎన్నికలలో రెండేళ్ల కాంగ్రెస్ పాలన పై ప్రజలు తమ సంతృప్తిని ఓటురూపకంగా తెలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తమ మద్దతు తెలిపిన ఓటర్లకు,ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో 51 శాతం బీసీలను బరిలో దించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో 35.09 శాతం పెరిగిందన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీకి వచ్చిన 51 గ్రామపంచాయతీ స్థానాలలో 15-20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందే అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కారణం గా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు నష్టం జరిగిందని ఆరోపించారు.ఈ విషయమై ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ హైకామాండ్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ,జండా మోసిన కార్యకర్తలను టార్గెట్ చేయడం ఏంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పార్టీకి ద్రోహం చేసేవాళ్ళతీరును కాంగ్రెస్ పార్టీ మేధావులు,ప్రజలుగమనిస్తున్నారని,సీనియర్ నాయకులు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, క %జూఎఎ% సభ్యులు శంకర్ ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది

### తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది

హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర .15వేల కోట్ల విలువ చేసే భూములకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. హైదరాబాద్ వనస్థలిపురం సమీపంలోని సాహెబ్నగర్ వద్ద ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీశాఖదేనని తేల్చింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ భూ వివాదం కొనసాగుతోందిఈ భూమిపై యాజమాన్య హక్కులు కోరుతూ నిజాం, సాలార్ జంగ్, మీరాలం వారసులమంటూ పలువురు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారుగతంలో పిటిషన్లు వేసిన 260 మందికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసిందిసుదీర్ఘ విచారణ అనంతరం జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిల ధర్మాసనం.. ఇది పూర్తిగా అటవీ భూమి అని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో రిజర్వ్ ఫారెస్ట్గా నోటిఫై చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. నోటిఫికేషన్ ప్రతిని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం ఆదేశించింది...

## ఖమ్మంలో కెవిపిఎస్ టూ టౌన్ మహాసభ



ఖమ్మం, డిసెంబరు 19 (విజన్ ఆంధ్ర)గత శాసన సభ ఎన్నికల సందరరేగా దళితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి తమ మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయమని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఎన్నెస్పీ క్యాంపు లోని జిల్లా ప్రజాసంఘాల కార్యాలయంలో కెవిపిఎస్ టూ టౌన్ నాయకులు గుమ్మడి భిక్షం అధ్యక్షతన సంఘం నగర ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మనోహర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దళితులకు అభయహస్తం కింద 12 లక్షల రూపాయలు ఇస్తామని చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు దాని ఊసే లేదని వారు విమర్శించారు. దళితులను గత తెరాస ప్రభుత్వం మోసగించినట్లే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దళితులను మరింత మోసం చేస్తుందని వారు దుయ్యబట్టారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వకుండా దళితులను అభివ ృద్ధికి దూరం చేస్తున్నారని, ఎస్సీ విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్పులు, ఫీజు రియంబర్స్మెంట్ రాక అనేక అవస్థలు పడుతున్నారని వారు విమర్శించారు. దళితులు నివసిస్తున్న ప్రాంతాల్లో అభివ ృద్ధికి నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఖర్చు చేయడంలో, దళిత ఆవాసాలను అభివ ృద్ధి చేయడంలో తీవ్రమైన వివక్ష కొనసాగుతుందని వారు తీవ్రంగా దుయ్యబట్టారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో దళితులను సమీకరించి ఉద్యమాలు చేపట్టనున్నట్లు వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21 తారీఖున ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎన్నెస్పీ క్యాంపులోని మంచికంటి భవనంలో కెవిపిఎస్ టూ టౌన్ నాలుగవ మహాసభ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభలో టూ టౌన్ పరిధిలోని దళితులంతా అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్, కెవిపిఎస్ 2 టౌన్ అధ్యక్షులు నకరికంటి చిరంజీవి, నగర నాయకులు సిహెచ్ వీరభద్రం, జె కిరణ్, మందుల వెంకన్న, గుమ్మడి నరసయ్య, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాబాపై నుండి దూకిన యువతి

### ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డిగ్రీ విద్యార్థిని



నల్గొండ జిల్లా బ్యూరో డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర): నల్లగొండ మండలం చర్లపల్లి సోషల్ వెలేఫేర్ గురుకుల కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని శివాని శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మధ్యాహ్న సమయంలో శివాని కళాశాలలోని మూడవ ఫ్లోర్ నుండి కిందకి దూకింది. శివాని స్వగ్రామం చందూరు మండలం జోగిగూడెం బిల్డింగ్ పై నుండి దూకిన శివానిని గుర్తించిన సహచర విద్యార్థులు, అధ్యాపకులు కలిసి వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం యువతి పరిస్థితి విషమంగా ఉంది. కాగా జీవితంపై విరక్తి చెంది తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు శివాని సూసైడ్ లెటర్ రాసిందని రూరల్ ఎస్సై సైదా బాబు చెప్పారు. విద్యార్థినికి తల, మెడ ప్రాంతంలో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలపై విద్యార్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై విచారణ చేపట్టాల్సిందిగా విద్యార్థుల డిమాండ్ చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిజెపి పార్టీ తరపున గెలిచిన సర్పంచ్లకు ఘన సన్మానం

### సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు



నిర్మల్ డిసెంబర్ 19 విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధిఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన భారతీయ జనతా పార్టీకి చెందిన సర్పంచ్లను సన్మానించే నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక కార్యక్రమం ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముధోల్ నిర్మల్ ఆదిలాబాద్ సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజలను గావించి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అతిథులు ప్రసంగించారు. బీజేఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... టిఆర్ఎస్ కాంగ్రెస్ ఒక్కటిగా కూడి బిజెపిని ఓడించే ప్రయత్నం చేస్తున్నాయి, అయినప్పటికీ అత్యధిక సర్పంచ్ పదవులను మనం కైవసం చేసుకున్నాం, రేవంత్ కేవలం కమిషన్ల కోసమే పని చేస్తున్నాడని, రాష్ట్ర ప్రజల సంక్షేమం ఆయనకు అవసరం లేదని, దమ్ముంటే హీల్ట్ పాలసీపై చర్చకు రమ్మని, రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో మన సత్తా చూపబోతున్నాం అని అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ... ఒకప్పుడు 163 సర్పంచులున్న బిజెపి ఇప్పుడు వెయ్యికి పైగా సర్పంచులను, 1200 కు పైగా ఉపసర్పంచులను, 10 వేలకు పైగా వార్డు మెంబర్లను గెలుచుకున్నామని, ఇది గ్రామ గ్రామాన బిజెపి సాధించిన విజయం అని, రాబోయే జెడ్ పి టి సి ఎంపీటీసీ ఎన్నికలలో, మునిసిపల్ ఎన్నికలలో బిజెపి ఇదే పై చేయి అని అన్నారు. గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం పంపే నిధులను సద్వినియోగం చేస్తూ, గెలిచిన సర్పంచులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారునంతరం జిల్లాలో విజయం సాధించిన బిజెపి సర్పంచులు ఉపసర్పంచులను ప్రత్యేకంగా సన్మానించారు.

# పదవి. ఒక వరం. ప్రజల మన్నలను పొందండి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సత్తుపల్లి డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)ప్రభుత్వపరంగా ఏ సహాయం కావాలన్నా మీకు నేను అండగా ఉంటా సర్పంచుల అభినందన కార్యక్రమంలో మంత్రి తుమ్మల హామీఇచ్చారు పదవి . ఒక వరం ప్రజలు నమ్మకంతో మిమ్మల్ని గెలిపించారని వారి ఆకాంక్షకు అనుగుణంగా పని చేసి గ్రామాలను అభివ ృద్ధి పథంలో తీసుకువెళ్లాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులకు సూచనలు చేశారు సత్తుపల్లి మండల పరిధిలోని పాకల గూడెం తన వ్యవసాయ క్షేత్రంలో సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను లిమంత్రి తుమ్మలలి ఘనంగా సన్మానించారు మీ గ్రామాల అభివ ృద్ధి విషయంలో ప్రభుత్వపరంగా ఎలాంటి నిధులు కావాలన్నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తనకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి నియోజకవర్గం అభివ ృద్ధిలో ముందు ఉండాలని అది తన ఆకాంక్ష కోరిక అని లిమంత్రి తుమ్మలలి తెలిపారు ప్రజల మనలను పొందుతే సుదీరెకాలం రాజకీయాల్లో మనుగడ ఉంటుందని అభివ ృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని లిమంత్రి తుమ్మలలి తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో పాటు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు

# అకాడమిక్ హైట్స్‌లో "పెసా పైలం"పై అవగాహన



ఉప్పల్, డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర): ఆరు వారాల సైబర్ నేర అవగాహన కార్యక్రమం "మోసాలకు ఫుల్ స్టాప్" లో భాగంగా మూడవ వారపు "పెసా పైలం" అంశంపై నాచారంలోని అకాడమిక్ హైట్స్ పాఠశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఇన్‌స్పెక్టర్ కే. ధనంజయ, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే. మైబెల్లి, సైబర్ వారియర్స్, బ్లూ కోల్ట్స్ టీమ్ శశిధర్, జగన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డిజిటల్ పెట్టుబడులు, లోన్ మోసాలు, గిఫ్ట్ మోసాలు, ప్రకటనల మోసాలు, రివార్డ్ పాయింట్ల మోసాలు వంటి సైబర్ మోసాలపై అవగాహన కల్పించబడింది. సమస్యలు వెంటనే 1930 జాతీయ సైబర్ నేర సహాయ కేంద్రానికి ఫోన్ ద్వారా తెలపడం, గోల్డెన్ అవర్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. చివరగా విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన ప్రమాణ స్వీకారం చేశారు.

# అధికారుల సమన్వయం తో గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, అన్ని స్థాయిల అధికారులను, సిబ్బందిని అభినందించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు అందరు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిబంధనల కచ్చితమైన అమలు ఎన్నికల విజయానికి దోహదపడ్డాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, విజయవంతంగా నిర్వహించినందుకు గాను జిల్లా అధికారులు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి

సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు2025 మూడు దశల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తైన సందరరేగా, కలెక్టర్ కు పుష్పగుఛరే అందజేసి క ృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, జెడ్ పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపివో రఘువరన్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, శిక్షణ అదనపు కలెక్టర్ కన్నం హరిణి, జిల్లా అధికారులు మదన్ మోహన్, రేవంత్, కలెక్టరేట్ ఏవో హకీం, కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో బారి మోసానికి పన్నాగం వేసిన సైబర్ నేరగాళ్లు వెంటనే స్పందించి బాధితుడి నుండి 18 లక్షల రూపాయలు బదిలీ కాకుండా కాపాడిన నల్లగొండ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసు సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలి సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ

నల్గొండ జిల్లా బ్యూరో డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర): డిజిటల్ అరెస్ట్ అంటూ బెదిరింపులకు గురి చేస్తూ 18 లక్షల రూపాయలు తమ అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయాలి లేదంటే మిమ్మల్ని అరెస్ట్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేసిన కేసును నలగొండ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించి బాధితుని వద్ద నుండి 18 లక్షల రూపాయలు బదిలీ కాకుండా కాపాడడం జరిగింది.వివరాల్లోకి వెళ్తే నల్లగొండ పట్టణానికి చెందిన రిటైర్ టీచర్ పుచ్చకాయల దేవేందర్ రెడ్డి పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త సిమ్ తీసుకుని అతనికి ఫోన్ కాల్ చేసి బెంగళూరులో అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తూ మిమ్మలిని అరెస్ట్ చేస్తున్నట్లు బెదిరిస్తారు. మీరు అరెస్ట్ కాకుండా ఉండాలంటే మేమిచ్చిన అకౌంట్ నెంబర్కు వెంటనే రూ.18 లక్షలు డిపాజిట్ చేయాలి అంటూ డిమాండ్ చేస్తారు.వీరి బెదిరింపులకు భయపడి బాధితుడు ప్రకాశం బజార్లోని ఎస్బీఐ బ్యాంకుకి వెళ్లి రూ.18 లక్షలు డిపాజిట్ చేయాలని మేనేజర్ ను



కోరడంతో అనుమానం వచ్చిన మేనేజర్ వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చింది. తక్షణమే సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్ఐ విషు?కుమార్, సిబ్బంది అక్కడికి చేరుకొని దేవేందర్ రెడ్డిని విచారించగ జరిగిన సంఘటన తెలపగా అతనికి వచ్చిన ఫోన్ కాల్ లిస్ట్‌ను పరిశీలించి సైబర్ నేరగాళ్లకు తిరిగి కాల్ చేసి ప్రశ్నించగా తడపడుతూ వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డియస్పి గారు మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రభుత్వ సంస్థలు లేదా అధికారులు గాని బెదిరించటం, భయపెట్టడం చేయరు. వీడియో కాల్స్ ద్వారా అరెస్టులు చేయరు. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.అటువంటి కాల్స్ వస్తే నమ్మకుండా వెంటనే %ఞఞ.ఎఎవతీఎతీఅఎవ.ద్రశీఙ.అఅ% నందు లేదా 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి రిపోర్ట్ చేయాలని సూచించారు.సకాలంలో స్పందించి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడిన నల్లగొండ సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్సై విషు?, హెడ్ కానిస్టేబుల్ రియాజ్, కానిస్టేబుల్ మోక్షిద్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఎమ్మెస్ అగర్వాల్ ఫౌండ్రీస్ యాజమాన్యం తీరు దుర్మార్గం

హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర )చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న యాజమాన్యం మ ృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారమివ్వాలి పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతుంటే కార్మికమంత్రికి పట్టదా ప్రమాద స్థలం సందర్శనకు అంగీకరించని యాజమాన్యం కార్మికులకు న్యాయం జరిగే వరకు యాజమాన్యాన్ని వదిలిపెట్టం సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్యమెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగయపల్లి గ్రామంలోని ఎమ్మెస్ అగర్వాల్ ఫౌండ్రీస్ పరిశ్రమ యాజమాన్యం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నదని, కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పరిశ్రమ యాజమాన్యాన్ని శిక్షించే వరకు ఉద్యమం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉ పాధ్యక్షులు ఎస్.వీరయ్య తెలిపారు. ఈరోజు సీఐటీయూ రాష్ట్ర ప్రతినిధి బ ృందం పరిశ్రమను సందర్శించి గేటు బయట కార్మికులతో మాట్లాడింది. పరిశ్రమ గేట్ ఎదుట ధర్నా నిర్వహించి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. పరిశ్రమలో ప్రమాద స్థలాన్ని సందర్శించడానికి యాజమాన్యం నిరాకరించడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. అన్నీ సక్రమంగా ఉంటే ప్రమాద స్థలాన్ని ఎందుకు సందర్శించనీయడం లేదని ప్రశ్నించారు.యాజమాన్యం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, ప్రమాదం జరిగి ఇద్దరు కార్మికులు చనిపోయినా ఏమాత్రం సంబంధం లేనట్టు పరిశ్రమలో ఉత్పత్తి యధేఛగా చేస్తున్నదని, కార్మికుల ప్రాణాల కంటే లాభాలే ముఖ్యమా అని ప్రశ్నించారుప్రమాద వివరాలు చెప్పడానికి యాజమాన్యానికి ఎందుకు అంత భయమన్నారు.ప్రమాదంపై కార్మిక శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదని, వారు యాజమాన్యం కోసం పని చేస్తున్నారా? లేక కార్మికుల సంక్షేమనికి ఉన్నారా అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఎంత మందికి గాయాలు అయ్యాయో ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ నుంచి సుమారు 1500 మంది వలస కార్మికులు పరిశ్రమలో పనిచేస్తున్నారన్నారు.మ ృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారమివ్వాలి కంపెనీ యాజమాన్యం కార్మికులను కనీసం మనుషులుగా కూడా చూడటం లేదని, కనీస వేతనం అమలు చేయకుండా కార్మికులతో యాజమాన్యం వెట్టిచాకిరీ చేయిస్తున్నదని తెలిపారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా వారి శ్రమను దోచుకునే హక్కు యాజమాన్యానికి ఎక్కడిదన్నారు. అగర్వాల్ పరిశ్రమ లో పని చేస్తున్న కార్మికులతో పాటు మ ృతిచెందిన కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ సీఐటీయూ పోరాడుతుందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, సీఐటీయూ రాష్ట్ర ఉ పాధ్యక్షులు వీఎస్ రావు, జిల్లా అధ్యక్షులు బాలమణి, కార్యదర్శి ఏ.మల్లేశం, ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి, కోశాధికారి నర్సమ్మ, సహాయ కార్యదర్శులు సంతోష్, అసిఫ్, యూఈఈయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గుడాల రవీంద్ర ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు 'పవర్' పరేషాన్

## పంచాయతీలకు 'పవర్' పరేషాన్



హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)'భారతదేశ ఆత్మ దాని గ్రామాల్లోనే నివసిస్తుంది అన్నారు జాతిపిత మహాత్మాగాంధీ ఏ వ్యవస్థకైనా ఆర్థిక మూలాలు బలంగా ఉంటేనే అది బలంగా ఉ ంటుంది. క్షీణిస్తే ఆ వ్యవస్థ మనుగడకే ప్రమాదం. రాష్ట్రంలో మూడు దశల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఈ నెల పదిహేడుతో పూర్తయ్యాయి. ఇక పాలకవర్గాల ప్రమాణస్వీకారం వారంలోపే జరిగే అవకాశముందిగత సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి నిధుల కోసం అష్టకష్టాలు పడ్డారు. చాలామంది ప్రతిష్ట కోసం, మరికొంత మంది గ్రామస్తుల ఒత్తిడి మేరకు పంచాయతీలో నిధులు లేకున్నా పనులు మాత్రం వాస్తవం. దీనికోసం చాలామంది సర్పంచులు అప్పుల పాలవడం, వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి ఘటనలు బాధాకరంఅప్పులు తీర్చలేక ఇంకొంతమంది హైదరాబాద్‌లాంటి పట్టణాలకు వలసవెళ్లి వాచ్‌మెన్‌లుగా పనిచేస్తున్న పరిస్థితి దాపురించింది. రావాల్సిన బిల్లులు దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయలు ఉన్నాయంటే మాటలు కాదు.అయితే ఇటీవల జరిగిన జీపీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులకు అరకొర నిధులు, పెండింగ్ బిల్లులు స్వాగతం పలుకుతున్నాయి.గ్రామ పాలనకు ఆధారం స్థానిక సంస్థలు. గ్రామపంచాయతీ వ్యవస్థ భారత దేశ ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు. 1992వ సంవత్సరం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 243 వలన గ్రామపంచాయతీ వ్యవస్థ ఏర్పడింది. గ్రామం ఒక యూనిట్ గా నవ ప్రజాస్వామ్యానికి అడుగులు పడ్డాయి. గ్రామాల అభివ ృద్ధికి సంబంధించిన కీలకమైన ప్రాథమిక 23 అంశాలు రాజ్యాంగంలో 12వ షెడ్యూల్‌లో ఉంచబడ్డాయి. రాష్ట్రంలో 12,760 గ్రామపంచాయతీలు, 567 మండల ప్రజాపరిషత్తులు, 31 జిల్లాల ప్రజాపరిషత్తులు ఉన్నాయి. ఈ స్థానిక సంస్థలకు పదిహేనవ ఆర్థిక సంఘం నిధుల కీలకం. అయితే కేంద్రం నుంచి రావాల్సిన రూ.3500 కోట్ల నిధులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. దీని వలన పంచాయతీలకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదు. పరిస్థితి ఇలా ఉంటే విద్యుత్ నియంత్రణ మండలి, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు గ్రామ స్వరాజ్యానికి గొడ్డలి పెట్టులా మారాయి. విద్యుత్ మండలి విధించిన విధంగా 2025-26 సంవత్సర ధరల ప్రణాళిక ప్రజాస్వామ్యవాదులను, స్థానిక సంస్థలను, రాష్ట్ర ప్రజలను విస్మయపరిచింది.స్థానికమైన గ్రామపంచాయతీలో సంస్థ ఏర్పాటుచేసిన స్ట్రీట్ లైట్ (వీధిదీపాల)కు వినియోగించే విద్యుత్ చార్జీలు యూనిట్‌కు ఏడు రూపాయల పది పైసలు, గ్రామీణ అవసరాల కోసం వినియోగించే పంపుల విద్యుత్ యూనిట్‌కు ఆరు రూపాయల చొప్పున గ్రామపంచాయతీ నిధుల నుంచి వసూలు చేస్తున్నారు. ఇవి ప్రజల కనీస సౌకర్యాలు. వాణిజ్య అవసరాలకు ఉపయోగించే విద్యుత్ ధరలను వీటికి విధించడం అన్యాయం. దీనివలన చాలా గ్రామపంచాయతీ వ్యవ స్థలు ఆర్థికంగా చితికి పోతున్నాయి. ప్రతి పంచాయతీ సగటున నెలకి రూ.25వేలు, పెద్ద పంచాయతీలైతే 50 వేలు, అలాగే ప్రతి మున్సిపాలిటీ నెలకు లక్షల్లో విద్యుత్ చెల్లించాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇంత పెద్దమొత్తం విద్యుత్ బిల్లులే కడితే ఇక గ్రామ పరిపాలన ఎలా సాధ్యం?స్థానిక సంస్థలకు వచ్చే నిధులలో సింహభాగం కేవలం విద్యుత్ కొనుగోలుకే గ్రామ పంచాయతీలు చెల్లిస్తున్నాయి. దీనివలన నిధుల కొరత ఏర్పడి గ్రామపాలన అస్తవ్యస్తంగా మారిపోతుంది.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం గ ృహజ్యోతి, వ్యవసాయ పంపులకు ఉచిత విద్యుత్తు పథకాలను అందజేస్తున్న మని గొప్పలు చెబుతున్నా, మరోవైపు దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీల ప్రజల ప్రాథమిక, అత్యవసర సేవపై అధిక విద్యుత్ ధరలను విధిస్తూ స్థానిక సంస్థల ఆర్థిక వ్యవస్థను నడ్డివిరచడం బాధాకరం. విద్యుత్ బిల్లులు స్థానిక సంస్థల స్వయం అభివృద్ధికి అవసరమైన అవసరాలకు షరాఘటంగా మారాయి. మరి దీనికి ప్రత్యామ్నాయం లేదా అంటే సర్కార్ ఆ దిశగా ఆలోచించడం లేదు.ప్రతి జీపీ వాటి జనాభా విద్యుత్ వినియోగాల ఆధారంగా యాభై వంద నుండి కిలోవాట్ల సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పరిచితే, రాష్ట్రవ్యాప్తంగా 700 నుండి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ అందుబాటులోకి వస్తుంది. పర్యావరణ పరిరక్షణ, రాష్ట్ర విద్యుత్ భద్రత ఏర్పడటమే కాక స్థానిక సంస్థల ఆర్థిక పరిపుష్టి ఏర్పడుతుంది. కేవలం మూడు నుంచి నాలుగు వేల కోట్ల రూపాయల పెట్టుబడితో భవిష్యత్ తరాలకు వెలుగు నింపే అవకాశం ఉంది. ఈ దిశగా అడుగులు వేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతైనా ఉంది.

# బీహార్ సీఎం నితీష్ క్షమాపణ చెప్పి,రాజీనామా చేయాలి

## హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్



ఖమ్మం , డిసెంబర్ 19 ( విజన్ ఆంధ్ర ) బీహార్ ముఖ్యమంత్రి నితీష్ ఇటీవల బీహార్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ముస్లిం మహిళ వైద్యురాలి హిజాబ్ లాగడ మ నే చర్య హీనం , అనైతికం , రాజ్యాంగ విరుద్ధం , మత మనోభావాలతో పాటు మగువల అభిజాత్యానికి మన ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి వేటు వంటిదని , ముఖ్యమంత్రి నితీష్ ఆ వైద్యురాలికి క్షమాపణ చెప్పడంతో పాటు వెంటనే రాజీనామా చేయాలని అవామే హింద్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భారతదేశం ప్రజాస్వామిక దేశమని ఇక్కడ రాజ్యాంగం అన్నీ మతాల వారికి , వారి , వారి మత ఆచారాలతో పాటు వేషధారణ పట్ల స్వేఛ్ఛ కల్పించిందని తెలిపారు. ఈ విషయం ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కు తెలియదా అంటూ ప్రశ్నించారు. వయసు పెరగటం వల్ల ఆయనకు మతి భ్రహ్మణ కలిగినట్లుంది లేదా భారతీయ జనతా పార్టీతో అంట కాగడంతో హిందూ ముస్లిం అనే వివక్షత జాడ్యం ఇంజెక్ట్ అయినట్లు అనిపిస్తోందని ఆరోపించారు. గత 11 సంవత్సరాల నుండి బీజేపీ తా ను పాలిస్తున్న రాష్ట్రాలలో హిందూ ముస్లిం అనే వివక్షతను ఏ విధంగా పోషించిందో ఒక ప్రత్యేక వర్గంపై అనేక రకాల పీడన ఏ విధంగా చేస్తుందో ... అలాంటి వాటికి సీఎం నితీష్ కుమార్ ప్రభావితం అయినా ,లేకున్నా , వయసు పెరిగినప్పటికీ సామర్థ్యం ఉన్నప్పటికీ ... హిజాబ్ లాగటం అనే చర్య మాత్రం క్షమించరానిదని వెంటనే బహిరంగంగా బీహార్ సీఎం నితీష్ క్షమాపణలు చెప్పటంతో పాటు రాజీనామా చేయాలని అవామే హింద్ వెలేఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ డిమాండ్ చేశారు. త్వరలో ఈ విషయంపై అన్ని వర్గాలతో చర్చించి , ఖమ్మం నగరంలో మహిళల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన తలపెట్టనున్నట్లు ప్రకటించారు

# తెలంగాణ అభ్యర్థుల నిజాయతీకి ప్రాధాన్యత ఇవ్వాలి: రాష్ట్రపతి


హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)బిప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో అభ్యర్థుల నైపుణ్యాల కంటే ముందు వారి నిజాయతీ, సమగ్రతకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు.బిఈ రెండు లక్షణాల విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె అన్నారు. తెలంగాణ(%Telangana%) పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి ముఖ్య ప్రసంగం చేశారు. రాష్ట్రపతి మాట్లాడుతూ, అభ్యర్థుల్లో నైపుణ్యాలు లోపిస్తే శిక్షణ ద్వారా మెరుగుపరచవచ్చని, కానీ నిజాయతీ, చిత్తశుద్ధి లేకపోతే పరిపాలన వ్యవస్థ తీవ్ర సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అందుకే నియామక ప్రక్రియలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ సేవలోకి వచ్చే యువత సమాజంలోని అట్టడుగు, బలహీన వర్గాల అభివ ృద్ధికి అంకితభావంతో పనిచేయాలనే భావన కలిగి ఉండాలని ఆకాంక్షించారు.మహిళల పట్ల సున్నిత ద ృష్టి అవసరంబిప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, సమస్యల పట్ల సివిల్ సర్వెంట్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్రపతి అన్నారు. అభ్యర్థుల్లో జెండర్ సెన్సిటైజేషన్‌ను పెంపొందించేలా పీఎస్‌సీలు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలా చేస్తే ప్రభుత్వ పథకాలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయని ఆమె అభిప్రాయపడ్డారు.బినిష్పాక్షికత, స్థిరత్వం, నిరంతరత వంటి లక్షణాలు ప్రభుత్వ పాలనకు అందించేది శాశ్వత కార్యనిర్వాహక వర్గమేనని(Telangana) ఆమె పేర్కొన్నారు. ఈ కీలక బాధ్యతగల అధికారులను ఎంపిక చేసే బాధ్యత పబ్లిక్ సర్వీస్ కమిషన్లదేనని గుర్తు చేశారు. మారుతున్న సాంకేతిక పరిణామాలను దృష్టిలో ఉంచుకొని నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయాలని రాష్ట్రపతి సూచించారు. 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించడంలో పీఎస్‌సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిషు? దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీర్ జోషి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోని అతి పెద్ద దాన కేంద్రమైన హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ సంస్థ రామచంద్ర మిషన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)ప్రపంచంలోని అతి పెద్ద దాన కేంద్రమైన హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ సంస్థ రామచంద్ర మిషన్ చేకూరు మండలం గ్లోబల్ గైడ్ గ్లోబల్ క్రైట్ కమలేష్ డ్డి పటేల్ దాజి చే నిర్వహించబడుతున్న ప్రపంచ ధ్యాన దినోత్సవం 21 -12 -25 న రాత్రి 8 గంటలకు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది శాంతి కరుణ మరియు ఐక్యత కోసం లక్షలాదిమంది హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం ద్వారా ఆన్లైన్లో ఏకమవుతున్నారు ఒకే ప్రపంచం ఒకే హృదయం అంటూ లక్షలాదిమంది ప్రపంచ శాంతి కోసం ఏకమవుతున్నారు దానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశ సంఘాలు తో జిల్లా హాట్ ఫుల్నే సంస్థ ప్రతినిధులు మాజేటి భానుమతి శిరీష పద్మ నగేష్ పావని తదితరులు పాల్గొన్నారు 21వ తేదీ రాత్రి 8 గంటలకు యూట్యూబ్ లింకులు ఈ క్రింది స్కానర్ ద్వారా రిజిస్టర్ చేసుకుని అందరూ ధ్యానంలో పాల్గొనమని కోరడం జరిగింది. ప్రతి ఒక్కరూ ధ్యానము దాని విశిష్టత గురించి ఎంతో కొంత తెలిసిన వారి ఆ ధ్యానం యొక్క అనుభూతి పొందమని ఈ కింది లింకు ద్వారా రిజిస్టర్ చేసుకోమని కోరడం జరుగుతుంది.

# జీవీకే ఈఎమ్ఆర్ఐ 108 అత్యవసర సేవలు మరియు 102 అమ్మఒడి సేవలు పట్ల జీల్లా వైద్య అధికారి సమీక్ష సమావేశం



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): డిసెంబర్ 19 108 అత్యవసర సేవలు మరియు 102 అమ్మఒడి సేవలు జిల్లా అధికారిగా షేక్ జాన్ షాహిద్ భాద్యతలు స్వీకరించారు.అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా వైద్య అధికారినిమర్యాదపూర్వకంగా కలిసారూ. 108 అత్యవసర సేవలు మరియు 102 అమ్మఒడి సేవలు పట్ల జీల్లా వైద్య అధికారి సమీక్ష సమావేశం నిర్వహించి అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చెప్పట్టిన ఈ పథకాలను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళందుకు క ృషిచేయాలని, అత్యవసర పరిస్థితుల్లోప్రజలకుసేవల ందించాలని తెలిపారు. జిల్లాలో 19 అత్యవసర 108 అంబులెన్సు సేవలు, 14 అమ్మఒడి సేవలు 102 వాహన సేవలు సేవలు నిరంతరం ప్రజలకూ సేవలు అందిస్తేన్నాయని తెలిపారు.ప్రజలుఈసేవలనుసద్వినియోగం చేసుకోవాలని మరియు ఆశ వర్కర్లు ఈ సేవలను ప్రజలకుచేరువలోతీసుకెళ్లాటం లో ప్రధాన పాత్ర పోషించి, మాత శిసు మరణాలను తగ్గిచేందుకు క ృషిచేయాలనీ కోరారు. అత్యవసర పరిస్థితి ఎక్కడ జరిగిన కానీ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే స్పందించాలని 108, 102 సిబ్బందికి తెలిపారు.

## నాగారం ఉప సర్పంచ్ గా శ్రీనివాస్



కమాన్ పూర్, . కమాన్ పూర్ మండలం నా గారఉప సర్పం చ్ గా వో డ్నాల శ్రీనివాస్ ఏకగ్రీవం గాఎన్నిక య్యారు.నాగారం గ్రామంలోని గ్రామపం చాయతీలో ప్రత్యేక సమావేశాన్ని ఎంపీడీవో రిటర్నింగ్ ఆఫీసర్ సాదినేని ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ పోనగంటి కుమార్ వార్డు సభ్యులు గడ్డి సతీష్ ఇటవేన శైలజ పోగుల లక్ష్మణ్ చిగురు రవి సాగి యుగంధర్ రావు బొంకూరి సురేష్ చిప్పకుర్తి కొమరమ్మ బత్తిని నాగమణి హాజరయ్యారు. వడ్నాల శ్రీనివాస్ ఉప సర్పంచ్ గా బొంకూరి సురేష్ ప్రతిపాదించగా తాగి యుగంధర్ రావు బలపరిచారు. ఒకే ఒకే నామినేషన్ దాఖలు కావడంతో వడ్నాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటైనింగ్ అధికారి సాదినేని ప్రియాంక తెలిపారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా అల్లి రామ్మోహా న్ వ్యవహరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ండా ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్ట నివారణ

**- ఈనెల 22 వ తేదీన విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలి**

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృషా రావు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర)ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృషా?రావు అన్నారు.శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష? రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు



వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు అన్ని శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు.ఈ వీడియో కానారేన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పించామని చెప్పారు. గత వర్షాకాలం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించాయని తెలిపారు. ముందస్తు అప్రమత్తత, స్పష్టమైన ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహకారం తో ఎటువంటి నష్టాలు లేకుండా వరదలను ఎదుర్కొన్నామని వివరించారు. మున్ముందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సిద్ధంగా ఉన్నామని అన్నారు. కామారెడ్డి జీఆర్ కాలనీ మరియు కామారెడ్డి పెద్ద చెరువులో ప్రత్యక్షంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. సంబంధిత అన్ని శాఖలు పూర్తి స్థాయిలో పాల్గొని, సమన్వయంతో వ్యాయామాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గారు ఆదేశించారు ఈ వీడియో కానారేన్స్ సమావేశంలో పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ, పశుసంవర్ధక శాఖ, సాగునీటి శాఖ, పిహెచ్ఎమ్ఈడీ, పంచాయతీరాజ్, టీజీఎన్పీడీసీఎల్, పోలీస్ శాఖ, రవాణా శాఖ, ఆర్డీవో, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖల అధికారులు హాజరయ్యారు.

# పరీక్ష కాలంలో పంచ సూత్రాలు పాటిస్తే, విజయం మీదే

### టీచర్ , మోటివేషనల్ స్పీకర్ , డిప్లమా ఇన్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ సభ్యులు రావిరాల బుచ్చయ్య

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)మరికొద్ది కాలంలో ప్రారంభం అయ్యే పరీక్షలకు లక్షలాదిమంది విద్యార్థులు సిద్ధమవుతున్నారు ముఖ్యంగా పదవ తరగతి , ఇంటర్ , డిగ్రీ విద్యార్థులు ఈ పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసి మంచి మార్కులు సాధించాలంటే పక్కా ప్రణాళిక , వ్యూహం , స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడు మాత్రమే పరీక్షలను సమర్థవంతంగా వ్రాయగలరు . పరీక్షలో విజయం సాధించాలంటే ప్రధానంగా ఐదు అంశాలపై అవగాహన ఉండాలి దీనినే " పంచ సూత్రాలు " అంటారు . పంచ సూత్రాల విధానాన్ని ఎంచుకొని సమర్థవంతంగా పరీక్షలను ఢీకొనవచ్చు 1.సమయము , 2.ప్రణాళిక , 3.భయం మానసిక ఆందోళన , మానసిక ఒత్తిడి , 4.ఆత్మవిశ్వాసం , 5.ఏకాగ్రత అంశాలపై విద్యార్థులు దృష్టి సారించాలి . పరీక్షల సమయం దగ్గర పడుతున్న కొలది విద్యార్థుల్లో భయము , ఆందోళన , కంగారు కలుగుతుంది . దీనిని అధిగమించటానికి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది . సిలబస్ కు సంబంధించిన నోట్స్ , మనకు ఎంత సమయం ఉంది అనే విషయాన్ని గుర్తుతెచ్చుకొని ఒక ప్రణాళిక ప్రకారం రోజు నిర్దిష్ట సమయంలో సిలబస్ సంబంధించిన క్వశ్చన్ అండ్ ఆన్సర్స్ మరియు ప్రీవియస్ కు సంబంధించిన మోడల్ క్వశ్చన్ పేపర్స్ , ప్రశ్నల సరళిని గమనించి షార్ట్ నోట్స్ ప్రిపేర్ చేసుకోవడం మంచిది . కొన్ని సబ్జెక్టులు చాలా కఠినంగా ఉంటాయి . కొన్ని సబ్జెక్టులు చదవంగానే అర్థమవుతాయి కాబట్టి ముందుగా బాగా హార్డ్ గా ఉన్న సబ్జెక్టు ముందుగా ప్రిపేర్ కావాలి ఎక్కువ సమయం కేటాయించాలి . కొన్ని సబ్జెక్టులు చాలా కఠినంగా ఉన్నప్పటికీ వాటి ఆన్సర్లను గుర్తు పెట్టుకోవడానికి కొన్ని సూచనలు పాటించాలి . ముఖ్యంగా ఎంత పెద్ద ఆన్సర్ అయినప్పటికీ దానిని మనము సొంత వాక్యాలతో నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి , మిత్రులతో , క్లాస్మేట్స్ తో డిస్కషన్ చేస్తే ఆ జవాబులు బాగా గుర్తుండి పరీక్షలో మంచిగా జవాబులు రాయగలుగుతారు . విద్యార్థులు పరీక్షల సమయం దగ్గర పడుతున్న కొలది నిరంతరం చదువుతూ ఉండాలి కానీ అది అంతా మంచిది కాదు ఒక సబ్జెక్టుకి ఇంకొక సబ్జెక్టుకి మధ్య గ్యాప్ ఇవ్వకుండా చదివినట్లయితే బోర్ ఫీలింగు , అలసట అనేది తగ్గుతుంది . మరియు ఒక కఠిన తరమైన సబ్జెక్టు చదివిన తర్వాత మరలా ఇంకొకటి కఠిన తరమైన సబ్జెక్టు చదివినట్లయితే విద్యార్థుల్లో మానసి అలసట ఏర్పడుతుంది . కాబట్టి నిరంతరము చదవటం మంచిది కాదు తక్కువ సమయంలో ఎక్కువ ప్రశ్నలు జవాబులు చదివే విధంగా ప్రణాళికను ఏర్పాటు



చేసుకోవాలి ముఖ్యంగా ప్రీవియస్ క్వశ్చన్ పేపర్లు మరియు వాటి సరళి మరియు వాటి యొక్క ఆన్సర్లను పరిశీలించినట్లయితే కొంతవరకు మనకు అవగాహన అవుతుంది . వాటిని అవగాహన చేసుకుని దాని ప్రకారము ఒక ప్రణాళిక పద్ధతి ప్రకారము చదివినట్లయితే విజయం సాధించగలుగుతాం . చాలామంది విద్యార్థులు పరీక్షల సమయం దగ్గర పడుతున్న కొద్దీ నిద్ర ఆహారం బంద్ చేసి 24 గంటలు నైట్ హాల్ట్ చేసి చదవటం జరుగుతుంది . దీనివలన ఆరోగ్యం దెబ్బతినటం జరుగుతుంది , పరీక్షలు సరిగా రాయలేకపోవచ్చు . కాబట్టి విద్యార్థులు అందరూ నిర్దిష్ట సమయంలో మాత్రమే చదువుకోవాలి నిరంతరం చదువుకోవాల్సిన అవసరం లేదు చదివిన అంశాలన్ని గుర్తుండే విధంగా ప్రణాళిక చేసుకుంటే అప్పుడు మాత్రమే పరీక్షలలో సమర్థవంతంగా జవాబు రాయగలుగుతారు . ఎంత సమయం చదివినాము కాదు ఎంత కంటెంట్ గుర్తుంది ఎన్ని జవాబులు మనకు గుర్తు పెట్టుకున్నాము ఎన్ని జవాబులు పరీక్షల్లో సమర్థవంతంగా రాయగలుగుతాము అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి . దీని కొరకు ఎస్.డి.ఆర్. స్ట్రాటజీ ని పాటించాలిఅనగా ఎవరికోసమో , ఎవరి కొరకు , ఎవరి ఒత్తిడి లేకుండా , తనంతట తానే నిర్దిష్ట సమయం కేటాయించి ప్రిపేర్ కావలసి ఉంటుంది . అప్పుడు మాత్రమే విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించగలుగుతారు . ప్రస్తుతం చాలామంది విద్యార్థులు పరీక్షలు దగ్గర పడుతున్న కొలది తమ శైలిని మార్చుకోకుండా ఎక్కువ సమయము మొబైలు , టీవీ , గేమ్స్ కి , ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుంది . దీనివలన విద్యార్థులు పరీక్షలు చక్కగా రాయలేరని గమనించాలి కాబట్టి విద్యార్థులందరూ స్వీయ నియంత్రణ కలిగి , ఒక క్రమ పద్ధతిలో , ఒక క్రమశిక్షణతో , చదవగలిగితే ఆ విద్యార్థులకు పరీక్షల్లో విజయం ఉంటుంది చాలామంది విద్యార్థులు పరీక్షలు దగ్గరకు వస్తున్న కొలది ఆందోళన భయం పెరుగుతుంది . దీనికి కారణం పరీక్షలో ప్రశ్నలు ఎలా వస్తాయో చదివిన ప్రశ్నలు వస్తాయా , రావా , మంచి మార్కులు రాకపోతే తల్లిదండ్రుల వద్ద , మిత్రుల వద్ద తమ ఇమేజ్ తగ్గిపోతుందని మనసులో భయం తో చదవడం జరుగుతుంది . దీనివల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి ముఖ్యంగా భయం ఆందోళన ఉంటే సరిగ్గా చదవలేము రాయలేము చదివిన అంశాలు గుర్తు ఉండకపోవచ్చు కావున ప్రతి విద్యార్థి తక్షణమే తమ మనసులో ఉన్న భయాన్ని తొలగించుకోవాలి దాదాపు సంవత్సరం పాటు పాఠశాల కళాశాలలో టీచర్లు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని నోట్స్ తయారు చేసుకొని ఇంటర్నల్ ఎగ్జామ్స్ రాసి కూడా వార్షిక పరీక్షలు అంటే చాలామంది విద్యార్థులలో ఆందోళన భయము కనిపిస్తుంది మొదటిగా విద్యార్థులు తమ మనసులోనే ఉన్న భయాన్ని తొలగించుకోవాలి వార్షిక పరీక్షలు కూడా మామూలు పరీక్షలు అని ఆలోచనకు రావాలి పరీక్షలు అంటే ఒక పండగ వాతావరణం పరీక్షలు అంటే ఒక పండగ , పండగ రోజు మన%ీ% ఏ విధంగా ఏ విధానాలు పాటిస్తాము ఎంత సంతోషంగా ఉంటాము అలాగే పరీక్ష రోజులలో కూడా ఉండాలి . పరీక్షలు సమర్థవంతంగా ఎదుర్కోవటానికి పరీక్షల సమయంలో వ్యాయామము , మెడిటేషన్ , రిలాక్సేషన్ టెక్నిక్ , మరియు మంచి ఆహారము , నిద్ర కలిగి ఉండి , పెద్దలు మరియు ఉపాధ్యాయులు మీ మిత్రులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉంటే పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొని విజయం సాధించగలుగుతారు . చాలామంది విద్యార్థులలో ఏకాగ్రత అనేది లోపిస్తుంది ఏకాగ్రతతో చదివినట్లయితే బాగా గుర్తుంటుంది ఆత్మవిశ్వాసం పెరుగుతుంది . హార్డ్ వర్క్ కన్నా స్మార్ట్ వర్క్ కి మనం ప్రాధాన్యత ఇవ్వాలి ఎంత సమయం చదివినాము అన్నది కాకుండా ఎంత నేర్చుకున్నాము ఎన్ని ప్రశ్నలకు జవాబు రాయగలుగుతాము అనే విషయాన్ని తెలుసుకోవాలి . చాలామంది విద్యార్థుల్లో పరీక్షల అంటే భయాన్ని భావిస్తున్నారు ఓటమి అనేది నిరంతపోతున్నది ఆత్మవిశ్వాసాన్ని ఆనేది సన్నగిల్లుతుంది ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొని ఏకాగ్రతతో చదివినట్లయితే మంచి మార్కులు ఉత్తీ?త సాధిస్తారు .

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ డా. శబరీష్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర):సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ చేపడుతున్న విస్తృత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే వివిధ రకాల ఆన్లైన్ మోసాలను సూచించే పోస్టర్లను జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని, ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వీడియో కాల్స్ చేయరని, అసలు డిజిటల్ అరెస్ట్ అనే వ్యవస్థే లేదని ప్రజలు గుర్తించాలన్నారు.అలాగే నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్స్, వెబ్సైట్లను రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పుతూ వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా లింకులు పంపి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.సైబర్ నేరస్తులు పన్నే మోసపూరిత ఉచ్చుకు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్లు లేదా లింకులు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా %www.cybercrime.gov.in% వెబ్సైట్లో ఫిర్యాదు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు తిరుపతి రావు, కృష్ణ కిషోర్, గండ్రతి మోహన్, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటే గిన్నిస్ వరల్డ్ రికార్డు కొట్టిన మైనారిటీ గురుకుల విద్యార్థిని అసియాను మంత్రి సురేఖ అభినందన



హన్మకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థిని మహమ్మద్ అసియా ఇటీవల చెన్నైలో జరిగిన కరాటే పోటీలో గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్న విషయం తెలియదంతో... రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, తన పర్యటనలో భాగంగా శుక్రవారం నరదు హన్మకొండ మైనారిటీ విద్యా సంస్థకు వెళ్లి అసియాను అభినందించారు. ఈ సందర్భంగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని అసియా, మంత్రి సురేఖకు చూపించి వివరాలు తెలిపారు. తమిళనాడులోని చెన్నై, అక్టోబర్? 5వ తారీఖున జరిగిన కరాటే పోటీ ప్రదర్శనలో సుమారు మూడు వేల మంది కరాటే ఛాంపియన్లతో 17 మంది సమన్వయకర్తల మధ్య కేవలం 863 మంది మాత్రమే క్వాలిఫై అయినట్టు తెలిపారు. అయితే, తెలంగాణకు సంబంధించిన అసియా మైనారిటీ గురుకుల విద్యా సంస్థలో చదువుతుండటం విశేషమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరింత శిఖరాలకు వెళ్లాలని ఆశీర్వదించారు. అందుకోసం ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదించాలని మంత్రి సురేఖ ఆమెకు సూచించారు.

## న్యాస్ కాబ్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ గుమ్మడి



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 18 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం గురువారం నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కొండూరి రవీందర్రావును మర్యాదపూర్వకంగా కలిశారు.. నూతనంగా ఎంపికైన గుండి గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశంను సాల్వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంకులో 41 సంవత్సరాలు అటెండర్ స్థాయి నుంచి మేనేజర్ స్థాయికి ఎదిగి నిరంతర సేవలు అందించి నిజాయితీ అంకితభావంతో బ్యాంకు అభివృద్ధికి నిజాయితీ విధేయత తో అందరి మన్ననలు గైకొని బ్యాంకు మేనేజర్ గా విరమణ పొందారు.అదేవిధంగా గ్రామంలో కూడా నిరంతర సేవలు అందించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కొనియాడారు. ఆయనతో పాటు బ్యాంకు సీఈవో సత్యనారాయణ జీఎం బి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయకుమార్ లను మర్యాద పూర్వకంగా కలిసిన డిఎంహెచ్ఓ



జగిత్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా నూతన వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధి కారిగా ఏ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించగా శుక్రవారం రోజున జిల్లా మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.వెంట ఎన్. శ్రీనివాస్ డిప్యూటీ డీఎంహెచ్ఓ. రవీందర్ డీపీవో, ఎన్ హెచ్ ఎం, తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇచ్చేది యోగ

## ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### వంజాకు లక్ష్మీనారాయణ

ఖమ్మం ఆర్ సి డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)ఉచితమైన ధ్యానం, యోగా ద్వారా అద్భుతమైన ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందవచ్చని ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ధ్యాన దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ధ్యానం, యోగ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆహ్వానించినట్లు తెలిపారు. డిసెంబర్ 21 సంవత్సరంలో అతి చిన్న పగలు, అతి పెద్ద రాత్రి కలిగిన రోజు అన్నారు. ఈ ప్రకృతి మార్పు మనకు అంతర్ముఖత, ఆత్మపరిశీలన, సమతుల్యత అనే విలువలను గుర్తు చేస్తుందన్నారు. ధ్యానం అనేది వేల సంవత్సరాల నాటి ప్రాచీన సాధన అని, ఇది మన మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఆలోచనలకు స్పష్టతనిస్తూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మనుషులు ఒత్తిడి, ఆందోళన, మానసిక అలసటతో బాధపడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ధ్యానం మనకు మనస్సు ప్రశాంతత, భావోద్వేగ నియంత్రణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అందిస్తుందన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకుని ప్రజల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, ధ్యాన ప్రాముఖ్యతను విస్తృతంగా చాటి చెప్పడ మన్నారు. ధ్యానం ఏ మతానికి, కులానికి, దేశానికి పరిమితం కాదని, ఇది సర్వమానవీయ సాధన అన్నారు. ప్రతిరోజూ కొద్ది



నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా మన ఆలోచనలు శుద్ధమవుతాయి, జీవితం పట్ల దృక్పథం మారుతుందన్నారు.డిసెంబర్ 21న అనేక సంఘాలు, ఆశ్రమాలు, విద్యాసంస్థలు ధ్యాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, ఉపన్యాసాలు నిర్వహిస్తాయన్నారు. వ్యక్తిగత శాంతి ద్వారా కుటుంబ శాంతి, సమాజ శాంతి, చివరకు ప్రపంచ శాంతి సాధ్యమవుతుందనే సందేశాన్ని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. నిజమైన శాంతి బయట కాదు %–% మన అంతరంగంలోనే ఉందన్నారు. ధ్యానం మనకు ఆ అంతరంగ శాంతిని చేరువ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని జీవన భాగంగా మార్చుకుంటే ఆరోగ్యవంతమైన, శాంతియుతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ బాబు నాయక్, కో-కన్వీనర్, పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ డైరెక్టర్ కాశిన ఆనంద్ ప్రసాద్, గురుదక్షిణ ఫౌండేషన్ సీతారామ భజన మండలి, రామచంద్ర మిషన్ పద్మశ్రీ ప్రభాకుమారి రమాదేవి, గోదాదేవి పిరమిడ్ నిర్వాహకులు జంజీరాల వెంకట రాములు, పతంజలి యోగ సెంటర్ కొదుమూరు సురేష్, సర్దార్ పటేల్ స్టేడియం మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు చావ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ లకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర):వరదలు, వరిశ్రమలలో సంభవించే ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధించి జిల్లాల్లో డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్సర్సైజ్లు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్డిఎంఏ) ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు, ఎన్డిఎంఏ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులకు వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కే. అనిల్ కుమార్లతో కలిసి ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు మాట్లాడుతూ, వాతావరణ మార్పుల కారణంగా తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసి ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయని, వీటివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరదల సమయంలో ప్రజలకు సకాలంలో సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.అలాగే పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పాటించాల్సిన ప్రామాణిక విధానాలు (ఎస్.ఓ.పి.) స్పష్టంగా రూపొందించుకోవాలని తెలిపారు. ప్రతి పరిశ్రమలో డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని అన్నారు.వరదలు సంభవించినప్పుడు జిల్లాలో తీసుకోవాల్సిన ముందస్తు మరియు తక్షణ చర్యలు, వరదల అంచనా విధానం, ముందస్తు హెచ్చరికల జారీ, కంట్రోల్ రూమ్ల ఏర్పాటు, పునరావాస కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారానికి చేపట్టాల్సిన ప్రణాళికలపై అధికారులు తగిన సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు మరియు పరిశ్రమలలో సంభవించే భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా మాక్ ఎక్సర్సైజ్లు నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్పీ తిరుపతి రావు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి, ఆర్ %&% బి ఈఈ భీముల నాయక్, సీపీఓ అశోక్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన ఆదిలాబాద్ డిసిసి డా నరేష్ జాదవ్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి క ృషా?రావు ని హైదరాబాదులోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసిన ఆదిలాబాద్ డీసీసీ డా నరేష్ జాదవ్ . ఈ సందర్భంగా ఆయన ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల గురించి చర్చించి ఆదిలాబాద్ జిల్లా లో పలు అభివ ృద్ధి కార్యక్రమాల గురించి, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల గురించి చర్చించారు. వారి తో పాటు ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ , మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి , నిర్మల్ మాజీ డిసిసి శ్రీహరిరావు , ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ శ్యాం నాయక్ , లోక భూమారెడ్డి ఉన్నారు.

## ప్యూర్ డైరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జైనథ్ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు ఘన సన్మానం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా విజయం సాధించిన...గడ్డం మమత జగదీశ్ రెడ్డి మరియు వార్డు మెంబర్ల ను పూల హారాలతో, శాలువాలతో ప్యూర్ డైరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి అన్సర్ ఘనంగా సన్మానం చేయటం జరిగింది... తన ప్రియ మిత్రుడు గడ్డం జగదీష్ రెడ్డి ఎన్నో సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఇప్పుడు వారి భార్య సర్పంచ్ గా గెలవడం జరిగింది ... ఈ సందర్భంగా జైనథ్ గ్రామ పంచాయతీ అభివ ృద్ధికి సహకరించాలని కోరటం జరిగింది అని ప్యూర్ డైరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇరానీ హైమత్ అన్నారు... ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ రాకేష్ సిబ్బంది శ్రీకాంత్ సుశీలు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఇచ్చోడ మోటార్స్ ఆధ్వర్యంలో ఇచ్చోడ మేజర్ సర్పంచ్ కొడప జలై జాకు కు సన్మానం....



ఇచ్చోడ ,డిసెంబర్ 19,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో గల హీరో ఇచ్చోడ మోటార్స్ ఆధ్వర్యంలో... ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా విజయం సాధించిన కొడప జలై జాకు ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మోటార్స్ మేనేజర్ మార అనిల్ రెడ్డి ,ప్రశాంత్ ,మరియు మాజీ ఐటీడీఏ డైరెక్టర్ తులసిరాం,బీసీ యువ నాయకుడు మహేందర్ తది తరులు పాల్గొన్నారు.

## కాణిపాకం లో పరిశుభ్రతపై తనిఖీలు నిర్వహించిన దేవస్థానం ఈవో, చైర్మన్



కాణిపాకం, డిశంబర్ 19 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం ఈవో పెంచల కిషోర్, దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ఆలయం పరిశు భ్రతపై తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది, పారిశుధ్యం పై ప్రత్యేక ద ృష్టి వహించాలని సూపర్వైజర్లకి సూచించారు, ఆలయం లోపల ఇటువంటి శుభ్రత లోపించిన చర్యలు తప్పవని సూచించారు, తరువాత ఆన్లైన్ సేవలపై భక్తులకు మరింత అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంకా అధిక కౌంటర్లను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



చిత్తూరు, డిశంబర్ 19 ( విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అంగన్వాడి కేంద్రంలోని పిల్లల సంరక్షణ, పౌష్టికాహారం అందించే విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. నియోజకవర్గంలోని 227 మంది అంగన్వాడీ కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన స్మార్ట్ ఫోన్లను శుక్రవారం ఎమ్మెల్యే వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ సేవలు అందించాలన్నారు. "బాల్య వివాహ రహిత భారత్" కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, సీడీపీవో శ్యామ్ సుగుణకుమారి, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు.మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సేవాబావంలో వైశులను ఆదర్శనంగా తీసుకోవాలి

**- మల్లం కనకవ్వ ఐలయ్య. కుకునూరు పల్లి సర్పంచ్**



సిద్దిపేట డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : గంగిశెట్టి శంకరయ్య జ్ఞాప కార్థంగా ఆయన కుమారుడు గంగి శెట్టి వీరేశలింగం సహకారంతో శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్ పల్లి గ్రామంలో మూడు వందల మందికి అన్నదాన కార్యక్రమాన్ని, కుకునూర్ పల్లి మండల వాసవి క్లబ్ కపుల్స్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చేపట్టినారు. ఈ కార్యక్రమానికి కుకునూర్ పల్లి నూతన సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య ముద్దిరాజ్, జిల్లా ఆర్యవైశ్య మహసభ మాజీ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్, వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు ఉప్పల పాండురంగం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనకవ్వ ఐలయ్య మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య రోజున వైశులు వారి పెద్దల గుర్తింపుగా, పేదలకు కడుపునిండా తిండి పెట్టడం ఎంతో ఆదర్శని యమైన దాని అన్నారు. ఇలాంటి సేవాబావమైన కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని అన్నారు.

# ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో... రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19,( విజన్ ఆంధ్ర) హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయం లో ఏఐటియుసి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ , వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యం.డి. యూసుఫ్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి విస్త ృత కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. నర్సింహా, వర్కింగ్ ప్రెసిడెంట్ హసీనా బేగం, మరియు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఏఐటియుసి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ పాల్గొని ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న శానిటేషన్ పేసెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలు వివరించి గత కార్యక్రమాల రిపోర్ట్ ను ప్రవేశ పెట్టారు. తదనంతరం అన్ని జిల్లాల నాయకులు మాట్లాడినానంతరం సమావేశలో తీర్మాణాలు ప్రవేశపెట్టడం జరిగింది.

సమావేశ తీర్మాణాలు.....

1) కార్మికుల జీతాలు సమాన పనికి సమానంగా పెంపుకై అతీత్వరలో చేపట్టడం కోసం కార్యాచరణ రూపొందించుకోవడం.
2) సంవత్సర సభ్యత్వల పెంపుదల
3) జనవరి ఆఖరి లోపు ఆసుపత్రుల జిల్లాల మహాసభలు నిర్వహించడం.
4) ఫిబ్రవరి నెలలో వరంగల్ లేదా హన్మకొండ లో జరిగే రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయుట.
5) భవిష్యత్తులో మిల్టెంట్ గా పోరాటాలు నిర్వహించడం.

ఈ సమావేశం లో పైన తెలిపిన నిర్ణయాలు నిర్ణయించడం జరిగింది.

# ప్రగతి నగర్ పార్కులో అక్రమ నిర్మాణాల తొలగింపునకు హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు

**- సర్వే నంబర్లు 178, 179లోని పార్కును పరిరక్షించాలని డిమాండ్ చేసిన ఆకుల సతీష్ టీమ్**







కుత్బుల్లాపూర్, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)బీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రగతి నగర్ ప్రాంతంలో, ప్రగతి స్కూల్‌కు ఆనుకొని ఉన్న ప్రభుత్వ పార్కులో అక్రమంగా నిర్మించిన మూడు గదులను వెంటనే తొలగించి, పార్కుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆకుల సతీష్ టీమ్ హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. ప్రగతి నగర్‌లోని సర్వే నంబర్లు 178, 179 పరిధిలో ఉన్న ఈ పార్కు ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివ ృద్ధి చెందాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అక్రమ నిర్మాణాల కారణంగా పార్కు విస్తీర?ం తగ్గుతూ, ప్రజల వినియోగానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు, వ ృద్ధులు, మహిళలు విశ్రాంతి తీసుకునే పచ్చని ప్రదేశంగా ఉన్న ఈ పార్కును కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆకుల సతీష్ టీమ్ స్పష్టం చేసింది. అక్రమ నిర్మాణాలను తొలగించి, పార్కు చుట్టూ పక్కా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, వాకింగ్ ట్రాక్, లైటింగ్, బెంచీలు, మొక్కల పెంపకం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి అక్రమ ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులను కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా అధికారులు త్వరలోనే పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆకుల సతీష్ టీమ్ తెలిపింది. ప్రజల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములను రక్షించడంలో తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

# పోరుమామిళ్ల లో ప్రజా దర్బార్ నిర్వహించిన రితీష్ రెడ్డి.




పోరుమామిళ్ల,డిసెంబర్ 19: (విజన్ ఆంధ్ర) ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా పోరుమామిళ్ల మండల కేంద్రంలో బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి,మాజీ శాసనసభ్యురాలు కె. విజయమ్మ ఆధ్వర్యంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. పోరుమామిళ్ల మండలంలోని వివిధ గ్రామాలనుండి తరలివచ్చిన ప్రజల నుండి ఆయన స్వయంగా వినతులను స్వీకరించారు. గ్రామాలలోని ప్రధాన సమస్యలైన మంచినీరు, రోడ్లు, విద్యుత్ మరియు ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను క్షుణ?ంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు ప్రజా దర్బార్‌లో వచ్చిన వినతులపై రితేష్ రెడ్డి అక్కడికక్కడే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల అభివ ృద్ధి అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఎలక్ట్రికల్ ఏడీ (%ూణ%) మరియు ఇతర శాఖల అధికారులతో మాట్లాడి, ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా, గడువులోగా పరిష్కరించాలని వారికి ఆదేశించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ మాట్లాడుతూ, బద్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసేందుకు రితేష్ రెడ్డి అహర్నిశలు క ృషి చేస్తున్నారని, ప్రజలు తమ సమస్యలను నేరుగా నాయకత్వానికి చెప్పుకునేలా ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయని ప్రజలు ఎప్పుడైనా సమస్యలపై కలిసి మాట్లాడ వలనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**- ఎమ్మెల్యేను కలిసిన కాగజ్ ఘట్ నూతన సర్పంచ్, వార్డు సభ్యులు**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ తోనే గ్రామాల ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గెలుపొందిన సర్పంచులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల అభివ ృద్ధికి క ృషి చేయాలని కోరారు. మంచాల మండలం కాగజ్ ఘట్ గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన బాకారం శిల్పా – నర్సింహ రెడ్డిని, నూతన వార్డు సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతనంగా పదవులు చేపట్టిన ప్రతి ఒక్కరూ పల్లె ప్రగతిపై ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో నిర్వీర్యమైన గ్రామ పంచాయతీలకు పునర్జీవనం పోసేందుకు సిద్ధం కావాలని కోరారు. ఎందరో సర్పంచులు అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న ఉదంతాలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రతి ఒక్కరూ గ్రామాల అభివ ృద్ధికి పాటుపడాలని సూచించారు. గ్రామాల అభివ ృద్ధికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్నికల్లో విజయం సాధించే దిశగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. అభివ ృద్ధి, సంక్షేమంలో అస్సలు రాజీపడొద్దని అన్నారు. గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాల అభివ ృద్ధిలో కలిసిమెలసి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. నూతన సర్పంచులు నీతి నిజాయితీతో, నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం కాగజ్ ఘట్ నూతన సర్పంచ్ బాకారం శిల్పా – నర్సింహ రెడ్డి ఎమ్మెల్యేకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కందుకూరి జగన్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా ఎన్నికైన దుబ్బాక రజిత రమేష్ కు ఘన సన్మానం.



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన దుబ్బాక రజిత రమేష్ ను శుక్రవారం తెలంగాణ ఉద్యమకారులు జంగలపెల్లి కుమార్, కెమసారం తిరుపతి,బిజిగిరి నవీన్ కుమార్ ఘన సన్మానం చేయడం జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక రమేష్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తోపాటు బీసీ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని జిల్లెల గ్రామానికి చేసిన సేవలను గుర్తించి సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రజలకు సేవ చేసి మారేని ఉన్నత పదవులు రావాల్సిందిగా కోరారు.

## చిత్తూరు పట్టణంలో 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ ధారణపై అవగా కార్యక్రమం



చిత్తూరు, డిశంబర్ 19 ( విజన్ ఆంధ్ర ) : రోడ్డు భద్రతా నియమాలపై చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా అంతటా హెల్మెట్ ధారణతో పాటు ఇతర ట్రాఫిక్ భద్రతా నియమాలపై విస్త ృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా చిత్తూరు పట్టణంలోని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ మహేశ్వర ఆధ్వర్యంలో 1 టౌన్ పోలీసు సిబ్బంది ప్రజలకు హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 1 టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తల గాయాల కారణంగానే ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని సూచించారు. హెల్మెట్ ధారణ చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా, వ్యక్తిగత మరియు కుటుంబ భద్రతకు ఎంతో కీలకమని అన్నారు. అలాగే ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అధిక వేగాన్ని నియంత్రించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మను ఘనంగా సత్కరించిన కెవి సుబ్బారావు



బద్వేలు, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) బద్వేలు మాజీ శాసనసభ్యులు కె విజయమ్మను ఆర్యవైశ్య నాయకులు కే వి సుబ్బారావు తో పాటు పలువురు టిడిపికి చెందిన ఆర్యవైశ్య నాయకులు, వ్యాపారస్తులు విజయమ్మాను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికల్లో బద్వేల్ పట్టణంలోని ఆర్య వైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇస్తామని అవునా ప్రతి ఒక్కరూ పార్టీ అభివ ృద్ధికి, విజయానికి కృషి చేయాలని వారిని ఆమె కోరారు.

## అల్వాల్ లో నిరాదరణకు గురవుతున్న తెలంగాణ తల్లి విగ్రహం




అల్వాల్, డిసెంబర్ 19,(విజన్ ఆంధ్ర): అల్వాల్ లో తెలంగాణ తల్లి విగ్రహం పాక్షికంగా ధ్వంసమైంది. తెలంగాణ తల్లి చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహంచేయి విరిగి పోయింది. మెయిన్ రోడ్డులో సాక్షాత్తూ తెలంగాణ తల్లి విగ్రహం ఇంత నిరాదరణకు గురవుతున్న పట్టించుకునే నాధుడే లేడు. వివిధ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఈ మార్గం గుండానే అనునిత్యం తమ పనులు నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. అల్వాల్ లో ఏ ముఖ్య కార్యక్రమమైనా ప్రజాప్రతినిధులు, నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు ఈ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభిస్తుంటారు. అయినా ఎవ్వరి కంటికి పాక్షికంగా ధ్వంసమైన తెలంగాణ తల్లి విగ్రహం ధీనస్థితి కనబడటం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విగ్రహానికి కనీసం రంగు వేసే దిక్కు కూడా లేక పోవడంతో తెలంగాణ తల్లి వెలవెల పోతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ తల్లి విగ్రహానికి ఒక చెయ్యి విరిగి పోయింది. ఆ చేతికి దారాలతో వైర్లతో అతికించి కట్టడం సిగ్గుచేటు. ఇకనైనా తెలంగాణ తల్లి విగ్రహానికి రంగు వేసి ,మరమ్మత్తు చేపట్టాలని అల్వాల్ ప్రజలు కోరుతున్నారు

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**- బీసీ జే ఏ సి రాష్ట్ర కన్వీనర్ తాటికొండ శ్రీనివాస చారి**



మల్కాజిగిరి డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర): బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధం చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ సహకార సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. శు క్రవారం ఆయన, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ఢిల్లీలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా అఖిలపక్షం పార్టీల నాయకులను ఢీల్లీకి తీసుకుని వచ్చి, ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ తాటికొండ శ్రీనివాస్ ఆచారి, వడ్డెర సంఘం అధ్యక్షుడు మేరు సంఘం కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

## మీనాక్షి నటరాజ్ తో మర్యాద పూర్వక కలియక



మల్కాజిగిరి, డిసెంబర్ 19,(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా నేరేడ్మెట్ ఆర్కేపురం కు చెందిన పి చంద్రశేఖర్ ఆమెను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాను ఎంతో కృషి చేస్తానని చెప్పారు. తాను గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనరల్ సెక్రెటరీలు విశ్వనాథ్, సచిన్ పాల్గొన్నారు

## మాతాశిశు మరణాలను తగ్గించడం కోసమే 102 ఆమ్మఒడి వాహనాలు



జన్నారం, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : మతా శిశు మరణాలను తగించడం కోసమే 102 ఆమ్మఒ డి వాహనాలు వున్నాయని అంబులెన్స్ జిల్లా ఫోగ్రామ్ మేనేజర్ సామ్రాట్, కోఆర్డినేటర్ కొండల్ రావులు అన్నారు. శుక్రవారం రోజున వారు మా ట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు ఆమ్మఒడి 102 వాహనం ఒక వరం లాంటిదని జిల్లాలో గర్భి ణీలు, బాలింతల కోసం 10 అమ్మఒడి వాహనాలు సేవలందిస్తున్నాయని అన్నారు. అమ్మఒడి వాహ నం మహిళలు గర్భిణీ అయినప్పటి నుండి ప్రసవా నంతరం ఇంటి నుండి ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం తీసుకవెళ్లి తిరిగి సురక్షితంగా ఇంటి వద్ద వదిలిపెడుతుందని తెలిపారు. జన్నారం మండ లంలో గత నాలుగు నెలలలో ఆమ్మఒడి వాహనా ల ధ్వారా 1915 మంది గర్భిణీలకు సేవలందించా మని తెలిపారు. పుట్టిన బిడ్డలకు వివిధ నెలల్లో ఇచ్చే టీకాలు కొరకు ఆసుపత్రికి తీసుకెళ్లడం ద్వా రా మారుమూల ప్రాంతాల్లో నివసించే గర్భిణీలకు అమ్మఒడి వాహనం ఎంతో ఉపయోగపడుతుం దని వారు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ సేవలందించినందుకు గాను 102 కెప్టెన్ కొట్టే రవికుమార్ ను వారు అభినందించారు.

## ప్రభుత్వ విద్య, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు .



నల్గొండ జిల్లా బ్యూరో డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర): ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ల పై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖలు, లీడ్ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. స్కాలర్షిప్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అర్హత, నిర్ధారణ, బ్యాంకు ఖాతాల ధ్రువీకరణ వంటి అన్ని దశలను సమయపాలనతో పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాల అనుసంధానంలో లోపాలు, ఆధార్ సీడింగ్ సమస్యల వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా లీడ్ బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 50 శాతం దరఖాస్తులు పూర్తిచేసిన మండలాలు 100% పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేయాలని ఎం ఈ ఓ లకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని కోరారు . జిల్లాలో 6 శాతం ఉన్న స్కాలర్షిప్ దరఖాస్తులను 60% పూర్తి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కు అభినందనలు తెలియజేశారని, ఇది అందరి సమిష్టి కృషి అని తెలిపారు. 100% దరఖాస్తులు పూర్తిచేసిన తిరుమలగిరి సాగర్ ఎం ఈ ఓ ను కలెక్టర్ అభినందించారు. విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులు విద్యాసంస్థల స్థాయిలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులు స్కాలర్షిప్లకు దూరం కాకుండా పర్యవేక్షణ చేసి స్కాలర్షిప్ అందే విధంగా చూడాలని అన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శశికళ లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రామిక్,తదితరులు ఉన్నారు.

## సర్పంచుల పాత్ర కీలకం.

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామ సర్పంచ్ (స్వతంత్ర) కొంకటి రవితోపాటు వార్డు సభ్యులు గాజుల మహేందర్, కుక్కల రాజమ్మ, రెడ్డి భారతి, మాతంగి వేణు తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి విషయంలో సర్పంచులు భేషజాలకు పోకుండా వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అందరి భాగస్వామ్యంతో ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరికల ద్వారా వారంతా కాంగ్రెస్ కుటుంబంలో సభ్యులు కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. నూతన సర్పంచులు గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలులో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మాజీ జట్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు కుర్ర ఓదెలు, గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి, గట్టు తిరుపతి, బండారు తిరుపతి, గొట్టె మధు, మధుకర్, గాజుల మహేశ్, రాయిని రమేశ్, జనగాం రాజయ్య, తదితరులు, పాల్గొన్నారు.

## 250 గజాల ఇంటి స్థలం కోసం మంత్రి పొంగులేటి ని కలిసిన తెలంగాణ ఉద్యమకారులు

హైదరాబాద్, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఉద్యమకారులు కలిశారు. ఈ సందరరేగా పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్లినవారు, జైలుకు వెళ్ళని వారు, ఉద్యమంలో పాల్గొన్న వారి కి అందరికీ 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని అన్నారు. చాలామంది ఉద్యమకారులపై కేసులు కాలేదని అలాంటి వారిని కూడా గుర్తించి 250 గజాల ఇంటి స్థలానికి లబ్ధిదారులుగా చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. 250 గజాల ఇంటి స్థలం కోసం ప్రత్యేకమైన మంత్రివర్గ ఉపసంఘ కమిటీ వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులను గత ప్రభుత్వం గుర్తించలేదని తద్వారా ఉద్యమకారులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. చాలామంది ఉద్యమకారులకు ఆరోగ్య సమస్యలు వచ్చి ఎలాంటి పనులు చేసుకోలేని స్థితిలో ఉన్నారని అలాంటి ఉద్యమకారులందర్నీ గుర్తించి రెండు వందల యాభై గజాల స్థలంతో పాటు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చాలని కోరారు. త్వరలో అన్ని జిల్లాలలో పర్యటించి ఉద్యమకారులను కలుస్తానని పిడమర్తి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్స్ డాక్టర్ బొమ్మెర స్టాలిన్, బి.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, ఉద్యమకారులు నక్క మహేష్ జోగు గణేష్ మీసాల మహేష్ ,కృష? తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు తీసుకునే జాగ్రత్త వల్ల విపత్తులను ఆపవచ్చు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 19 డిసెంబర( విజన్ ఆంధ్ర) : ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణరావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానరేన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించా లని కలెక్టర్ లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణనష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తినష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించు కోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు



కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించు కోవచ్చు అని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలుఅంశాలను కూలం కషంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ కే.హైమావతి మాట్లాడుతూ. విపత్తు నిర్వహణ శాఖ వివరాలు ఎప్పటికపుడు అప్డేట్ చెయ్యాలి. అన్ని శాఖల అధికారులు మీ వద్ద ఉన్న డాటా ను శాఖకు అందించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా విపత్తు సంభవిస్తే వెంటనే స్పందించడానికి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సమీక ృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, డిఎచ్ఓ సువర?, డిసిఎస్ఓ తనూజ, డిఏఓ స్వరూపరాణి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ గణేష్ రామ్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ధర్మారెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్రెడ్డి,డిఎంఅండ్ఎచ్ఓ ధనరాజ్, ఫైర్, ట్రాన్స్పోర్ట్, నీటిపారుదల, మున్సియల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద**

మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 19,(విజన్ ఆంధ్ర) : చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కమ్యూనిటీ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరై కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో 20 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, భవనం మరింత విస్తరించేందుకు అదనంగా మరో 20 లక్షల రూపాయలను మంజూరు చేసి అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కమ్యూనిటీ భవనాన్ని దళిత సంఘాలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నిర్దేశిత నిబంధనలతో భవన నిర్వహణ కొరకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇదే తరహాలో భీమారం మండలంలో 25 లక్షల రూపాయలతో నేతకాని భవనం, జైపూర్ మండలంలో 25 లక్షల రూపాయల వ్యయంతో జగ్జీవన్ రామ్ భవనం, చెన్నూర్ మండలంలో 25 లక్షల రూపాయల వ్యయంతో ముదిరాజ్ భవనం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా భవనాలకు బాదనపునిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు భూమి కలిగి ఉన్నట్లయితే ప్రభుత్వం తరఫున భవన నిర్మాణానికి చేయూత ఇస్తామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయలతో సి. సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, వచ్చే విడతలో 70/80 కోట్ల రూపాయలు



మంజూరు చేసి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు త్రాగునీటి కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమృత్ పథకం ద్వారా నీటి ట్యాంకులు, పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతరం త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని, మే నెల వరకు ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు, ఆసుపత్రిలో తగినంత సిబ్బంది నియామకానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం 9 కోట్ల 55 లక్షల రూపాయల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో చేపట్టిన సమీకృత కూరగాయల మార్కెట్ ను ప్రారంభించారు. ప్రజలందరికీ ఒకే చోట కూరగాయలు, మాంసపు ఉత్పత్తులు అందుబాటులో ఉంచేందుకు సమీకృత మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మాంసకు ఉత్పత్తులకు సంబంధించి మార్కెట్లో నెలకొన్న సాంకేతిక సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలోని 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మాత శిశు ఆసుపత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి కిడ్నీ బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూర్ మున్సిపాలిటీలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 40 కోట్ల రూపాయలు, మందమర్రి మున్సిపాలిటీలో 30 కోట్ల రూపాయలతో ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ భవనాన్ని ప్రజలు బహుళ ప్రయోజనాల కోసం వినియోగించుకోవచ్చని, ఈ భవనంలో గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమీకృత కూరగాయల మార్కెట్ ఏర్పాటు ద్వారా వీధి వ్యాపారులకు ఒక ఫ్లాట్ ఫాం ఏర్పాటుచేసి ఒకే చోట ప్రజలందరికీ కూరగాయలు, మాంసపు ఉత్పత్తులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, సమీకృత మార్కెట్ లో సామూహిక సౌచాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా పైప్ లైన్లు, 3 నీతి ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణంలో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్ పూర్తి చేయడం జరిగిందని, ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధితో పాటు ప్రజల సౌకర్యార్థం అంతర్గత రహదారులు, మురుగు కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యాధికారులు, సిబ్బందిని నియమించి ప్రజలకు వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో సమీక్షించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కని విమర్శించే స్థాయి నీకు లేడు లింగా.....

**- బిసూరం శెట్టి కిషోర్**

మధిర, డిసెంబర్ 19( విజన్ ఆంధ్ర ) : ఈరోజ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లి మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, లిమల్లుభట్టి విక్రమార్కలి వారి సతీమణి మల్లు నందిని విక్రమార్కని విమర్శించే స్థాయి నిది కాదు కమలరాజ్, నువ్వు ఒక మాజీ జడ్పీ చైర్మన్ అని మర్చిపోయినట్టున్నావ్. నైతిక విలువల గురించి అసలు నీకు ఏమి తెలుసు లోపల కౌంటింగ్ జరుగుతుంటే మీ ఏజెంట్లు, మీ అభ్యర్థి ఏం చేస్తున్నారు. కౌంటింగ్ జరిగేది చిన్న హాల్ పోలింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు అభ్యర్థులు అందరూ ఉన్నారు కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంటే మీ ఏజెంట్లు ఏం చేస్తున్నారు లోన ఏం జరిగిందో మీ కౌంటింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు తెలియదా.. కౌంటింగ్ జరుగుతుంటేనే ఫలితాలు రాకముందే మీ పార్టీ వారు గెలిచామని సంబరాలు చేసుకొని తీరా ఓడిపోయాక దానిని సరిదిద్దడం కోసం భట్టి విక్రమార్క మీద మల్లు నందిని విక్రమార్క మీద అబాండాలు వేస్తున్నావు, రాష్ట్రంలో రీకౌంటింగ్ లో ఒకటి రెండు ఓట్లతో గెలుపొందిన ఎంతో మంది సర్పంచి అభ్యర్థులు ఉన్నారు. అందులో మీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు కూడా ఉన్నారు, మరి అక్కడ ఫలితాలు తారుమారు చేయలేదేందుకు ప్రజా ప్రభుత్వంలో ఎన్నికలు పారదర్శకంగా జరగాలని భట్టి విక్రమార్క అనుకుంటున్నారు. ఒక ఎలక్షన్ ఆఫీసర్ కి ఫోన్ చేస్తే రిజల్ట్ మారే పరిస్థితి ఉంటదా అది మీకు తెలియదా, ఆ గ్రామాల్లో ఎవరో



చెప్పారని మిడిమిడి జ్ఞానంతో వార్డు మెంబర్ స్థాయికి దిగజారి మీరు ఇలా మాట్లాడటం సరైనది కాదు. మల్లు భట్టి విక్రమార్క ఎలక్షన్ లు నిబద్ధతతో జరగాలని ఏ ఊరిలో గాని ప్రచారం చేయలేదు. టిఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా 11, 12 శాతం ఫలితాలు వస్తే, మీరు వంగవీడు, చిలుకూరు అని మాట్లాడటం బాధాకరంగా ఉంది. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్టు మీరు అధికారంలో ఉన్నప్పుడు చేసినవన్నీ ఇప్పుడు మీకు గుర్తొస్తున్నట్టుగా ఉన్నాయి, కానీ ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వంలో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్లు మాత్రమే ఉంటారు.

ఉపముఖ్యమంత్రి అయినది దీనికే అని మాట్లాడుతున్నారు ఉప ముఖ్యమంత్రి అయింది ఎందుకో ప్రజలను అడగండి ఇంట్లో కూర్చున్న మీకు ఏం తెలుస్తుంది ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం రాష్ట్ర మొత్తం1300 కిలోమీటర్లు పాదయాత్ర చేసి మీ ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, పేదలకు ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, ప్రజల ఇబ్బందులు గ్రహించి ప్రజా ప్రభుత్వం ఇస్తూ ఉంటే ఇవన్నీ మర్చిపోయి ఫలితాలు తారు మారు చేయటం కోసం భట్టి విక్రమార్క మల్లు నందిని విక్రమార్క ఫోన్ చేసి మాట్లాడారు అని మీరు మాట్లాడటం విడ్డూరంగా ఉంది ప్రజా ప్రభుత్వంలో ప్రజలు చే ఎన్నుకోబడిన సర్పంచులు ఎంపీటీసీలు ఎమ్మెల్యేలు మాత్రమే ఉంటారు తప్ప మీ ప్రభుత్వంలో మీ నాయకుడు మెప్పు పొందిన వాళ్లు ఉన్నట్లు ఉండరు ఇది తెలుసుకొని మాట్లాడండి అని అన్నారు.. ఈ సమావేశంలో మధిర పట్టణ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, చిలువేరు బుచ్చిరామయ్య బాణావత్ వెంకటరమణ నాయక్లికర్నాటి రామారావు, పత్తేపరపు సంగయ్య షేక్ జహంగీర్ బిట్రా ఉద్దండయ్య మైలవరపు చక్రి, ఓబుల్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.